WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, జూన్ 23, 2024 | సంపుటి - 20 | సంచిక 283 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## యూజీసీ నెట్ పరీక్ష పత్రం లీక్

### పాత్ర ఉన్న ఛానళ్లపై టెలిగ్రామ్ చర్యలు

2లో..

**న్యూఢిల్లీ,జూన్22(నినాదం):**

నీట్ పేపర్ లీక్ వ్యవహారం, అదే సమయంలో యూజీసీ నెట్ పరీక్ష రద్దు కావడం వంటి పరిణామాలు దేశంలో కలకలం సృష్టిస్తున్నాయి. ఆ పరీక్ష మంగళవారం జరగ్గా.. దానికి రెండు రోజుల ముందే పరీక్షా పత్రం లీక్ అయిందని, ఆ వెంటనే ఎన్‌క్రిప్టెడ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో అమ్మకానికి ఉంచారని సీబీఐ ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన సంగతి తెలిసిందే. దీనిపై ఓ సోషల్ మీడియా ప్లాట్‌ఫామైన టెలిగ్రాం స్పందించింది.



## సింగరేణికి అండగా ఉంటా

- అనవసరంగా విమర్శలు చేస్తే సహించం
- సింగరేణిని మభ్యపెట్టి లబ్ధి పొందిన బిఆర్ఎస్
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



కేంద్రమంత్రిగా సింగరేణికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 'సింగరేణి కార్మికులకు అన్ని రకాలుగా అండగా ఉంటానని అన్నారు.

**హైదరాబాద్,జూన్22(నినాదం):**

సింగరేణిని రక్షించాల్సిన బాధ్యత 49 శాతం వాటా ఉన్న కేంద్రంపై కూడా ఉందని కిషన్ రెడ్డి ఆ సంస్థకు లాభం చేకూర్చే పని కేసీఆర్, కేటీఆర్, భారాస ప్రభుత్వం ఏనాడూ చేయలేదన్నారు. ఉద్యోగులకు, కార్మికులకు సొంత ఇంటి పథకం అంటూ మభ్యపెట్టారు. వైద్య సదుపాయం, కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజ్, కోల్ ఇండియా కార్మికుల తరహా జీతాలు వంటి హామీలన్నీ తుంగలో తొక్కారు. తెలంగాణ బిడ్డగా సింగరేణి ప్రయోజనాలే నాకు ముఖ్యం. వేర్వేరు రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వం ఉన్నా సరే సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని అన్నారు. రానున్న రోజుల్లో మనం కూడా ఆత్మనిర్భర్‌ను స్ఫూర్తిగా తీసుకొని సొంత కాళ్లపై నిలబడాలి. దేశంలో బొగ్గు ఉత్పత్తి మరింత పెరగాల్సి ఉంది. ఆ దిశగా నరేంద్రమోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. అభివృద్ధికి అడ్డుపడొద్దని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నా. త్వరలోనే సింగరేణికి సంబంధించిన అన్ని అంశాలపై సమీక్ష నిర్వహిస్తా.

2లో..

## హెల్త్ టూరిజం హబ్‌గా తెలంగాణ

▪ శంషాబాద్ సమీపంలో సకల వసతులతో మెడికల్ హబ్ ▪ బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సేవలకు ప్రశంసలు ▪ సీఎం రేవంత్



తెలంగాణను మెడికల్ టూరిజం హబ్ గా ఏర్పాటు చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇక్కడ అత్యంత అధునాతన ఆస్పత్రులు ఉన్నాయని, వాటిని కనెక్ట్ చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం మెడికల్ టూరిజం ప్రతిపాదన ఉందన్నారు. సీఎం హోదాలో తాను నిత్యం 18 గంటలు పనిచేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ 24వ వార్షికోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆలోచనను కుటుంబ సభ్యులు కార్యరూపంలో పెట్టారని చెప్పారు. క్యాన్సర్ ను అరికట్టాలనేది గొప్ప ఆలోచన అని అన్నారు.

**హైదరాబాద్,జూన్22(నినాదం):**


శంషాబాద్ ఎయిర్ పోర్టుకు పక్కన భూమి తీసుకుని మెడికల్ హబ్‌గా పెద్ద ఆస్పత్రులు కట్టిస్తామని సీఎం రేవంత్ తెలిపారు. హైదరాబాద్ కు వస్తే జబ్బు నయమౌతుందనేలా చేస్తామని అన్నారు. అభివృద్ధి సంక్షేమంలో తెలుగు రాష్ట్రాలు పోటి పడుతాయని తెలిపారు. 24వ వార్షికోత్సవానికి బాలకృష్ణ ఆహ్వానించారని 30 వ వార్షికోత్సవానికి కూడా తానే వస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బసవతారకం ఆసుపత్రి లక్షలాది మందికి సేవలందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నిస్వార్థంగా పేదలకు సేవలందించేందుకు ఆసుపత్రిని నిర్మించారని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో అభివృద్ధిలో పోటీపడే అవకాశం నాకు వచ్చింది. ఆయన 18 గంటలు పనిచేసి.. నేను 12 గంటలు పని చేస్తే సరిపోదు. తెలంగాణ రాష్ట్ర నేతలు, అధికారులు కూడా 18 గంటలు పని చేయాల్సిందే. అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాలు పోటీ పడాలి.. ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని చూస్తున్నాం అని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి తెలిపారు.

తరువాయి 2లో..



## తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతీస్తున్న ప్రభుత్వం

బొగ్గు గనుల వేలంలో పాల్గొనడమే నిదర్శనం | కాంగ్రెస్, బిజెపిలు తోడు దొంగలు : కెటిఆర్



"60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని పోరాటం చేసి తెలంగాణ సాధించుకున్న పార్టీ మాది... మరోవైపు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వినకుండా వాటిని క్రూరంగా అణిచి, వేల మందిని చంపిన పార్టీ కాంగ్రెస్"

కాంగ్రెస్, బిజెపిలు తోడుదొంగలని, సీఎం రేవంత్ రెడ్డిపై, ఆయన చెబుతున్న అబద్ధాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి గద్దెపై రేవంత్ ఎక్కిన తర్వాత కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టుపెడుతున్న తీరు ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడు గమనిస్తున్నారని చెప్పారు. రేవంత్, ఆయన ప్రభుత్వం చేస్తున్న అబద్ధాల ప్రచారం చూసి జోసెఫ్ గోబెల్స్ కూడా తన సమాధిలోనే తలదించుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

**హైదరాబాద్,జూన్22(నినాదం):**


బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తమ ప్రభుత్వం తెలంగాణలోని బొగ్గు గనుల అమ్మకాన్ని ఎల్లప్పుడూ వ్యతిరేకించిందన్నారు. అందుకే ప్రభుత్వం ఏ రోజూ వేలంలో పాల్గొనలేదని చెప్పారు. కానీ నేడు కాంగ్రెస్ పార్టీ నిస్సిగ్గుగా వేలంలో పాల్గొని తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ కొడుతుందని తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో తెలంగాణ బొగ్గు గనులను వేలం వేసిందని, కానీ బీఆర్ఎస్ వ్యతిరేకించడంతో ఇప్పటిదాకా అక్కడ నుంచి ఒక తట్టెడు బొగ్గు కూడా ఆ కంపెనీలు ఎత్తలేదని తెలిపారు. వేలంలో గనులను దక్కించుకున్న రెండు కంపెనీలు కేవలం బీఆర్ఎస్ పార్టీ సింగరేణి ప్రయోజనాల కోసం నిలబడడంతోనే మైనింగ్ ప్రారంభించలేదన్నారు. కేంద్రంలోని బీజేపీ.. గనులను కేటాయించినా, కేవలం రాష్ట్ర ప్రభుత్వ కఠిన

తరువాయి 2లో..

## పేపర్ లీకేజీలకు కఠిన చర్యలు

### పేపర్ లీక్ చేస్తే 5నుంచి పదేళ్ల జైలు

కోటి వరకు జరిమానా విధింపు ● అమల్లోకి వచ్చిన ప్రివెన్షన్ యాక్ట్



**న్యూఢిల్లీ,జూన్22(నినాదం):**

దేశంలో వరుస పేపర్ లీకులతో సతమవుతున్న కేంద్రం ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ మొదలుపెట్టింది. పేపరు లీకేజీలకు కారణమైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకుగాను యుద్ధప్రాతిపదికన 'ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్ ఫెయిర్ మీన్స్) యాక్ట్' 2024ను అమల్లోకి తీసుకొచ్చింది. ఇది జూన్ 21 నుంచి అమల్లోకి వచ్చినట్లు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు సంబంధించి న్యాయశాఖ నిబంధనలు రూపొందిస్తోందని, త్వరలో నోటిఫై చేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఆ వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోపే కేంద్ర సిబ్బంది, వ్యవహారాలశాఖ ఈ చట్టాన్ని అమల్లోకి తెస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది.

2లో..

## బిజెపిలో అధ్యక్షపదవిపై పోటాపోటీ

### రాజాసింగ్ వీడియోతో పార్టీలో కలకలం

అదిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్న రఘునందన్



**హైదరాబాద్,జూన్22(నినాదం):**

బీజేపీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడి నియామకంపై బిజెపిలో కలకలం రేగుతోంది. ఓ వైపు ఢల్లీలో కొందరు పైరవీలు చేస్తుండగా, తాజాగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వీడియో కలకలం రేపింది. ఈ క్రమంలో అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. 'పార్టీ అధిష్ఠానం ఆదేశాలను తప్పకుండా పాటిస్తాను. కండువా కప్పుకున్న రోజు నుంచే నేను పార్టీ కార్యకర్తను.

2లో..

## ఉద్యోగాలపై కేబినేట్‌లో ఎందుకు చర్చించలేదు

నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నా పట్టించుకోరా

సిఎం రేవంత్ రెడ్డికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ

2లో





## చైనాలో భారీగా వరదలు

### వర్షాలతో 47మంది మృత్యువాత

**న్యూఢిల్లీ, నినాదం:**

చైనాను మరోసారి వరదలు ముంచెత్తాయి. కుండపోత వర్షాల కారణంగా దక్షిణ చైనాలో వరదలు పోటెత్తాయి. భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడుతున్నాయి. పలు చోట్ల భారీగా చెట్లు నేలకూలాయి. ఇళ్లు ధ్వంసమయ్యాయి. ప్రధాన రహదారులు ఎక్కడికక్కడ కొట్టుకుపోయాయి. ఈ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో 47 మంది ప్రాణాలు కోల్పోయినట్లు చైనా మీడియా వెల్లడిరచింది. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడినట్లు పేర్కొంది. ఈ జల విలయంతో భారీగా పంట నష్టం వాటిల్లింది. చాలా చోట్ల రోడ్లు కొట్టుకుపోయాయి. విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడిరది. పలుచోట్ల వరద ప్రవాహానికి కార్లు కొట్టుకుపోయాయి. వరదల కారణంగా అప్రమత్తమైన అధికారులు రంగంలోకి దిగారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ వరదలకు భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు చైనా మీడియా వెల్లడించింది.

2లో..

## తెలంగాణ అభివృద్ధిని దెబ్బతీసిన కాళేశ్వరం

### ప్రాజెక్టులపై సమగ్ర విచారణ జరగాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

**హైదరాబాద్,జూన్22(నినాదం):**

'కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ అభివృద్ధిని చావు దెబ్బతీసిందని వక్తలు అన్నారు. సివిల్ కోర్టుకు ఉన్న అధికారాలు జుడీషియల్ కమిషన్‌కు ఉన్నాయి. మొత్తం ప్రాజెక్టుపై సమగ్ర న్యాయవిచారణ జరిపించాలి. తప్పుల తడక డిజైన్లకు ఎలా అనుమతిచ్చారు. ఇరిగేషన్ అంటేనే మాఫియాగా మారింది' అని పలువురు వక్తలు ఆరోపించారు. 'జుడీషియల్ కమిషన్‌లను బెదిరించే కేసీఆర్ భూస్వామ్య రాచరిక విధానాలను ఖండిరచండి, మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపించండి' అంటూ



తెలంగాణ జలసాధన సమితి, తెలంగాణ రైతు సంక్షేమ సమితిల ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ లో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది.

2లో..

## పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం జూడాల నిరసన



**హైదరాబాద్,జూన్22(నినాదం):**

దీర్ఘకాలంగా పెండిరగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా మెడికల్ కళాశాల జూనియర్ డాక్టర్లు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కళ్లకు గంతలు కట్టుకొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్ల సంఘం అధ్యక్షుడు దీపాంకర్ మాట్లాడుతూ.. 'అధికారుల చుట్టూ తిరగకుండా ప్రతి నెలా నిర్దిష్టమైన తేదీకి స్టైఫండ్ ఇవ్వాలని ఎప్పటి నుంచో కోరుతున్నాం. కానీ, ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఉస్మానియా ఆసుపత్రి భవనం మూసి వేసి నాలుగేళ్లు అయ్యింది. పక్కనే ఉన్న మరో భవనంలోకి ఆసుపత్రి మార్చారు. విపరీతమైన రద్దీ కారణంగా ఇన్‌ఫెక్షన్ల శాతం పెరుగుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా డిమాండ్లపై లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కోరారు.

నినాదం



# సింగరేణికి అండగా ఉంటా

**మొదటిపేజీ తరువాయి**

కోల్ ఇండియా కూడా వేలంలో పాల్గొంటోంది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం చట్టం చేశాం. రాష్ట్రంలోని బొగ్గు గనులకు వేలం వేసుకోవాలని కేంద్రం ఎన్నోసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోలేదు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రూ.2వేల కోట్ల ఆదాయం కోల్పోయాం. చట్టంతో మాకేం సంబంధం అని ఇవాళ భారాస నేతలు మాట్లాడుతున్నారు. చట్టం చేసిన సమయంలో వారు సభలోనే ఉన్నారు. దానికి మద్దతు ప్రకటించారు. సింగరేణి విషయంలో ప్రశ్నిస్తున్న నేతలు మైన్స్ వేలంలో ఎందుకు పాల్గొనలేదో సమాధానం చెప్పాలి. ఐరన్ ఓర్, సున్నపురాయి గనులకు వేలం వేయకుండా నిర్లక్ష్యం చేశారు. ఓడిపోయామనే బాధలో కేటీఆర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. ఆయన వ్యాఖ్యలపై జాలి చూపించాలి' అని కిషన్‌రెడ్డి అన్నారు.

# యూజీసీ నెట్ పరీక్ష పత్రం లీక్

**మొదటిపేజీ తరువాయి**

పేపర్ లీక్‌తో ప్రమేయం ఉన్న ఛానెళ్లపై చర్యలు తీసుకున్నట్లు జాతీయమీడియాకు వెల్లడిరచింది. పరీక్ష పత్రాలకు సంబంధించి అనధికారిక సమాచారాన్ని వ్యాప్తి చేసిన ఛానెళ్లను బ్లాక్ చేసినట్లు టెలిగ్రాం వెల్లడిరచింది. దేశ చట్టాలకు లోబడి, దర్యాప్తునకు సహకరిస్తున్నామని తెలిపింది. లీకేజీ వ్యవహారంలో ఈ సోషల్ మీడియా సంస్థపైనా విమర్శలు రావడంతో ఈ స్పందన వచ్చింది. దానిలో లీక్ అయిన పేపర్ అసలు పత్రంతో సరిపోలిందని ఇప్పటికే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడిరచారు. యూజీసీ నెట్ అవకతవకలపై సీబీఐ దర్యాప్తు చేస్తోన్న సంగతి తెలిసిందే. త్వరలో నెట్ పరీక్ష కొత్త తేదీని ప్రకటిస్తామని తెలిపింది. యూజీసీ నెట్ పరీక్షకు దాదాపు 11 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌నకు అర్హత సాధించడానికి, పీహెచ్‌డీల్లో ప్రవేశాలకు, విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకాలకు అర్హత సాధించడానికి ఈ పరీక్షను కేంద్రం నిర్వహిస్తోంది.

## తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతీస్తున్న ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి**

వైఖరి, నిబద్ధత వల్లనే ఆ కంపెనీలు సింగరేణి బొగ్గును తవ్వలేకపోయాయని చెప్పారు. ఆ పూర్తి క్రెడిట్ బీఆర్‌ఎస్‌కు దక్కుతుందన్నారు. కానీ రేవంత్ పేర్కొన్న ఆ రెండు కంపెనీలు మహారాష్ట్రలో కాంగ్రెస్, శివసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టాక్లి, జెన, బెల్లోర గనులను దక్కించుకున్న విషయం మర్చిపోవద్దని హితవు పలికారు. తెలంగాణ ప్రజల హక్కులను, ఆస్తులను, వనరులను తాకట్టు పెట్టడంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే నదీ జలాల వాటాను వదులుకున్న కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలు తెలుసుకున్నారని చెప్పారు. తాజాగా బీజేపీకి అందిస్తున్న సహకారంతో సింగరేణి సంస్థను ప్రైవేటుపరం చేయాలన్న కుట్ర అందరికీ తెలిసిపోయిందని వెల్లడిరచారు. గనుల వేలంలో పాల్గొన్న మిమ్మల్ని, మీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని తెలంగాణ చరిత్ర క్షమించదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రానికి మీరు, మీ జాతీయ పార్టీలు చేస్తున్న ద్రోహానికి ప్రజలు సరైన సమయంలో ప్రజలు బలమైన గుణపాఠం చెప్తారని కేటీఆర్ అన్నారు.

# పేపర్ లీకేజీలకు కఠిన చర్యలు

**మొదటిపేజీ తరువాయి**

దీని ప్రకారం ఎవరైనా చట్టవిరుద్ధంగా పరీక్ష పేపర్లను అందుకున్నా, ప్రశ్నలు, జవాబులను లీక్ చేసినా, పరీక్ష రాసే వారికి అనుచితంగా సాయం చేసినా, కంప్యూటర్ నెట్‌వర్క్‌ను ట్యాంపరింగ్ చేసినా, నకిలీ పరీక్షలు నిర్వహించినా, నకిలీ ప్రవేశపరీక్ష కార్డులు జారీ చేసినా నేరంగా పరిగణిస్తారు. పేపరు లీక్ చేసేవాళ్లకు 5 నుంచి 10 సంవత్సరాల వరకు జైలుశిక్షతోపాటు రూ.కోటి వరకు జరిమానా విధించే వెసుబాటు ఉంది. ఇందులో భాగస్వాములు వ్యవస్థీకృత నేరానికి పాల్పడినట్లు రుజువైతే.. వారి ఆస్తులనూ జప్తు చేస్తారు. పరీక్ష నిర్వహణకు అయిన ఖర్చునూ వారినుంచే వసూలు చేస్తారు. ఈ కొత్త చట్టం ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లు తెరిచినా గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. యూపీఎస్సీ, ఎస్‌ఎస్‌సీ, ఆర్‌ఆర్‌బీ, ఐబీపీఎస్, ఎన్‌డీఏ తదితర పోటీ పరీక్షలతో పాటు నీట్, జేఈఈ, సీయూఈటీ వంటి ఎంట్రన్స్ టెస్టులకు సైతం చట్టం వర్తించనుంది. పేపర్ లీక్ కేసుల్లో దోషులుగా తేలే వారికి కనీసం మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష పడుతుంది. అయితే పేపర్ లీక్ వ్యవహారాల్లో వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిన వారికి ఐదు నుంచి పదేళ్ల జైలుశిక్ష విధించాలని బిల్లులో పెట్టారు. విద్యార్థులు, ఉద్యోగార్థుల భవిష్యత్‌తో ఆడుకోవడమే కాబట్టి.. ఇలాంటి నేరాలు చేసే వారికి భవిష్యత్ లేకుండా చేసేలా శిక్షలు ఉంటాయి. పరీక్షల నిర్వహణ బాధ్యతలను చేపట్టే సర్వీస్ ప్రొవైడర్ సంస్థలు పేపర్ లీక్ చేసినట్లు తేలితే వాటికి రూ.కోటి వరకు జరిమానా విధిస్తారు. పరీక్ష నిర్వహణకు అయిన ఖర్చునంతా సంస్థ నుంచి రికవర్ చేయాలనే ప్రతిపాదనను కూడా ఈ బిల్లులో పొందుపరిచారు. ఇలాంటి సంస్థపై పరీక్షలు నిర్వహించకుండా నాలుగేళ్ల పాటు బ్యాన్‌ను కూడా విధిస్తారు. పేపర్ లీక్ కేసుల విచారణను డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లేదా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ స్థాయి కంటే తక్కువ లేని అధికారి నిర్వహించాల్సి ఉంటుంది. దర్యాప్తును ఏదైనా కేంద్ర ఏజెన్సీకి అప్పగించే అధికారం కూడా కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. ఈ బిల్లులో పేపర్ లీక్‌తో ముడిపడిన 20 రకాల నేరాలు, అక్రమాలకు పాల్పడే వారికి విధించాల్సిన శిక్షల గురించి ప్రస్తావించారు. మాస్ కాపీయింగ్, జవాబు పత్రాలను తారుమారు చేయడం, ఓఎంఆర్ షీట్లను ట్యాంపరింగ్ చేయడం వంటివన్నీ ఈ నేరాల జాబితాలో ఉన్నాయి.

నీట్ యూజీ, యూజీసీ నెట్ పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీపై పెనుదుమారం కొనసాగుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్షల నిర్వహణ ప్రక్రియలో సంస్కరణల కోసం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసింది. ఏడుగురు సభ్యులుండే ఈ కమిటీకి ఇస్రో మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వం వహించనున్నట్లు తెలిపింది. ఈ కమిటీలో ఎయిమ్స్ దిల్లీ మాజీ డైరెక్టర్ డా.రణ్‌దీప్ గులేరియా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.జె.రావు, ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ కె.రామమూర్తి, కర్మయోగి భారత్ సహ వ్యవస్థాపకుడు పంకజ్ బన్సల్, ఐఐటీ దిల్లీ డీన్ (విద్యార్థి వ్యవహారాలు) ప్రొఫెసర్ ఆదిత్య మిత్తల్, కేంద్ర విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ గోవింద్ జైశ్వాల్ సభ్యులుగా ఉన్నారు. ప్రవేశపరీక్షల నిర్వహణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండటం కోసం ఈ కమిటీని ఏర్పాటుచేసినట్లు కేంద్ర విద్యాశాఖ వెల్లడిరచింది. పరీక్షల నిర్వహణ విధానంలో సంస్కరణలు, డేటా సెక్యూరిటీ ప్రొటోకాల్స్‌లో పురోగతి, జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరుపై ఈ కమిటీ తగిన సిఫార్సులు చేయనుంది. రెండు నెలల్లోగా తన నివేదికను సమర్పిస్తుందని కేంద్రం తెలిపింది. ఇటీవల నీట్, నెట్ ప్రవేశపరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ అవడం తీవ్ర వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్రం తాజాగా ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్ 2024ను అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం ఎవరైనా చట్టవిరుద్ధంగా పరీక్ష పేపర్లను అందుకున్నా, ప్రశ్నలు, జవాబులను లీక్ చేసినా నేరంగా పరిగణిస్తారు. బాధ్యులకు 5 నుంచి 10 ఏళ్ల వరకు జైలుశిక్ష, రూ.కోటి వరకు జరిమానా విధించే వీలుంది.

# మాదాపూర్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

## బెంగుళూరు నుంచి తరలిస్తుండగా వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్:

మాదాపూర్‌లో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడిరది. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కి డ్రగ్స్ తీసుకొస్తున్న సాయిచరణ్‌ని టీజీ న్యాబ్, మాదాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్‌ని చిన్న చిన్న ప్యాకెట్లలో పెట్టి.. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కి వచ్చే ట్రావెల్స్ డ్రైవర్ల ద్వారా సరఫరా చేస్తున్నట్టు గుర్తించారు. డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న వ్యాపారవేత్తలు మాలిక్ లోకేశ్, సందీప్‌రెడ్డి, రాహుల్, సుబ్రహ్మణ్యంలతో పాటు సాయిచరణ్‌ను నార్కోటిక్ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. సాయి చరణ్ నుంచి పెద్ద మొత్తంలో ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. గతంలోనూ డ్రగ్స్ కంట్రోల్ బ్యూరో అధికారులు సాయిచరణ్‌ను పట్టుకున్నారు. నిందితుడు హైదరాబాద్, నెల్లూరు, విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖలోని దాదాపు 50 మంది వ్యాపారవేత్తలకు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్టు దర్యాప్తులో తేలింది.

# హెల్త్ టూరిజం హబ్‌గా తెలంగాణ

**మొదటిపేజీ తరువాయి**

అన్ని రకాల వైద్యసేవలు అందించేందుకు హెల్త్ టూరిజం హబ్ ఉంటుందన్నారు. అందులో బసవతారకం ఆసుపత్రికి తప్పకుండా స్థానం ఉంటుంది. వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచంలోని ఎవరైనా హైదరాబాద్‌కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ ఆలోచనలో ఏర్పాటైన ఈ ఆసుపత్రి 24 ఏళ్లుగా కోట్లాది మందికి సేవ చేయడం ఆనందదాయకమని రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించేందుకు చంద్రబాబు నాయుడు ఆసుపత్రిని పూర్తి చేసి పేదలకు సేవలు అందించడం అభినందనీయమన్నారు. నిరుపేదలకు వైద్యసేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేయడం చూసి స్వర్గం నుంచి మనల్ని ఆశీర్వదిస్తానన్నారు. నిరుపేదలకు క్యాన్సర్ వ్యాధిని నయం చేసేందుకు వైద్యరంగంలో విశేష కృషి చేసిన ఎన్టీఆర్ బసవతారం ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆసుపత్రికి సంబంధించి ఎలాంటి సహకారం అందించాలన్నా మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆసుపత్రి ఛైర్మన్ బాలకృష్ణ హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబు నాయుడుతో పోటీపడే అవకాశం వచ్చిందన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలుగు రాష్ట్రాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలన్నారు. ఎన్టీఆర్‌కు రాజకీయాలు, సంక్షేమం వారసత్వంగా వచ్చాయి. రెండు కిలోల బియ్యంతో బసవతారకం ఆస్పత్రిని నిర్మించి పేదలకు అండగా నిలిచారని ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ మొదటి తరం అయితే, రెండో తరం చంద్రబాబు, బాలకృష్ణ అని, మూడో తరం లోకేష్, భరత్ అని రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ మూడో తరం కూడా దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తు న్నట్లు తెలిపారు. నందమూరి తారక రామారావు భార్య, బాలకృష్ణ తల్లి బసవతారకం



క్యాన్సర్‌తో మరణించారు. ఆ సమయంలో క్యాన్సర్ చికిత్స అందుబాటులో లేదు. దీంతో కేన్సర్ బారిన పడిన పేదలు వైద్యం చేయించుకోలేకపోతున్నారు. అందుకే పేదలకు వైద్య సహాయం అందించేందుకు ఎన్టీఆర్ ఈ బసవతారకం ఆసుపత్రిని ప్రారంభించారు. డొనేషన్‌తో నడిచే ఈ ఆసుపత్రిలో పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందుతుంది. అందుకే అన్ని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి క్యాన్సర్ రోగులు వచ్చి చికిత్స పొందుతున్నారు. క్యాన్సర్ మహమ్మారి ప్రజలను పట్టి పీడిస్తోందని బసవతారకం ఆసుపత్రి ఛైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆసుపత్రి సేవల విస్తరణ కోసం సీఎం రేవంత్‌రెడ్డి సహకారం కోరగానే అంగీకరించారని చెప్పారు. దాతల సహకారంతో ఆసుపత్రి ఈ స్థాయికి చేరుకుందని తెలిపారు. సేవలను మరింత విస్తరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ నామా నాగేశ్వర రావు, డా.నోరి దత్తాత్రేయుడు పాల్గొన్నారు.

# ఉద్యోగాలపై కేబినేట్‌లో ఎందుకు చర్చించలేదు

**హైదరాబాద్, నినాదం:**

గ్రూప్స్ అభ్యర్థుల, నిరుద్యోగుల డిమాండ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శనివారం బహిరంగ లేఖ రాశారు. గ్రూప్స్ అభ్యర్థులు, నిరుద్యోగులకు క్యాబినెట్ సమావేశంలో న్యాయం చేసేలా నిర్ణయాలు తీసుకుంటుంటారని ఎదురుచూశామని అన్నారు. గ్రూప్ అభ్యర్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు, సమస్యల గురించి ఎలాంటి చర్చ లేకుండా క్యాబినెట్ సమావేశం ముగించారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మరిచారని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు నెలకు రూ.4,000 భృతి ఇస్తామని మాట ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పటికే ఆరు నెలలు దాటిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలకు రేవంత్ రెడ్డి నియామక పత్రాలను ఇచ్చారు తప్ప కొత్తగా ఒక్క ఉద్యోగం కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మిమ్మల్ని నమ్మి అధికారంలోకి తీసుకొచ్చిన నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం రోడ్డున పడి అర్తనాదాలు చేయాల్సిన పరిస్థితికి తెచ్చారని చెప్పారు. గ్రూప్ 1, డిఎస్సీ తదితర ఉద్యోగాల కోసం చేపట్టిన నియామక ప్రక్రియ కూడా ఉద్యోగార్థులకు చాలా ఇబ్బంది కరంగా మారిందన్నారు. కనీసం వారు చేస్తున్న విజ్ఞప్తిని వినే పరిస్థితిలో కూడా ప్రభుత్వం లేకపోవడం శోచనీయమన్నారు. మెయిన్స్‌కు 1 : 50 నిష్పత్తిలో కాకుండా, 1 : 100 నిష్పత్తిలో అభ్యర్థులను అనుమతించాలని కోరారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన గ్రూప్ 2 నోటిఫికేషన్‌లో 1:15 గా పేర్కొన్నప్పటికీ, అభ్యర్థుల కోరిక మేరకు 1:100 నిష్పత్తిలో మెయిన్స్‌కి ఎంపిక చేశారని గుర్తుచేశారు. గ్రూప్ 2కు రెండు వేల ఉద్యోగాలు, గ్రూప్ 3కి మూడు వేల ఉద్యోగాలు అదనంగా కలుపుతామని రేవంత్ మాట ఇచ్చారని.. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోటీ పరీక్షల మధ్య కాలవ్యవధి చాలా తక్కువ ఉండడం వల్ల అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఉద్యోగ నియామకాల పరీక్షల తేదీల మధ్య ఎక్కువ వ్యవధి ఉండేలా షెడ్యూల్ సవరించాలని హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు.



# గంగుల కూడా కాంగ్రెస్‌లో చేరుతారు

**మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి లీక్**

**శ్రీధర్‌బాబుతో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి భేటీ**

**చేరికలపై జోరుగా సాగుతున్న ఊహాగానాలు**

హైదరాబాద్: అధికార పార్టీలో చేరికలు మొదలు కావడంతో ఇప్పుడు ఎవరెవరు చేరుతారా అన్న వార్తలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. వచ్చే నెల 2వ తేదీన రాష్ట్ర కేబినెట్ విస్తరణ ఉంటుందని.. ఈ సారి విస్తరణలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి లభిస్తుందని అన్నారు. అసెంబ్లీ ఆవరణలో మీడియాతో చిట్ చాట్ చేశారు. త్వరలోనే రైతు రుణమాఫీ చేయబోతున్నామని, మాజీ మంత్రి హరీశ్ రావు తన రాజీనామా పత్రాన్ని రెడీ చేసుకోవాలని సూచించారు. ఒకే సారి 31 వేల కోట్ల రూపాయలను రుణమాఫీ చేయబోతున్నామని అన్నారు. 2014 నుండి 2023 వరకు బిఆర్‌ఎస్ సర్కార్ ఎంత రుణమాఫీ చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డితో పాటు మరికొంత మంది కూడా చేరుతారని అంటున్నారు. అయితే జీవన్ రెడ్డితో పాటు కొంతమంది నిజామాబాద్ నాయకులు ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. పార్టీ మారారని చెప్పి మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డిపై జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు.పోచారం శ్రీనివాస రెడ్డి, లక్ష్మి పుత్రుడు కాదు లంక పుత్రుడని విర్శించారు.పోచారం గురించి, అతని కుటుంబ సభ్యుల గురించి దండుపాళ్యం ముఠా అంటూ మాట్లాడిన రేవంత్ ఇప్పుడు సిగ్గు లేకుండా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నాడని మండిపడ్డారు. ఈ ప్రెస్ మీట్‌లో మాట్లాడిన ఆశన్నగారి జీవన్ రెడ్డి నేరుగా మంత్రి శ్రీధర్ బాబును కలవడానికి వెళ్లారు. బీఆర్‌ఎస్ నేతలపై పార్టీ మార్పు ప్రచారాలు విస్తృతంగా జరుగుతున్న సమయంలో ఇలా రహస్యంగా శ్రీధర్ బాబును కలిసేదుకు వెళ్లడంతో ఆయనపైనా పుకార్లు ప్రారంభమయ్యాయి. శ్రీధర్ బాబుతో మాట్లాడుతున్న దృశ్యాలు వెలుగులోకి రావడంతో జీవన్ రెడ్డి కూడా పార్టీ మారేందుకు చర్చలు జరుపుతున్నారన్న ప్రచారం ప్రారంభమయింది. తెలంగాణ సెంటిమెంట్ వేడిలో ఆర్మూరు నుంచి రెండు సార్లు గెలిచిన జీవన్ రెడ్డి గత ఎన్నికల్లో మూడో స్థానంలో ఉన్నారు. దీంతో ఆయన రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకమయింది. ఆయన వ్యాపారాలు, రాజకీయాలు కలిసిపోవడంతో అనేక సమస్యలు వస్తున్నాయి. ఆర్మూరులో ఆర్టీసీ స్థలంలో నిర్మించిన మాల్ కు లీజు కట్టకపోడంతో సీజ్ చేశారు. కోర్టుకెళ్లి ఎలాగోలా అనుమతులు తెచ్చుకున్నారు. ఇంకా పలు కబ్జా కేసులు వెలుగులోకి వస్తున్నాయి. ఎర్రవెల్లి దగ్గర భూమి విషయంలో కేసు కూడా నమోదయింది. పరిస్థితులు రాను రాను క్లిష్టంగా మారుతూండటంతో ఆయన కూడా పార్టీ మారే ఆలోచనలో ఉన్నారని చెబుతున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ రాజకీయ భవిష్యత్ పై పార్టీ నేతలు ఆందోళనలో ఉన్నారు. వచ్చే ఎన్నికల నాటికి సీట్ల సంఖ్య పెరుగుతుందని.. డీలిమిటేషన్‌లో సీట్లు 175 అవుతాయన్న అంచనాల్లో ఉన్నారు. అందుకే సీట్ల సమస్య రాదని ఇప్పుడే పార్టీలో చేరిపోవడం మంచిదని కొంత మంది అనుకుంటున్నారు. ఈ అంశంపై జీవన్ రెడ్డి ఇంకా స్పందించలేదు.

# జోద్‌పూర్ మత ఘర్షణలో ఇద్దరికి గాయాలు

## అల్లర్లను అదుపులోకి తెచ్చిన పోలీసులు

జైపూర్ : రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో మత ఘర్షణలు జరిగాయి. ఇరు వర్గాల వారు రాళ్లు రువ్వుకున్నారు. ఒక షాపు, రెండు కార్లు, పోలీస్ వాహనానికి నిప్పుపెట్టారు. పోలీసులు లాఠీ ఛార్జ్ చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. టియర్ గ్యాస్ షెల్స్ కూడా ప్రయోగించారు. ఈ ఘర్షణలో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. జోధ్‌పూర్ సుర్‌సాగర్ ప్రాంతంలోని రాజారాం సర్కిల్ సమీపంలోని ఈద్గా వద్ద కొత్తగా రెండు గేట్లను ముస్లింలు ఏర్పాటు చేశారు. ఈ విషయంపై గత కొన్ని రోజులుగా వివాదం జరుగుతున్నది. కాగా, శుక్రవారం రాత్రి 10:15 గంటల సమయంలో ఈద్గా గేట్ల ప్రారంభంపై స్థానిక హిందువులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మత ఘర్షణలు జరిగాయి. రెండు వర్గాల వారు రాళ్లు రువ్వుకున్నారు. ఉద్రిక్తతలు పెరుగడంతో ఒక సమూహం స్థానిక దుకాణాన్ని తగులబెట్టింది. పోలీస్ వ్యాన్‌తో సహా రెండు కార్లను ధ్వంసం చేశారు.మరోవైపు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. అలాగే నాలుగైదు రౌండ్ల టియర్ గ్యాస్ షెల్స్ కూడా ప్రయోగించారు. రాళ్ల దాడిలో ఒక పోలీస్ అధికారి, కానిస్టేబుల్ గాయపడినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ ఘర్షణకు సంబంధించి 51 మందిని అరెస్ట్ చేసినట్లు శనివారం వెల్లడించారు.

## తెలంగాణ అభివృద్ధిని

# దెబ్బతీసిన కాళేశ్వరం

**మొదటిపేజీ తరువాయి**



సమితి అధ్యక్షుడు నైనాల గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం వేసిన జుడీషియల్ కమిషన్ విచారణ ప్రభుత్వం రిఫరెన్స్ చేసిన విషయాల వరకు మాత్రమే పరిమితం అవుతుందని అన్నారు. జుడీషియల్ కమిషన్ అంటే సివిల్ కోర్టుకు ఉన్న అధికారాలు ఉంటాయని అన్నారు. తెలంగాణ అభివృద్ధిని దెబ్బతీసిన కాళేశ్వరం న్యాయనిపుణుల సలహా తీసుకుని ఒక క్రిమినల్ ఫిర్యాదును తయారు చేసి సీఎంకు, డీజీపీకి, ఏసీబీకి పంపిద్దామని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో ఎన్డీఏ, టీఆర్ఎ?స, బీఆర్ఎస్ ప్రభుత్వాలు అనేక విషయాల్లో ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నాయని ఆరోపించారు. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ ప్రపంచంలో అద్భుతమైన ప్రాజెక్టు అని చెప్పుకుంటున్న కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ అభివృద్ధిని చావు దెబ్బతీసిందని ఆరోపించారు.అసలు ప్రాజెక్టుకు ఎవరు అనుమతి ఇచ్చారు అని నీటిపారుదల విశ్లేషకులు సాంబశివరావు ప్రశ్నించారు. తప్పుల తడక డిజైన్లు, తడక లాంటి నిర్మాణాలు, వర్షం పడితే కొట్టుకు పోతాయని సీనియర్ పాత్రికేయుడు పాశం యాదగిరి అన్నారు. ఇరిగేషన్ అంటే మాఫియాగా మారిందని, ఇక్కడి డబ్బుతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోమాలోకి పోయిందని నైనాల గోవర్ధన్ అన్నారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు అన్వేష్‌రెడ్డి, దొంతి నర్సింహరెడ్డి, తెలంగాణ ప్రజా చైతన్య వేదిక ఛైర్మన్ ప్రొఫెసర్ కె.వెంకట్‌నారాయణ, బీఎల్‌ఎఫ్ ఛైర్మన్ నల్ల సూర్యప్రకాష్, పృథ్వీరాజ్‌యాదవ్ విఠల్, సోగరా బేగం, నరసింహ, సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో అధ్యక్షపదవిపై పోటాపోటీ

**మొదటిపేజీ తరువాయి**


కొత్తగా వచ్చిన నేతలకు పదవి రాదు అనేది ఏమి లేదు. హిమంత బిశ్వశర్మకు సీఎం పదవే వచ్చింది. క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తాను. ప్రజాస్వామ్యంలో ఎవరైనా అభిప్రాయాలు చెప్పవచ్చని అన్నారు ఈ క్రమంలోనే రాజాసింగ్ తన అభిప్రాయం చెప్పారు' అని అన్నారు.తెలంగాణ రాజకీయాలపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో గొర్రెల స్కాం, ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన అధికారులు అంతా కేసీఆర్ పేరే చెబుతున్నారని అన్నారు. అన్ని వేళ్లు కేసీఆర్‌వైపే చూపిస్తున్నాయని చెప్పారు. త్వరలోనే కేసీఆర్ ఇంటికి ఈడీ రాక తప్పదని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర బీజేపీలో గ్రూపుల లొల్లి కొనసాగుతోంది. రాష్ట్ర అధ్యక్ష పదవికోసం పలువురు లీడర్లు తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఢల్లీ వెళ్లి అగ్రనేతలను కలిసి ఆశీస్సులు పొందుతున్నారు. మరికొందరు ఆర్‌ఎస్‌ఎస్ ద్వారా ప్రయత్నాలను ప్రారంభించారు. ఈ తరుణంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన కామెంట్లు సంచలనం రేకెత్తించాయి. ఆయన విడుదల చేసిన వీడియో హాట్ టాపిక్ గా మారింది. పరోక్షంగా ఎవరికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వొద్దో ఈ వీడియోలో చెప్పేశారు. గత కాలంగా బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో రాజాసింగ్ కు గ్యాప్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. గతంలో బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రెగ్యులర్ గా నాంపల్లి ఆఫీసుకు వచ్చి ప్రెస్ మీట్లు పెట్టిన రాజాసింగ్ ఇప్పుడు ఆఫీసు రావడం లేదు. గోషామహల్ ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్ కు పార్టీ ఫ్లోర్ లీడర్ పదవిని ఇస్తారనే చర్చకూడా సాగింది. అయితే రకరకాల కారణాలతో కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఫ్లోర్ లీడర్ పోస్టు అప్పగించారు. దీంతో ఆయన అలకబూనారని తెలుస్తోంది. తర్వాత పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. హైదరాబాద్ ఎంపీగా అభ్యర్థిగా కొంపెల్ల మాధవీలతను ప్రకటించిన నేపథ్యంలో రాజాసింగ్ చేసిన కామెంట్లు కలకలం రేపాయి. ఇటీవల హైదరాబాద్ లో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ల సన్మానం కోసం నిర్వహించిన 'సెల్యూట్ తెలంగాణ' సభకు కూడా రాజాసింగ్ హాజరు కాలేదు. మరుసటి రోజు (నిన్న) ఆయన ఓ వీడియో విడుదల చేశారు. ఇందులో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి ఎంపిక ఎలా ఉండాలో చెప్పారు. ఈ వీడియో సందేశం చూసిన వారికి ఎవరిని నియమించవద్దో డైరెక్టుగానే చెప్పినట్టు అర్థమవుతోంది. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్నదెవరు? ఎవరు పరోక్షంగా రాజాసింగ్ తో చెప్పించారనేది చర్చనీయాంశంగా మారింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షపదవి రేసులో ఐదుగురు నేతలున్నారు. ఎవరిక వారుగా తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారని తెలుస్తోంది. మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, నిజామాబాద్ ఎంపీ అరవింద్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. రాజాసింగ్ కామెంట్ చేసినట్టు చూసుకుంటే వీరిలో ఈటల రాజేందర్ వామపక్ష భావాలున్న నాయకుడు. బీఆర్ఎస్ లో కొనసాగి బీజేపీలోకి మారారు. డీకే అరుణ గతంలో కాంగ్రెస్ లో మంత్రిగానే విధులు నిర్వర్తించారు. రఘునందన్ రావు కూడా గతంలో బీఆర్ఎస్ లో చాలా కాలంపాటు పనిచేశారు. కేసీఆర్ కు సన్నిహితుడిగా కూడా కొనసాగారు. ఇక మిగిలింది. రాంచందర్ రావు, నిజామాబాద్ ఎంపీ అరవింద్. వీళ్లిద్దరిలో రాంచందర్ రావు పూర్తి ఆర్‌ఎస్‌ఎస్ బ్యాక్ గ్రౌండ్ కలిగిన లీడర్. మొదటి నుంచి బీజేపీలోనే కొనసాగుతున్నారు. మరో నాయకుడు ధర్మపురి అర్వింద్ ఆయన రాజకీయ జీవితం బీజేపీలోనే ప్రారంభమైంది. రాజాసింగ్



చెప్పిన రెండో స్వభావం దూకుడు అరవింద్ కు ఉంది. రాజాసింగ్ పరోక్షంగా అర్వింద్ కు మద్దతు ఇచ్చారా..? లేదా రాంచందర్ రావును సపోర్ట్ చేస్తున్నారా..? అన్న చర్చనడుస్తోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా దేశం, ధర్మం పట్ల అవగాహన ఉన్నవారిని నియమించాలని రాజాసింగ్ కోరారు. పార్టీలో అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత అధ్యక్షుడి ఎంపిక జరగాలని, 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకోవాలంటూ ఓ వీడియో విడుదల చేశారు. రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ పెరుగుతోందని.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమంటూనే దూకుడుగా వ్యవహరించే వ్యక్తికే పగ్గాలు అప్పగించాలనే మరో సూచన చేశారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో దోపిడి రాజ్యం

- అడ్డగోలుగా ఫీజులు వసూలు
- పాఠశాలల్లోనే యూనిఫాంలో పుస్తకాలు విక్రయం
- విద్య హక్కు చట్టానికి తూట్లు




**మణుగూరు జూన్ 22(నినాదం న్యూస్) :** పినపాక నియోజ కవర్గంలో మణుగూరు పినపాక కరకగూడెం అశ్వాపురం మండలాల్లో ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీ ఇష్టారాజ్యంగా మారిపోయింది. విద్యార్థుల దగ్గర నుండి అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న అడిగే దిక్కేలేదు. పాఠశాలలో ఆయా యాజ మాన్యాలు అధిక ఫీజులతో పాటు యూనిఫామ్‌లు పుస్తకాలు అధిక ధరలకు విక్రయిస్తున్న సమందిత శాఖ అధికారులు ఏమి పట్టినట్లు వ్యవహరిస్తున్నా రు. విద్యను వ్యాపార కేంద్రా లుగా మార్చి వారి ఇష్ట రాజ్యంగా దోపిడీ చేసుకుని కోట్ల రూపాయలు దండుకుం టున్నా అడిగి నాథుడే లేదు. పాఠశా లల పేరుతో అధిక ఫీజులు దోపిడీ చేస్తూ విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడు స్తున్న సంబంధిత శాఖ అధికారులు నెమ్మికి నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కాగా పినపాక కరక గూడెం మణుగూరు అశ్వాపురం మండలాలకు ఒక్కడే విద్యా శాఖ అధికారి ఆయన కూడా మణుగూరులో నివాసం అంటూ నాలుగు మండలాల్లో తిరుగుతూ ఉంటారు. దీంతో పర్యవేక్షణ లోపంతో ప్రైవేట్ స్కూల్లో దందా రోజు రోజుకి పెరిగిపోతుంది పెట్రేగిపోతుంది. దీంతో తల్లిదండ్రులు విద్యార్థులు లబోదిబోమని మొత్తుకుంటున్నా ముక్కు పిండి అధిగ ఫీజులు వసూలు చేస్తున్నారని అనేకమంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రైవేట్ విద్యా సంస్థలపై ఎవరైనా రాతపూర్వకంగా ఫిర్యాదులు ఇచ్చిన విద్యాశాఖ అధికారులు పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ స్కూల్లో ఇంత దోపిడీ చేస్తున్న విద్యాశాఖ అధికారులు కానీ ఎందుకు పట్టించుకోవడం లేదు ఫిర్యాదులు చేసిన సమాధానం కూడా నిర్లక్ష్యంగా చెబుతున్నట్లు విద్యార్థులు తల్లిదండ్రుల ఆరోపిస్తు న్నారు. విద్యాశాఖ అధికారుల లెక్కల ప్రకారం మణుగూరు మండలంలో మొత్తం స్కూల్లో 57 ఉండగా ఇందులో జిల్లా పరిషత్ హైస్కూల్లో నాలుగు చిన్న స్కూల్లో 45 యుపిఎస్ స్కూల్ 8 ఉన్నాయి. అలాగే పినపాక మండలంలో మొత్తం స్కూల్ 57 ఉండగా జిల్లా పరిషత్ హై స్కూల్లో నాలుగు చిన్న స్కూల్లో 41 అప్పర్ ప్రైమరీ స్కూల్లో 12 ఉన్నాయి. అలాగే కరకగూడెం మండలంలో మొత్తం స్కూల్ 41 ఉండగా జిల్లా పరిషత్ హై స్కూల్ 3 ప్రైమరీ స్కూల్లో 38 ఉన్నాయి. అలాగే అశ్వాపురం మండలంలో మొత్తం స్కూల్లో 51 స్కూల్ ఉండగా జిల్లా పరిషత్ హై స్కూల్లో 5 చిన్న స్కూల్లో 39 ప్రైమరీ స్కూల్లో ఏడు ఉన్నాయి ఇన్ని స్కూల్లోకి ఒక్కడే విద్యాశాఖ అధికారి ఉండటం చాలా సోచినీయమని తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు. పర్యవేక్షణ లోపంతో ప్రభుత్వ పాఠశాలలు వెలబలబోతుండగా అధిక ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రైవేట్ స్కూల్ మాత్రం మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రైవేట్ స్కూల్లో ఫీజుల దందాపై విచారణ చేపట్టి చట్టబకారం చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి కనపడుట లేదు

**స్మార్ట్ సిటీ తెచ్చిన ఘనత నాటి సీఎం కెసిఆర్, నాటి ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దే - కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్**




**కరీంనగర్, జూన్ 22(నినాదం న్యూస్):** జిల్లా ఇంఛార్జి మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి సమస్యల పరిష్కారించడంలో విఫలమయ్యారు అని శనివారం మీడియా సమావేశంలో చల్ల హరిశంకర్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 6 నెలలు గడిచినా ఇప్పటి వరకు సమస్యల పై సమీక్షించ లేదుఅన్నారు.జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇక్కడి సమస్యలపై ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించడం. జరిగింది రెండు నెలలకు ఒక్కసారి జరిపే సమావేశం మళ్ళీ ఇంత వరకు జరుపలేదు, ఇదేమని అడిగితే ఎలక్షన్ కోడ్ సాకు చూపిస్తున్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తామని దరఖాస్తులు బుట్టి దాఖలు మాత్రమే చేశారు. కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తెచ్చిన ఘనత నాటి సీఎం కెసిఆర్ నాటి ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లేదే అని అన్నారు. ఇందులో ఇంకొకరి భాగస్వామ్యం లేదు,తోటి కార్పోరేటర్ బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం పట్ల శుభాకాంక్షలు తెలుపుతున్నాం మా బిఆర్ఎస్ పార్టీ పక్షాన శు భాకాంక్షలు తెలిపారు శుభాకాంక్షలు తెలపడంలో ఎలాంటి రాజకీయ కోణం లేదు,కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ సహకరించాలి అని అన్నారు. మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్ వర్మ, బోనకుర్తి సాయి కృష్ణ, షౌకత్, గంగాధర చందు,ఆరె రవి గౌడ్, చేతి చంద్రశేఖర్, సత్తినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మాతా శిశు కేంద్రం సమీపంలో డంపింగ్ యార్డ్ ఉందా?

**మంచిర్యాల టౌన్ జూన్ 22 (నినాదం న్యూస్):** మంచిర్యాల పట్టణ ప్రాంతంలోని కాలేజీ రోడ్డు మార్గంలో వెళ్లే మాత శిశు ఆరోగ్య కేంద్ర సమీపంలో గల శిశు మందిరి అభియాన్ స్కూల్ వెనుక భాగంలో చెత్త డంపింగ్ చేసినట్టుగా విస్తృత స్థాయిలో చెత్తాచెదారంతో నిండి ఉంది.ఇలా ఈ ప్రాంతంలో చెత్తాచెదారులతో నిండి ఉండడం వలన దుర్వాసన వెదజ ల్లుతూ ప్రజలు వ్యాధుల మారిన పడే అవకాశం ఉంది. సమీ పంలో ఉన్న మాత శిశు కేంద్రం వరకు ఈ దుర్వాసన వెదజ ల్లుతుంది. సాయంత్రం కాలం వాకర్ సైతం ఈ రోడ్డు మార్గంలో వాకింగ్ చేస్తూ ఆహ్లాదకరమైన ఆనందం పొందడా నికి వస్తూ ఉంటారు. కానీ ఈ చెత్తాచెదారాల మురుగు పోయి దుర్వాసన రావడంతో వాకర్స్ ఒక సీతం వాకింగ్ చేయడానికి భయపడుతున్నారు. అంతేకాకుండా సమీప ప్రాంతంలో ఉండే కాలనీలో ప్రజలు కూడా ఇద్దరు వాసన భరించలేక ఇండ్లలో ఉండలేక నరకయాతన అనుభ విస్తున్నారు. మరి వాస్తవానికి ఈ చెత్త చెదారాలు ఎవరు ఈ ప్రాంతంలో పడవేస్తున్నారు అన్న విషయం ఒక సందేశం? అయితే ఇంత జరుగుతున్న పుర పాలక సంఘం కమిషనర్ కు తెలియదా అన్నది ఇంకొక ప్రశ్న? ఇప్పటికైనా ఈ విషయమై పురపాలక సంఘం కమి షనర్ అధికారులు స్పందిస్తారా అనేది ధర్మ సందే హం? ప్రజలు ఈ విషయమై చర్చలు వారి గృహ సమీప వాసులతో ప్రభుత్వ అధికారు లకు సామాన్య ప్రజల బాధలు పట్టింపు లేదని గుసగుసలా డుకుంటున్నారట? ఈ విషయంలో ప్రజల యొక్క సమస్యను సత్వరమే పురపాలక సంఘం కమిషనర్ వారి అధికారుల బృంద సహాయ సహకారాలతో పరిష్కరిస్తారని ఆశిద్దాం.



SBFC ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నెం. 103, 1వ అంతస్తు, సి & బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, గ్రా॥ చాకల, అంధేరి-కుర్ల రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059.

**స్వాధీనతా ప్రకటన** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(2) ప్రకారం)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ SBFC ఫైనాన్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం తిరిగి చెల్లించవలసినదిగా రుణగ్రహీతల/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేశారు. సదరు రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకముదారు క్రింద తెలిపిన తేదీలలో స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియూ, ఒక వేళ జరిపినట్లయితే SBFC ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తముకు వర్తించును.

| రుణగ్రహీతల పేరు మరియు చిరునామా & డిమాండ్ నోటీసు తేది | ఆస్తి(ల)ల వివరణ & స్వాధీనతా తేది | స్వాధీనతా నోటీస్‌లో డిమాండ్ చేసిన మొత్తం (రూ.) |
|---|---|---|
| 1. పాక ధన్‌రాజ్, 2. పాక శ్రీలత, ఇరువురి చిరునామా: 3-85/2, పాత గ్రా॥, ఘట్‌కేసర్ మం॥, నారపల్లి, వెంకటాద్రి, హైదరాబాద్, తెలంగాణ-500088. డిమాండ్ నోటీసు తేది: 06 మార్చి, 2024 రుణ ఖాతా నెం. 4021060000176037-C(PR01143569) | మేడ్చల్-మల్కాజ్‌గిరి, ఎస్ఆర్ఓ నారపల్లి క్రింద, తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మం॥, పోచారం మున్సిపాలిటీ, నారపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 51లో 326.6 చ॥గ॥లు లేదా 273.03 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఖాళీ ప్రదేశము మొత్తం మరియు అందులో పడమటి భాగము ఉన్న నిర్మాణముతో సహా యావదాస్తి. సరిహద్దులు (డాక్యుమెంట్ నెం. 6833/2021 ప్రకారం): ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: 20' వెడల్పు రోడ్డు, తూర్పు: నర్ర చల్మా రెడ్డి మరియు ఇతరులకి చెందిన ఖాళీ ప్రదేశంలోని మధ్య భాగము, పడమర: 20' వెడల్పు రోడ్డు. స్వాధీనతా తేది: 21 జూన్, 2024 | తేది: 04 మార్చి, 2024 నాటికి రూ. 20,54,522/- (రూపాయలు ఇరవై లక్షల యాభై నాలుగు వేల ఐదు వందల ఇరవై రెండు మాత్రమే) |
| 1. శ్రీ వెంకట సాయి గ్రానైట్ మినరల్స్, చిరునామా: సర్వే నెం. 135/ఎఎబి, గుర్రాల పాడు రోడ్డు, ఖమ్మం రూరల్, ఖమ్మం, తెలంగాణ-507003. 2. గంగవరపు శ్రీనివాస్ రావ్, 3. గంగవరపు పద్మావతి, 4. గంగవరపు క్రాంతి కుమార్, నెం. 2 నుండి నెం. 4 వరకు గల చిరునామా: ఇం.నెం. 3-5-299/7, పిల్లి చిన్న కృష్ణ తోట, ఖమ్మం, తెలంగాణ-507003. 5. పావని సిలుసాని & 6. వెంకటేశ్వర రావు సిలుసాని, నెం. 5 మరియు నెం. 6ల చిరునామా: 4-2-151/147/3, శ్రీనివాస్ నగర్, గాంధీ చౌక్, ఖమ్మం, ఖమ్మం మున్సిపల్ ఏరియా, తెలంగాణ-507003. డిమాండ్ నోటీసు తేది: 12 ఫిబ్రవరి, 2024 రుణ ఖాతా నెం. 4021060000004160 (PR00611189) | షెడ్యూల్-ఎ: ఖమ్మం జిల్లా మరియు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాంధీ చౌక్ వద్ద 200 చ॥గ॥ల విస్తీర్ణము గల నివాస గృహము ఇం.నెం. 2-2-43, 2-2-43/1 & 2-2-44 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: ఇక్కడ తెలిపిన భూమి యజమానులు నెం. 1 & 2 యొక్క గృహములు ఇం.నెం. 2-2-45 & 2-2-45/1, ఉత్తరం: ఇక్కడ తెలిపిన భూమి యజమానులు 1 & 2 మరియు దేవరశెట్టి లక్ష్మణ్‌బాబు యొక్క జాయింట్ లేన్, దక్షిణం: బొడ్ల వెంకటేశ్వర్లు యొక్క గృహము. షెడ్యూల్-బి: పైన పేర్కొన్న మొత్తం స్థలం నుండి నిష్పత్తి ప్రకారం 50 చ॥గ॥ల అవిభాజ్యవాటాతో పాటు స్టిల్ట్ ఏరియాలో ఒక కార్‌పార్కింగ్‌తో కలుపుకొని, నిర్మించబడిన భవనములో కామన్ ఏరియాలతో కలుపుకొని 1694 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన 1వ అంతస్తులోని ఆర్‌సిసి రూఫ్ గల ఫ్లాట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: స్టైయిర్‌కేస్ మరియు ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: లిఫ్ట్ మరియు ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, మొత్తం స్థలము యొక్క భాగము 50 చ॥గ॥లు. స్వాధీనతా తేది: 20 జూన్, 2024 | తేది: 16 ఫిబ్రవరి, 2024 నాటికి రూ. 29,23,972/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల ఇరవై మూడు వేల తొమ్మిది వందల డెబ్బై రెండు మాత్రమే) |

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
ప్రదేశం: తెలంగాణ, తేది: 23.06.2024, సం/- అధీకృత అధికారి, SBFC ఫైనాన్స్ లిమిటెడ్

# సబ్ రిజిస్టర్ కార్యాలయ రికార్డు తప్పులతడక




**మంచిర్యాల టౌన్ జూన్ 22 (నినాదం న్యూస్):** మంచిర్యాల పట్టణంలో గల రెడ్డి కాలనీ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో భూమికి సంబంధించిన రికార్డులు తెలిపే ఈసీ నమూనాలో తప్పుగా నమోదు అయినట్టు తెలి సింది. 2-3 రోజుల కింద ఒక వ్యక్తి భూసంబం ధిత సమస్యతో సర్టిఫైడ్ కాఫీ కోసం దరఖాస్తు చేసు కున్నారు. ఆ మరుసటి రోజు కార్యాలయానికి వెళ్లి సర్టిఫైడ్ కాఫీ చూసి బాధిత వ్యక్తి అవాక్కయ్యాడు? కారణం ఈసీ రికార్డులో ఉన్న వివరాలకు సర్టిఫైడ్ కాపీలో ఉన్న సమాచారం పొంతన లేకుండా ఉంది. ఇదే విషయమై కార్యాలయ సబ్ రిజిస్ట్రర్ను బాధిత వ్యక్తి వెళ్లి ప్రశ్నించగా ఆయన పొంతన లేని సమా ధానాలు చెప్తున్నారంట, ఒక బాధ్యత గల స్థాయిలో ఉండి సబ్ రిజిస్టర్ ఇలా ప్రవర్తించడం బాధాకరం. బాధిత వ్యక్తికి కలిగిన ఆర్థిక నష్టాన్ని పూడ్చే అధికారి ఎవరు?కార్యాలయం యొక్క తప్పుడు రికార్డుకు బాధ్యులు సామాన్యుల? బాధిత వ్యక్తులు ప్రభుత్వానికి చెల్లించే రుసుము తిరిగి ఇచ్చే అవకాశాలు లేకపోవడం విచారకరం. ఇప్పటికైనా సంబంధిత శాఖ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారి స్పందించి కార్యాలయానికి వచ్చే వినియోగదారులకు కలిగే అసౌకర్యాలను గమనించి చర్యలు తీసు కోవాల్సిందిగా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సుల్తానాబాద్ కోర్టును సందర్శించిన హైకోర్టు జడ్జి సూరపల్లి నంద



**సుల్తానాబాద్, జూన్ 22 (నినాదం న్యూస్):** హైకోర్టు జడ్జి పెద్దపల్లి జిల్లా అడ్మిస్ట్రేటివ్ పోర్ట్ ఫో లియో జడ్జి శ్రీమతి సూరపల్లి నంద శనివారం సుల్తానాబాద్ కోర్టును సందర్శించారు.ఈ మేర కు హైకోర్టు జడ్జికి బార్ అసోసియేషన్ అధ్యక్షు డు పడాల శ్రీరాములు ఆధ్వర్యంలో న్యాయవా దులు, కోర్టు సిబ్బంది జడ్జి నంద కు పూల మొ క్కలతో ఘనంగా స్వాగతం పలికారు. పోలీసు లచే గౌరవ వందనం స్వీకరించిన అనంతరం కో ర్టు ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కోర్టు హాల్ లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు జ్ఞాపిక అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద పల్లి జిల్లా జడ్జి హేమంత్ కుమార్,జూనియర్ సి విల్ జడ్జిలు వెంకటేష్,రాణి,న్యాయవాదులు ఆ వుల లక్ష్మి రాజం,భూసారపు బాలకిషన్ ప్రసా ద్,మాదూరి ఆంజనేయులు,టికే. సత్యనారా యణ,మేకల తిరుపతి రెడ్డి,వోడ్నాల రవీందర్, జోగుల రమేష్,పేగడ శ్యాం సుందర్,ఆకారపు సరోత్తం రెడ్డి,బొయిని భూమయ్య,పడాల అం జయ్య,దూడం ఆంజనేయులు,సామల రాజేం ద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, మల్యాల కరుణాక ర్,రుద్రారపు నర్సయ్య, బొబ్బిలి శ్యాం,యుగం ధర్, అంబాల రాజు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్ మహారాజు ఎవరు?

- కేసముద్రం మార్కెట్ చైర్మెన్ రేసులో, వసంత రావు, మహేందర్ రెడ్డి, ధస్రూ నాయక్, బండారు వెంకన్న
- కొత్త చైర్మన్ హయాం లోనైన 'అప్‌గ్రేడ్' పై నిర్లక్ష్యం వీడేనా?
- 'ఈనామ్' విధానంలో 'ప్రత్యక్ష' కొనుగోళ్లు
- ఏటా రూ.2.9 కోట్లకుపైగా ఆదాయం
- పీఎం ఎక్సలెన్సీ అవార్డుతో జాతీయస్థాయిలో గుర్తింపు



**కేసముద్రం, జూన్ 22, (నినాదం న్యూస్):** ఆసియా లోనే అత్యుత్తమ వ్యవసాయ మార్కెట్‌గా గుర్తింపు ఉన్న కేసముద్రము మార్కెట్ ఛైర్మెన్ పదవి పై పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొదటి నుండి పార్టీకి వెన్ను దన్నుగా గా వుండి పది సంవత్సరాలు పార్టీ కష్టకాలం లో లో కొనసాగిన నాయకులు తమ గాడ్ ఫాదర్‌ల పై నమ్మకంతో ఛైర్మెన్ రేసులో ఉన్నారు.

**రేసులో వసంత రావు ముందంజ:** పార్టీ సీనియర్ నాయకుడు వసంతరావు గత కొన్ని సంవత్సరాలుగా యెంతో మంది అప్పటి అధికార పార్టీ లోనికి వెళ్ళినా తను ఒక్కడే వైశ్య కమ్యూనిటీ నుండి కాంగ్రెస్ పార్టీ లో కొనసాగినాడు. కేసముద్రము పట్టణం లో వైశ్య కమ్యూనిటీ నుండి కాంగ్రెస్ పేరు వస్తే మొదట వినవచ్చే పేరు చిదురాల వసంతరావు, మార్కెట్ తో ఎన్నో దశాబ్దాల సంబంధం ఉన్న అతడు, గతం లో మార్కెట్ డైరెక్టర్ గా కూడా చేసిన అనుభవం ఉంది. పార్టీ తనకు ఛైర్మెన్ పదవి ఇస్తున్నదని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇలా చూసుకుంటూ పోతే ఛైర్మెన్ రేసులో చాలామంది వున్నారు. ఎవరు ఛైర్మెన్ అయినప్పటికీ మార్కెట్ కు పునః వైభవం తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

**'సెలెక్షన్ గ్రేడ్' గా మారడంలో తీవ్ర జాప్యం....**మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మార్కెట్‌కు అన్ని అర్హతలు ఉన్నా 'సెలెక్షన్ గ్రేడ్' గా మారడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. వచ్చే ఆదాయం ఆధారంగా 2002లోనే 'గ్రేడ్-1' నుంచి 'ప్రత్యేక హోదా కార్యదర్శి' స్థాయికి మార్కెట్ శాఖ పెంచింది. ఆ తర్వాత ఆదాయం పెరుగుతూ 'సెలెక్షన్ గ్రేడ్' అర్హతలున్నా అప్‌గ్రేడ్ చేయకుండా నాటి నుంచి నేటి వరకు రాష్ట్రప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. రాబోయే నూతన కమిటీ అయినా 'సెలక్షన్ గ్రేడ్" తీసుక రావాలని ప్రజలు కోరుతున్నారు. తెలంగాణలో నిజామాబాద్ తర్వాతి స్థానంలో కేసముద్రం మార్కెట్ ఉంది. ఈ క్రమంలో పసుపు రాబడులు క్రమంగా తగ్గుతూ వస్తున్నప్పటికీ ఇతర సరుకుల క్రయవిక్రయా లతో మార్కెట్ తన ఆదాయ స్థాయిని యధాతథంగా కొనసాగిస్తోం ది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సెలెక్షన్ గ్రేడ్ మార్కెట్లుగా వెలుగొందుతున్న వరంగల్, నర్సంపేట తర్వాత స్థానంలోని ప్రత్యేక హోదా స్థాయిలోని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆ శాఖకు ఏటా రూ.2.9 కోట్లకుపైగా ఆదాయాన్ని సమకూరు స్తోంది. ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఈ-నామ్) విధా నం అమలుపై ప్రధాన మంత్రి ఎక్సలెన్సీ అవార్డును ఇటీవలె ఈ మార్కెట్ దక్కించుకొని దేశంలోనే గుర్తింపు పొందడం గమనార్హం.

**ఆవిర్భావం ఇలా....** స్టేషన్ కేసముద్రం లోని ఉప్పరపల్లి రోడ్డు మూల లో 60 ఏళ్ల క్రితం ఒకప్పుడు ఇప్పటి పెద్దబజార్ లోని ఎల్ వి.షాప్ ప్రాంతం లో రోడ్డు పై ఎడ్ల బండ్లలో క్రయ విక్రయాలు జరిగేవి, తరువాత నాటి పెద్దమిల్లు (పార్ పాయిల్డ్)ను కేంద్రంగా చేసుకుని 1960లో ధాన్యం క్రయవిక్రయాలు రోడ్డు వెంట ఎండ్ల బండ్లలోనే జరిగేవి. కొద్దికాలం తర్వాత ప్రస్తుతం మార్కెట్ ఉన్న ప్రాంతంలోని చెట్లకింద కొనుగోళ్లు జరిపారు. 1965లో కల్వల గ్రామానికి చెందిన గంట సత్తిరెడ్డి తొలి చైర్మన్‌గా లాల్‌బహదూర్ గంజ్‌గా 16 ఎకరాల విస్తీర్ణంలో ఈ మార్కెట్ ఏర్పాటైంది. ఆ తర్వాతి కాలంలో ఏటేటా అభివృద్ధి చెందుతూ సౌకర్యాలను మెరుగుపర్చుకుంటూ వస్తోంది.

**15 ఎకరాల్లో యార్డు, సాంకేతిక ఉపయోగం లొ మార్కెట్ ముందంజ...** కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో ఎకరం మినహా 15 ఎకరాల విస్తీర్ణంలో రైతులు సరుకులు పోసుకునేందుకు సీసీ చేశారు. యార్డులో 12 కవర్‌షెడ్లతో పాటు విదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూ.2 కోట్ల చొప్పున వ్యయంతో నిర్మించిన రెండు పెద్దషెడ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. వీటితోపాటు ఆరు గోదాములు, మార్కెట్ భవనం, టీవీ, క్రీడాపరికరాలతో కూడిన రైతు విశ్రాంతి భవనం, కంప్యూటర్ తక్‌పట్టీ జారీ చేసే కేంద్రం, సరుకుల నాణ్యతను పరిశీలించే ల్యాబ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మినరల్ వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. రూ.5లకు సద్దిమూట పథకంలో రైతులకు భోజనం ఏర్పాటు చేశారు. నీటి గుమ్మటం, పశువుల కోసం నీటి తొట్లు ఏర్పాటు చేశారు. ఈ-నామ్ కోసం గేట్ల వద్ద గేట్ ఎంట్రీ కేంద్రాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వ్యాపారుల కోసం టెండరింగ్ హాల్‌ను, దడువాయిల వద్ద కాంటాలతో అనుసంధానించిన హ్యాండ్ డివైజ్‌లు ఏర్పాటు చేశారు. ఈ-నామ్ విధానంలో గేట్ ఎంట్రీ నుంచి నగదు చెల్లింపుల వరకు అంతా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మార్కెట్‌ను నిర్వహిస్తున్నారు.

**ప్రత్యక్ష పద్ధతిలో కొనుగోళ్లు ఈ మార్కెట్ ప్రత్యేకం..** ఈ మార్కెట్లో అడ్తీ కమీషన్ లేకుండా నేరుగా ఈ-నామ్ విధానంలో ఈ-వేలం (ఈ-టెండర్) ద్వారా రైతుల వద్ద నుంచి వ్యాపారులు సరుకును ఖరీదులు చేస్తుంటారు. ఈ-వేలంలో వ్యాపారులు ఎవరు అధికంగా ధర నమోదు చేస్తే వారికి సరుకు దక్కుతుంది. దీంతో వ్యాపారుల మధ్యపోటీతోపాటు అడ్తీ విధానంలో ఉన్నట్లుగా కమీషన్‌లు ఉండవు. పైగా వేలం పాటల అనంతరం సరుకు వివరాలను మార్కెట్ తక్‌పట్టీల్లో నమోదు చేసి చెక్కు, నగదును వెంటనే చెల్లిస్తారు. దీంతో ఈ మార్కెట్‌కు జిల్లా నుంచే కాక పొరు గున ఉన్న ఖమ్మం, నల్గొం డ జిల్లాల నుంచి రైతులు సరుకులు తీసుకువస్తుంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పసుపు కొనుగోళ్లలో ఏడో మార్కెట్‌గా తెలంగాణలో నిజామాబాద్ తర్వాత ద్వితీయస్థానంలో రికార్డుల్లో నమోదైంది. కేసముద్రంలోని కార్మికు లు, కూలీలు, వాణిజ్య, వ్యాపార సంస్థలు, వ్యవసాయ అనుబంధ దుకాణాలు, వివిధ వర్గాలంతా మార్కెట్‌పై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి ఉన్నారు. రానున్న కొత్త పాలక వర్గం, కేసముద్రము మార్కెట్ కు పునః వైభవం తీసుకురావాలని ఆశిద్దాం.

**IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE:: MALKA-GIRI COURT: AT: MEDCHAL**

O.S. No. 561 OF 2024

BETWEEN:-
1. Smt. Savita Singh, W/o Late Sham Sher Singh, Aged about 65 years, Occ: Business, R/o H.No. Flat 201, Nagarika Apartment, Plot No. C-62, Block No.2, Kakatiya Nagar, Near Habsiguda, Uppal, Hyd, T.S-500007

2. Vishwanath Pratap Singh, S/o Late Sham Sher Singh, Aged about 40 years, Occ: Private Employee, R/o H.No.1-1, Peerzadiguda, Uppal, Hyberabad- T.S-500039

3. Thakur Priyanka Singh, D/o Late Sham Sher Singh, Aged about 43 years, Occ: Private Employee, R/o H.No. 1-1, Peerzadiguda, Uppal, Hyberabad- T.S-500039

4. Smt. Sweta Singh, D/o Late Sham Sher Singh, Aged about 45 years, Occ: Private Employee, R/o H.No. 1-1, Peerzadiguda, Uppal, Hyberabad- T.S-500039

……Plaintiffs

And

1. The Centrailized Processing Centre, Income Tax Department, Banglore, 560500

2 The Commissioner of Income Tax Dept Ward No 4 (3), Vijay Nagar colony, Hyderabad.

3. All Concerned

….Defendants

To,

To concerned

**SUMMONS**

It is hereby take summons that the above Plaintiffs filed suit for seeking relief of declaration to declare the Plaintiffs are legal heirs of deceased Sham Sher Singh. And said case is posted on 18-07-2024 at 10.30 AM in the above mentioned court. If any body have objection they may approach to the Hon'ble court in the above mentioned date, other wise the matter will be decided accordingly.

**(BY ORDER OF THE COURT)**
P. NAVEEN KUMAR
ADVOCATE
(O) 3-1-425/1, Nimboli Adda, Kachiguda, Hyderabad

**IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE cum- III ADDL. METROPOLITAN MAGISTRATEMEDCHAL-MALKAJ-GIRI DISTRICT AT::MALKAJGIRI**

O.S.No. 546 OF 2024

BETWEEN:-
Smt.Samatham
Radha Rani & another

....Plaintiffs

AND

1. Kagitha Sai Krishna
2.All concerned

....Defendants

To,

All concerned

You are hereby informed that Plaintiffs in the above suit had filed in the above said Hon'ble Court seeking for the relief of declaration that the Plaintiffs are the sole legal heirs of late Samatham Naga Lingam, S/o. S. Viswanadham and to succeed to the following Suit Schedule-A&B Properties of said late Samatham Naga Lingam, S/o. S. Viswanadham i.e., Suit Schedule-A Property i.c., All that picce and parcel of residential house bearing No.2-121/178/2 admeasuring 125 Sq. Yards, constructed in Plot No.223 Part, Sy. Nos. 155&156, situated at Sri Sai Reddy Nagar, Macha Bollarum village, under Alwal Municipality, Medchal-Malkajgiri District (T.S.), bounded by North Part of Plot No.223; South: Plot No.224; East: Plot No.250 & West: 25 ft. Wide Road & Suit Schedule-B Property i.e., All that piece and parcel of Western side open place admeasuring 121 Sq. Yards out of 242 Sq. Yards in R.S.No.468/1A Ru & R.S.No.475/3 Ru, situated at near H.No.16-2-52, Rusthumbadha Village, Narsapuram Mandal, West Godavari District (A.P.), bounded by: North: 15 Ft. wide joint way; South: Open place of Katikela Narsamma (23.5 Fts.,); East: Open place of Pichika Konda-Babu (46.6 Fts.,) & West: Open place of Andhe Venkata Suryapadmavathi (46.6 fts.,) and the same is stood posted to 10.07.2024. If any person(s) had any objection to it, he/they may approach the above said Hon'ble Court by 10.30 a.m., on 10.07.2024 either in person or through their counsel duly instructed. Otherwise, the matter will be decided exparte.

**By order of the Court**
(GAJJALA VENKATA REDDY)
ADVOCATE
Chamber of Lawyers' Collective
Plot No.80/B, H.No. 11-13-177/1, Road No.3, Green Hills Colony, Kothapet, Hyderabad-35

## సంపాదకీయం

# అగ్నిపథ్ పథకంపై చర్చించాలి !

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అగ్నిపథ్ పథకాన్ని రద్దుచేస్తామని ప్రకటించింది. అయితే అధికారంలోకి రాకున్నా ఇప్పుడు అతిపెద్ద పార్టీగా విపక్ష పార్టీ దీని రద్దు కోసం పోరాడుతామని కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. ఈ క్రమంలో అగ్నిపథ్ పథకం రద్దు చేసి మిలిటరీలో యథావిధిగా రిక్రూట్‌మెంట్లు చేపట్టాల్సి ఉంది. ఇందుకు ప్రధాని మోడీయే ముందుగా చొరవ తీసుకోవాలి. అగ్నిపథ్ పథకాన్ని ఓ పెద్ద సంస్కరణగా ప్రధాని మోడీ అభివర్ణిస్తూ వచ్చారు. సంస్కరణలు భవిష్యత్‌లో మంచి ఫలితాలు ఇస్తాయని, కనుక వీటి వెనక ఆందోళనలకు వెరవాల్సిన అసవరం లేదని చెప్పుకొచ్చారు. అయితే ఇది ఏకపక్ష నిర్ణయమని అందరికీ తెలుసు. సంస్కరణలు తిండి పెట్టాలే తప్ప పస్తులుండేలా.. నిరుద్యోగాన్ని పెంచేలా..రోడ్డున పడేసేలా ఉండరాదు. నిజానికి దేశంలో రాజకీయ రిజర్వేషన్లు రావాలి. ఒక్కరు ఒక్కసారి మాత్రమే పదవి పొందేలా..అదికూడా దేశం కోసం ఎలాంటి జీతభత్యాలు లేకుండా పనిచేసేలా చేయాలి. రాజకీయాలను లాభసాటిగా మార్చి.. పదవులను పట్టుకుని వేలాడుతున్న వారు తమకు అనుకూలంగా చట్టాలు చేస్తూ పోతుంటే దేశం ఏమవు తుందో ఏనాడూ ఆలోచించడం లేదు. నిజానికి ఏటా రాజకీయ పదవుల కారణంగా ఎంత ఖర్చవుతుందో లెక్క తీయాలి. పెన్షన్లకు ఎంత ఇస్తున్నారో లెక్క తీయాలి. ఈ దుబారాను అరికట్ట గలిగితే దేశం తప్పకుండా బాగుపడు తుంది. ఆజాదీకా అమృత్ మహోత్సవాలు ఏటా జరుపుకోవచ్చు. దేశంలో ప్రజల ఆందోళనలు అర్థం చేసుకోకుండా పాలన సాగిస్తున్నంత కాలం దేశం ఎప్పటికీ కుదురు కోదు. ఓ వైపు అన్నమో రామచంద్రా అని ప్రజలు అల్లాడు తున్నా..ఆందోళను చేస్తున్నా ..నిరుద్యోగం పెరుగుతున్నా..నాలుగేళ్ల పేరుతో సైన్యంలో ఉద్యోగాలు కల్పిస్తే..వారికి దేశం మీద ఏపాటి భక్తి ఉంటుందో గమనించాలి. ప్రైవేట్ రంగం కూడా ఇదే విధానం అవలంబిస్తే దేశం ఏమవుతుందో ఊహించారా అన్నది మోడీ చెప్పాలి. అడుగ డుగునా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా.. దేశవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు జరుగుతున్నా.. అన్నింటినీ తోసిరాజని 'అగ్నిపథ్'పై మోదీ ప్రభుత్వం అడుగు ముందుకే అన్న తీరుగా సాగుతున్న వైనం సరికాదు. ప్రభుత్వం ఇప్పుడు బిజెపిది కాదు. ఎన్‌డిఎది అని గుర్తించి, గతంలో తీసుకున్న నిర్ణయాలపై సమీక్షించాలి. సాగుచట్టాల విషయంలోనూ ఇదే విధానం ప్రకటించారు. మోడీ తన పాలనలో మంచి అంటున్న ఏ విషయంలో అయినా చర్చించరు. ఎలా మంచి జరుగుతుందో చెప్పరు. కనీసం తోటి మంత్రులతో అయినా చర్చిస్తారా అంటే చర్చించరు. పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోరు. సాగుచట్టాల విషయంలోనూ ఇదే జరిగింది. జిఎస్టీ విషయంలోనూ ఇదే జరిగింది. నోట్ల రద్దు విషయం లోనూ ఇదే జరిగింది. లాక్‌డౌన్ విషయంలోనూ ఇదే జరిగింది. ఎందుకు..ఎలా అన్నదానికి సమాధానం దొరకదు. ఇలా ప్రభుత్వమే కాంట్రాక్ట్ విధానం అవలంబిస్తే ఇక ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించిన వారం అవుతామే తప్ప మరోటి కాదు. ఈ ప్రమాదాన్ని ప్రధాని గుర్తించడం లేదు. నాలుగేళ్ల పదవీకాలాన్ని ఎంపిలకు, ఎమ్మెల్యేలకు కూడా ప్రవేశ పెట్టి ఉంటే బాగుండేది. ఇలాంటి నిర్ణయాలపై ఇప్పుడు ఎన్‌డిఎ పునరాలోచన చేయాలి. 40 ఏళ్ల జీవితాన్ని నాలుగేళ్లలో ముగించండి అన్న మోడీ .. రాజకీయంగా కూడా నాలుగేళ్ల పరిమితులు పెడితే బాగుంటుంది. రాజకీయంగా ఎవరు కూడా నాలుగేళ్లకు మించి పదవిలో ఉండకుండా చట్టం చేయాలి. ఒక్కరు ఒకే దఫా పదవిలో ఉండాలి. ఎమ్మెల్యే కావచ్చు..ఎంపి కావచ్చు.. లేదా ప్రధాని కావచ్చు.. ఇలా చేసి ప్రయోగాత్మకంగా అవంబించాలి. అలాగే ప్రజాప్రతినిధుల పెన్షన్ ఎత్తేయాలి. వారికి ఇతరత్రా ఇస్తున్న అలవెన్సులు రద్దు చేయాలి. దేశం కోసం ప్రతి ఒక్కరూ ఓ నాలుగేళ్ల పాటు రాజకీయ అవకాశం పొందేలా చేయాలి. అప్పుడు దేశం కూడా బాగు పడుతుంది. అప్పుడు వారసత్వ రాజకీయాలను కూడా నిర్మూలించవచ్చు. రాజకీయాల్లో వారసత్వాలకు అవకాశం లేకుండా కూడా నిర్దేశించాలి. ఇదే పెద్ద సంస్కరణ కాగలదు. ఇది దేశ భవిష్యత్‌కు పునాది కాగలదు. రాజకీయంగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాలుగేళ్ల పాటు ఎవరైనా సేవ చేసేలా రాజ్యాంగాన్ని సవరించాలి. పదవులను పట్టుకుని ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా వరుసగా నిలబడే విధానం పోవాలి. అప్పుడే అతిపెద్ద సంస్కరణ కాగలదు. మోడీ కూడా ఇలా పాటించి వుంటే అగ్నిఫత్ పథకంపై విమర్శలు వచ్చేవి కావు. అప్పుడు మోడీ సంస్కరణలపై ప్రజలకు విశ్వాసం కలుగుతుంది. ఇదే తరహాలో ఇప్పుడు రాష్ట్రపతి,ప్రధాని,మంత్రులు మొదలు, ఎంపిలు, ఎమ్మెల్యేలకు కూడా ఎన్నికల సంఘం ప్రత్యేక నోటిఫికేషన్ ఇవ్వాలి. పదవులను కుదించాలి. సాధారణ పౌరుడుగా ఉన్న వారెవరైనా వయోపరిమితి మేరకు ఎంపిగా,ఎమ్మెల్యేగా ఒక్కసారి మాత్రమే ..అదికూడా నాలుగేళ్లు మాత్రమే పదవిలో కొనసాగేలా అగ్నిపథ్ పథకాన్ని తీసుకునిరావాలి. అప్పుడే సంస్కరణలకు అర్థం ఉంటుంది. దేశ పురోభివృద్ధికి ఇది పునాది కాగలదు. దేశంలో అవినీతి తగ్గగలదు. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు రావచ్చు. ఎందరో త్యాగధనులు తమ ఆస్తిపాస్తులును అమ్ముకుని, త్యాగం చేసి దేశం కోసం పోరాడి స్వరాజ్యం తెచ్చారు. కానీ తరవాతి కాలంలో వచ్చిన వారు తమకు అనుకూలంగా చట్టాలు చేస్తూ పోతున్నారు. ప్రజలు పాలకులు కాళ్లూ వేళ్లు పట్టుకునేలా చేస్తున్నారు. ప్రజలు అడుక్కునే బిచ్చగాళ్లుగా చూస్తున్నారు. దేశ సంపదను కొల్లగొడుతున్నారు. ప్రత్యేక విమానాలు, ప్రత్యే అలవెన్సులు, ఖర్చులు, విదేశీ పర్యటనలు ఇలా..చెప్పుకొంటూ పోతే లక్షల కోట్ల ధనం వృధా అవుతోంది. రాజకీయంగా ఖర్చు చేస్తున్న మొత్తాన్ని దేశ అవసరాలకు వినియోగించవచ్చు. రాజకీయ దుబారా అరికట్టగలిగితే దేశం సంక్షేమంతో ముందుకు సాగగలదు. అప్పుడు కర్షకులు బాగు పడతారు. ప్రజలు బాగుపడతారు. దేశంలో నిరుద్యోగం ఉండదు. ఏటా నోటిఫికేషన్లు వస్తాయి. ధరలు దిగివస్తాయి. కాబట్టి ప్రజలతంతా ముక్తకంఠంతో రాజకీయ అగ్నిపథ్ పథకం కోసం డిమాండ్ చేయాలి. అలా తీసుకుని వచ్చేలా పోరాడాలి. అప్పుడే దేశానికి దశదిశ ఏర్పడుతుంది.

# సమగ్ర వ్యవసాయ విధానం రావాలి !

## పంటల బీమాపై రైతుల్లో చైతన్యం కల్పించాలి

**న్యూఢిల్లీ :** దేశంలో వర్షాభావ పరిస్థితులు రైతాంగాన్ని కుంగదీస్తున్నాయి. నైరుతి వచ్చినా వర్షం చుక్కలేదు. ఎండల తీవ్రతతో పంటలు వేయలేని దుస్థితి నెలకొంది. ప్రాజెక్టుల కింద అక్కడక్కడా పంటలు వేసుకున్నా దేశంలోని చాలా ప్రాంతాల్లో ఇంకా సాగుబడి సాగడం లేదు. ఏరువాక ప్రారంభం నాటికి వర్షాలు పడాలి. కానీ ఏరువాక పున్నమి వచ్చినా ఇంకా వర్షాభావం కొనసాగుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అన్నదాతలు ఆకాశంకేసి చూస్తున్నారు. దీనికితోడు సమగ్ర పంటల విధానంపై ఏ ప్రభుత్వం కూడా చర్చించడం లేదు. రైతులు ప్రభుత్వం వైపు ఎదురుచూడకుండా పంటల విధానాలను ప్రవేశ పెట్టాల్సిన పాలకులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నారు. ఈ ఏడాది సాధారణ వర్షపాతం ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించడంతో పరిస్థితి అనుభవిస్తే కానీ తెలియని పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఏ పంట సాగు విస్తీర్ణం ఎలా ఉంటుందన్నది స్పష్టం కానుంది. ప్రధాన మంత్రి పంటల బీమా పథకం కింద వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటలకు వాతావరణ ఆధారిత బీమా పథకంలో భాగంగా మామిడి పంటలకు బీమా వర్తిస్తుంది. మోడీ కావచ్చు..రాష్ట్రాల్లో ముఖ్య మంత్రులు కావాచ్చు...వ్యవసాయ విధానం ప్రకటించడం లేదు. ఏటా పంటల బీమా పథకాలపై రైతులకు అవగాహన కల్పించడంలో వారిని ప్రీమియం చెల్లించేలా ప్రోత్సహించడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వారికి పరిహారం అందడం లేదు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఇదే పరిస్తితి ఉంది. రైతులను చైతన్యం చేయించి వారితో నామమాత్రంగా బీమా సొమ్ము చెల్లించేలా చేయించడంలో అధికారులు విఫలం అవుతున్నారు. ప్రధానంగా బీమా పథకాల వల్ల కలిగే లబ్ధిపై వారికి సమాచారం ఉండడం లేదు. అలాగే ఏ పంటకు ఎంత చెల్లించాలన్న సమాచారం కూడా రైతులకు చేరడం లేదు. అలాగే పథకాల అమలుపై రైతుల్లో చైతన్యం కానరావడం లేదు. వడగళ్లు,విలయం సంభవించినప్పుడు ప్రభుత్వాలపై ఆధారపడి పరిహారం అందక లబోదిబోమంటున్నారు. దీనిని తప్పించేందుకు ఫసల్ బీమా వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి. రైతులను చైతన్యం చేయకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో బీమాకు నోచుకోవడం లేదని తెలుస్తోంది. గతంలో కనీసం ఇందులో పదిశాతం మంది కూడ బీమా ప్రయోజనాలు పొందలేకపోయారు. వేల మంది రైతులు బీమా ప్రీమియం చెల్లించలేదని సమాచారం. క్షేత్ర స్థాయిలో అధికారులు తగిన రీతిలో రైతులకు బీమా సమాచారాన్ని చేరవేయక పోవడం తోనే బీమాకు దూరమవుతు న్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకంలో ఖరీఫ్, యాసంగి పంటల బీమా ప్రీమియం ధరలు ఖరారయ్యాయి. సీజన్‌కు సంబంధించి బీమా పథకంలో వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటలతో పాటు మామిడి తోటలను చేర్చారు. అతివృష్టి, అనావృష్టి, వడగండ్లు, ప్రకృతి విపత్తులతో పంటలు దెబ్బతింటే రైతులను ఆదుకోవడంలో బీమా పథకం ప్రధానపాత్ర పోషిస్తోంది. పత్తికి వాతావరణ ఆధారిత బీమా, సోయాబీన్‌కు గ్రామం యూనిట్, జొన్న, కంది, పెసర, మినుము తదితర పంటలకు మండలం యూనిట్‌గా పంట బీమా అమలు చేయనున్నారు. అత్యధికంగా వరి, మొక్కజొన్న , పత్తి, పెసర, మినుము సాగయ్యే అవకాశాలున్నాయని చెబుతున్నారు. పంట రుణం తీసుకునే రైతులు, రుణం అవసరం లేని రైతులు ఈ బీమా పథకాలను వినియోగించుకోవచ్చు.



అయితే పంట రుణాలను పొందాలనుకున్న రైతులకు సంబంధించి రుణం అందజేసే సమయంలోనే ప్రీమియాన్ని తీసుకుని మిగతా మొత్తాన్ని సదరు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. రుణాలు పొందని రైతులు నేరుగా బ్యాంకులు, మీసేవ కేంద్రాల ద్వారా బీమా ఏజెన్సీ ప్రతినిధులకు బీమా బీమా ప్రీమియం చెల్లించవచ్చు. పంట నష్టం జరిగితే పరిహారం రావాలంటే నిర్ణీత గడువులో బీమా చెల్లించాలి. ఈ విషయంలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి ప్రతి రైతు ప్రీమియం చెల్లించేలా కృషి చేయాలి. ప్రధాన మంత్రి పంటల బీమా పథకానికి సంబంధించి ఎలాంటి సందేహాలున్నా ఏఈవోలు, ఏవోలను సంప్రదించేలా క్షేత్రస్థాయిలో రైతులకు తెలియ చేయాలి. పంట రుణాలు తీసుకోని రైతులు నేరుగా ప్రీమియం చెల్లించుకునే వెసులుబాటు ఉంది. మీ సేవా కేంద్రాలు, బ్యాంకులు తదితర వాటి ద్వారా చెల్లించవచ్చు. ఇవన్నీ గ్రామస్థాయిలో ప్రచారం జరగాలి. అప్పుడే పంటలకు తగిన భరోసా దక్కుతుంది. మిర్చి, పత్తి, శనగ తదితర రైతులు నష్టం సంభవించినప్పుడు ఏ విధంగా పరిహారం పొంద వచ్చో గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు చేయాలి. విదేశీ పారిశ్రామికవేత్తలను కాళ్లావేళ్లాపడుతూ వారి ప్రాపకం కోసం పాకులాడే రోజులు పోయేలా రైతులు స్వయం సమృద్ధి సాధించాలి. అందుకు మనకున్న వనరులతో ముందుకు సాగాలి. మనదేశం వ్యవసాయిక దేశం. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని రావడం, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించడం వల్ల ఒక్కో రైతు కనీసం వంద మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించవచ్చు. దీంతో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరగడంతో పాటు, ఎగుమతులకు అవకాశాలు పెరుగతాయి. విదేశీ మారకనిల్వలను సాధించవచ్చు. ఈ సూత్రాన్ని గతంలో ఉన్న ఏ ప్రభుత్వం పాటించడం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా పాటించడం లేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన మోడీ వారిని రోడ్డున పడేలా చేస్తున్నారు. కేవలం విదేశీ పెట్టుబడులే సర్వస్వం అన్న విధంగా నేతలంతా ఆయా దేశాల ముందు మోకరిల్లుతున్నాయి. కానీ ఏనాడు రైతులకు ఒక్క పైసా విదిల్చడం లేదు. గిట్టుబాటు ధరలు, పంటలకు బీమా తదితర అంశాలను పట్టించుకోవడం లేదు.

# రాష్ట్ర ప్రజలు మీ హుందాతనం చూస్తారు

## ఈ ఐదేళ్లూ..వచ్చే భిష్యత్‌కు పునాది కావాలి
## అయ్యన్నను అభినందిస్తూ ప్రసగించిన పవన్



**అమరావతి :** సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి స్పీకర్‌గా రావడం సంతోషం అని స్పీకర్ అయ్యన్న పాత్రుడిని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అభినందించారు. ఇన్ని దశాబ్దాల్లో ప్రజలు మీ వాడివేడి చూశారు. ఇన్నాళ్లూ ప్రజలు మీ వాగ్దాటి చూశారు. ఇవాల్టి నుంచి రాష్ట్ర ప్రజలు మీ హుందాతనం చూస్తారు. గత ప్రభుత్వం వ్యక్తిగత దూషణలతో రాష్ట్ర పురోభివృద్ధిని ఆపేసింది. భాష మనసులను కలపడానికే.. విడగొట్టడానికి కాదు. ఎంత జఠిల సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.ఇన్నాళ్లు మీ వాడి వేడితో కూడిన మాటలు విన్నాం.. ఇక మీ నుండి అలాంటి మాటలు లేకపోయినా బాధ్యతతో మార్గం చూపించే మాటలు వింటాం. 2047 నాటికి ఏపీ ఉన్నతంగా వుండాలి అంటే ఇప్పుడే దానికి పునాది వెయ్యాలి. విభేదించడం, వాదించడం చర్చకు మూల సిద్ధాంతాలు. అంతేగాని, దూషణలు, కొట్లాటలు కాదు. పొట్టి శ్రీరాములు చావుకు దగ్గర అవుతూ చేసిన ఒక్కో రోజు దీక్ష ఒకటిన్నర ఏళ్లకు సమానం. మహానుభావుడు, బ్రతికినప్పుడే కాదు చనిపోయి నప్పుడు కూడా అయన గుర్తుండాలి. ఈ విలువైన ఐదేళ్లు రాబోయే తరాలకు దిశా నిర్దేశం చేసేలా వుండాలి. పశువు, పక్షి, చెట్టు అన్నీ కూడా బావుండాలి అని కోరుకుంటూన్నాను.' అని పవన్ ఆకాంక్షించారు. డిప్యూటీ సీఎం, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తొలిసారిగా అసెంబ్లీలో మాట్లాడారు. స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడు ఎన్నికైన వేళ పవన్ మాట్లాడారు. రిషికొండను గుండు కొట్టినట్టు ప్రత్యర్థులను విమర్శలతో గుండు కొట్టే సత్తా అయ్యన్నకు ఉంది. ఇకపై ప్రత్యర్థులను విమర్శించే అవకాశం ఆయనకు ఉండదు. కానీ అలా విమర్శలు చేసే వారిని వారించే బాధ్యత ఆయనకు ఉందన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి స్పీకర్‌గా రావడం సంతోషంగా ఉందన్నారు పవన్ కల్యాణ్. ఓటమిని ధైర్యంగా స్వీకరించే దమ్ము వైసీపీకి లేదన్నారు. అందుకే సభ నుంచి పారిపోయారని ఎద్దేవా చేశారు. ఇన్ని దశాబ్దాల్లో ప్రజల అయ్యన్న పాత్రుడిలో వాడీవేడి చూశారు ఇన్నాళ్లూ ఘాటైన వాగ్దాటి చూశారని అన్నారు. నేటి నుంచి రాష్ట్ర ప్రజలు మీ హుందాతనం చూస్తారని అయ్యన్నను ఉద్దేశించి కామెంట్ చేశారు. గత ప్రభుత్వంలో వ్యక్తిగత దూషణలు చాలా ఇబ్బంది పెట్టాయని పవన్ తెలిపారు. భాష మనసులను కలపడానికి ఉండాలే తప్ప విడగొట్టడానికి కాదని అభిప్రాయపడ్డారు. భాష విద్వేషం రేపడానికి కాదని గుర్తు చేశారు. సమస్యలు పరిష్కరించడానికి అని అన్నారు. ఎంత జఠిల సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని వివరించారు. గత ప్రభుత్వం వ్యక్తిగత దూషణలతో రాష్ట్ర పురోభివృద్ధిని ఆపేసిందని అన్నారు పవన్. ఇకపై సభలో వేసే ప్రతి అడుగు భవిష్యత్తు తరతరాలకు ఆదర్శంగా నిలవాలని అందుకే స్పీకర్ కీలక పాత్ర పోషించాలని అభిప్రాయపడ్డారు.




## బీహార్‌లో కూలిన వంతెన
## తప్పిన ప్రమాదం

**పట్నా:** కొన్నేళ్లుగా వాడుకలో ఉన్న ఓ వంతెన ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటన బిహార్‌లో శనివారం చోటుచేసుకుంది. అయితే, ఇందులో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ వారంలో ఇది రెండో ఘటన కావడం గమనార్హం. బిహార్‌లోని సివాన్ జిల్లాలోని గండక్ కాలువపై ఉన్న వంతెన మహారాజ్‌గంజ్ జిల్లాలోని పటేధి బజార్ మార్కెట్‌ను, దర్భంగాలోని రామ్‌గఢ్ పంచాయతీతో కలుపుతోంది. ఈ వంతెనపై నుంచి ప్రతిరోజూ వందల మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కాగా శనివారం ఉదయం ఇది భారీ శబ్దంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ వంతెన దాదాపు 40 సంవత్సరాల క్రితం నిర్మించిందని, దీని నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్లే కూలిపోయిందని, అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. దీంతో స్థానికులు పొరుగు మాలకు వెళ్లడానికి చాలా దూరం ప్రయాణించాల్సి వస్తుందని వాపోయారు. బిహార్‌లోని అరారియా జిల్లాలో బక్రా నదిపై రూ.కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన ఓ వంతెన ప్రారంభానికి ముందే కుప్పకూలింది. వారం రోజుల వ్యవధిలోనే రాష్ట్రంలో రెండు వంతెనలు కూలిపోవడంపై ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

(ఆధ్యాత్మిక చింతన )

# ఈ జీవితం అశాశ్వతం!

విత్తనం చెట్టును కంటుంది. దాన్ని గూడులా భావిస్తుంది. తరవాత అదే చెట్టు పండ్లలోకి వెళ్ళి తలదాచుకుంటుంది. ఎండిన ఆకులు రాలిపోతుంటాయి. కొత్త చిగుళ్లు పుట్టుకొస్తుంటాయి. ఒక రోజు అంతెత్తు వృక్షమూ కుప్పకూలిపోతుంది. అంతకన్న ముందే విత్తనం చెట్టు పండ్ల లోంచి బయటపడుతుంది. మరోచోట ఇంకో చెట్టుగా జన్మ ఎత్తుతుంది. మనిషి జీవితమూ అంతే. సూక్ష్మాతి సూక్ష్మ చైతన్య విత్తనం మనిషి రూపంలో గూడు అల్లుకుంటుంది. ఆ దేహంలోంచి రోజూ కొన్ని కణాలు చనిపోతుంటాయి. కొత్త కణాలు వస్తుంటాయి. ఆయుష్షు నిండాక ఒకనాడు ఆ మనిషి ఊపిరి తీసుకోవడం ఆగిపోతుంది.మనిషి శరీరంలో మరణించిన కణాలు` గోళ్లు, వెంట్రుకల రూపంలో వెళ్లిపోతుంటాయి. వాటిని కత్తితో కోసినప్పుడు నొప్పి అనిపించకపోవడానికి కారణం` అవి నిర్జీవాలు. ఇలా చిన్న చిన్న విషయాలు తెలిసినప్పుడు మనసు సంతోషంతో నిండిపోతుంది. శిఖరాగ్ర భాగాన నిలిచిన అంతిమ సత్యం పట్ల అవగాహన కలిగినప్పుడు మనసు స్వేచ్ఛ పొందుతుంది. అన్ని రకాల భయాలతో పాటు మరణ భయానికీ స్వస్తి పలుకుతుంది. అందుకే బుద్బుద ప్రాయమైనా జీవితాన్ని పదిలంగా కాపాడుకోవాలి. పదుగరికి ఉపయోగ పడేలా ఉండాలి. ఈ జీవితం అశాశ్వతమని తెలుసుకోవాలి. అప్పుడే ఉన్నంతలో ఆనందంగా గడిపేందుకు అవకాశం ఉంటుంది.



# కూరగాయల ధరలు పైపైకి

## అమాంతంగా పెరిగిన టమాటా ధరలు
## తగ్గిన దిగుబడులతో ధరలకు రెక్కలు

**విజయవాడ:** వర్షాభావంతో మార్కెట్లలో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. పంటల దిగుబడి తగ్గడంతో మార్కెట్‌లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి..వర్షాలు పడకపోవడంతో కొత్త పంటలకు ఇంకా సమయం ఉంది. రూ.100కు రెండు, మూడు కూరగాయలు కూడా రావడం లేదు. వ్యాపారులను అడిగితే పంట తగ్గిపోయిందని చెబుతున్నారు. ఒక పక్క ఎండ సెగ..మరో పక్క కూరగాయల ధరల మంట చూసి నగరవాసులు ఉసూరుమనాల్సి వస్తోంది.. ఎండల తీవ్రత కూరగాయల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపింది. కూరగాయలు పండిరచే రైతులకు నీరందక వందలాది ఎకరాల్లో పంట ఎండిపోయి దిగుబడి తగ్గిపోయింది. ఫలితంగా కూరగాయల ధరలు పెరిగిపోయాయి. ప్రజలు నిత్యం వినియోగించే టమాటా చుక్కలు చూపిస్తోంది. ఇప్పటికే మళ్లీ 50 నుంచి 75 రూపాయలకు చివరకు వంద కిలో పెరిగింది. నిత్యం వాడే ఉల్లి ధరలు మళ్లీ 35పైనే పలుకుతున్నాయి. ఎండాకాలంలో పంటల విస్తీర్ణం పరిమితమైంది. దిగుబడి కూడా సగానికి తగ్గి ఉత్పత్తి పడిపోయింది. దీంతో నగరానికి రావాల్సిన కూరగాయల దిగుబడి కూడా గణనీయంగా తగ్గిందని అంటున్నారు. వేసవి ప్రభావం తీవ్రంగా ఉండటంతో భూమిలోని తేమ గంటల వ్యవధిలో ఆవిరవడంతో పంటలకు నీరు అందని పరిస్థితి ఉంది. భూగర్భ జలాలు వేగంగా అడుగంటి పోవడంతో బోర్లు ఉన్నా పనిచేయడం లేదు. ఎండ తీవ్రతకు,వడ గాలులకు వచ్చిన పూత కూడా రాలిపోవడంతో కాయలుకాయడం లేదని అంటున్నారు. టమోటా క్రేటు (30కిలోలు) ధర గతంలో రూ. 200 నుంచి రూ.300 ఉండగా ఇప్పుడు రూ.1200 పలుకుతోంది. కాకర,బెండ,బీర, ధరలు పావుకు 30కి తక్కువగా లేవు. బీన్స్ వందకు పావు అమ్ముతున్నారు. అన్ని కూరగాయల ధరలు దాదాపు ఇదే తీరులో పెరిగాయి. టమోటా, బీర, గోరు చిక్కుడు సాగు చేసిన రైతులు అప్పు చేసి పెట్టుబడి పెట్టారు. తీరా ఇప్పుడిప్పుడే కాపు మొదలైందనుకున్న దశలో ఎండలకు ఉన్న పంట కాస్తా చేతికందకుండా పోతోంది. ఎండ తీవ్రత కారణంగా పంట ఎండిపోయిది. పెట్టుబడి కూడా చేతికి వస్తుందన్న నమ్మకం లేదని కూరగాయల రైతులు వాపోతున్నారు. ఎండల తీవ్రత ఇదే స్థాయిలో ఉండి, వర్షాలు పడకపోతే భూగర్భ జలాలు మరింత తగ్గిపోయి పంటలు ఎండిపోతాయి. ఇప్పటికే 80 శాతం కూరగాయల పంటలు ఎండిపోయే దశలో ఉన్నాయి. దిగుబడి ఇంకా పడిపోయి మార్కెట్‌కు కూరగాయలు రావడం కష్టమయ్యే పరిస్థితులు నెలకొని ఉన్నాయని నగర మార్కెట్లకు సరఫరా చేస్తున్న వ్యాపారులు అంటున్నారు.

## విద్యావలంటీర్లను నియమించండి

- పెండింగ్ కరువు భత్యం వెంటనే ప్రకటించాలి
- ఉపాధ్యాయ జేపీసీ నాయకులు బాకారం చంద్రశేఖర్ అనిల్ కుమార్ గౌరారం గోపాల్



**కోడంగల్ జూన్ 22నినాదం న్యూస్:**
తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే ప్రకటించాలని ఉపాధ్యాయ జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. బొంరాస్ పేట్ మండలం లోని మండల విద్యావనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ జేఏసీ సమావేశంలో వారు మాట్లాడుతూ జూన్ 12వ తారీకు నుండి పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను త్వరితగతిన నియమించాలని, పాఠశాలల పారిశుద్ధ్య నిర్వహణకు సర్వీస్ పర్సన్స్ ను వెంటనే నియమించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సప్లమెంటరీ బిల్స్ సరెండర్ లీవ్స్, మెడికల్ బిల్స్, జిపిఎఫ్ రుణాలు ,పార్ట్ ఫైనల్స్ బిల్లులు ఆర్థిక శాఖ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ జేఏసీ నాయకులు గౌరారం గోపాల్,బాకారం చంద్రశేఖర్, అనిల్ కుమార్, కాశీపతి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..



**మెదక్ ప్రతినిధి జూన్ 22 నినాదం న్యూస్:**
రెవిన్యూ అధికారులు సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు చేగుంట తాసిల్దార్ పై క్రమశిక్షణ చర్యలు క్షేత్రస్థాయిలో తాసిల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చేగుంట,చిన్న శంకరంపేట తాసిల్దార్ కార్యాలయాలను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుఆకస్మికంగా పరిశీలించారు. చేగుంట తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్,డి.టి విధులకు హాజరు కాలేదని సిబ్బంది ద్వారా తెలుసుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగారెవిన్యూ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేస్తూ సమయపాలన,విధుల యందు క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. చిన్న శంకరంపేట తాసిల్దార్ కార్యాలయం పరిశీలించగా అధికారులు సిబ్బంది అందరూ విధులు క్రమశిక్షణగా నిర్వహించడంతో వారిని అభినందించారు. తాసిల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు సేవలు అందించాలని చెప్పారు.

## అమ్మాయి చిట్టి చదువు కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**మహేశ్వరం, జూన్ 22 (నినాదం న్యూస్):**
రంగారెడ్డి జిల్లా మండలం తలకొండపల్లి పాతకుంట తండా గ్రామం కి చెందిన చిట్టీ అనే అమ్మాయి తండ్రి తల్లి చనిపోవడంతో అమ్మాయి చదువుల కోసం తల్లికి ఆర్థిక ఇబ్బందులతో సతమత అవుతున్న ఐదవ తరగతి వరకు తన తాత దగ్గర ఉండి చదువుకున్నది తాతయ్యకు వయసు పైబడడంతో భారంగా మారిన చిట్టి చదువు కోసం స్వయంగా తాతయ్య తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ దగ్గరికి వచ్చి చిట్టి నా మనవరాలు నాయన చదువుకు ఇబ్బంది అవుతుంది అని చెప్పడంతో పాటు స్పందించి తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అమ్మాయి చిట్టిని ప్రజ్ఞ స్కూలు యజమాన్యంతో మాట్లాడి తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అమ్మాయి చిట్టిని 6 తరగతిలో అడ్మిట్ చేసారు. అమ్మాయి చిట్టికి మంచిగా చదువుకోవాలని విద్యార్థులతో పాటు తాతయ్యని కూడా మంచిగా చూసుకోవాలని అమ్మాయికి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అధిక సంఖ్యలో సత్యనారాయణ వ్రతమును ఆచరించిన భక్తులు


**మల్కాజిగిరి, జూన్ 22(నినాదం న్యూస్):**



ఆనంద్‌బాగ్ లోని ఆర్ యు బి వద్దనున్న సాయిబాబా ఆలయము వద్ద శనివారం క్రోధి నామ సంవత్సర జ్యేష్ఠ మాసం పూర్ణిమ సందర్భంగా శ్రీ సత్యనారాయణ వ్రతం, అన్న ప్రసాద వితరణ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి సత్య పండిట్ మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని భక్తి శ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ వ్రతంను ఆచరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ట్రస్ట్ ఆనంద్ బాగ్ కమిటీ సభ్యులు చైర్మన్ సుభాష్, ఉప ప్రధాన అధ్యక్షులు మనోహర్, కార్యదర్శి సమ్మా రావు, ట్రెజరీ రామకృష్ణ, ఆర్ఎస్ మూర్తి, మల్లికార్జున్, కమిటీ సభ్యులు నాగమురళి, భక్తులు పాల్గొన్నారు.

## ఔత్సాహకుల కోసం బ్యాంకు లోన్ మేళా

**మల్కాజిగిరి, జూన్ 22(నినాదం న్యూస్):**



Application
Aadhar
Pan
Gas/elec bill local ovd verification
Udyam registration
Current trade license not unit registration
Current rental agreement
Lessor kyc
Itr1 for limit > 2 L
Itr2
Gst if sales> 20L
Applicant Self attestation, officer verification
CIBIL (reject at branch if settled/written off found)

వ్యాపారం ద్వారా ఉపాధి కల్పించడం కోసం మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ అద్వర్యం లో స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా వారు బుధవారం మల్కాజిగిరి చౌరస్తా లోని ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ లో (ఇందిరా మహిళా భవన్ ) లో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు లోన్ మేళా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వ్యాపారం కోసం రుణాలు పొందాలనుకే యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

### ప్రజలకు ప్రమాదకరంగా మారిన డంపింగ్ యార్డ్ ను

# పరిశీలించిన కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్

**అల్వాల్, జూన్ 22( నినాదం న్యూస్):**
ఎన్నో ఏండ్లుగా పేద ప్రజలకి సౌకర్యవంతంగా ఉన్న ఫంక్షన్ హాల్ ని గత పాలకుల నిర్లక్ష్యం వలన డంపింగ్ యార్డ్ గా మార్చే దుస్థితి వచ్చిందని కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. శనివారం తిరుమలగిరిలోని మహాత్మా గాంధీ కమ్యూనిటీ హాల్ లో ఉన్న డంపింగ్ యార్డ్ ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు అందరికీ అందుబాటులో ఉండే కమ్యూనిటీ హాల్ ప్రజలకు శుభకార్యాలు జరుపుకునేందుకు వీలుగా ఉండేదని తెలిపారు గత పాలకుల నిర్లక్ష్యం వలన కమ్యూనిటీ హాల్ ని డంపింగ్ యార్డ్ గా మార్చడం చాలా బాధాకరమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తిరిగి పేద ప్రజలందరికీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ గా తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడం హామీ ఇచ్చారు. సంబంధిత బోర్డు



అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా డంపింగ్ యార్డ్ ను ఇక్కడి నుంచి తరలించి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ డంపింగ్ యార్డ్ ఉండడం వల్ల చుట్టుపక్కల ఉన్న బస్తీ మరియు కాలనీవాసులకి ఇబ్బందికరంగా మారిందని అనారోగ్యాలకి గురి కావడం చాలా సందర్భాలు ఉన్నాయి ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పూర్తిగా పరిశీలించి అందుకు ప్రత్యేకంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి వార్డు ప్రజలకి సౌకర్యవంతమైన అందరికీ అందుబాటులో ఉండే మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ని తీసుకొస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ,మేరీ,సరితామురళి, మైకెల్,అబ్రహం, ఆంటోనీ, భవాని,సామ్సన్,రాకేష్,బలవంత్ రెడ్డి మరియు తదిరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**కారేపల్లి, జూన్ 22 (నినాదం న్యూస్):**
ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ భారంగా ఉన్న పలు బాధిత కుటుంబాలకు అండగా ఉంటూ,తనకు తోచిన సాయం చేస్తున్నా బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే గౌసుద్దీన్. కారేపల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మగడ్డ కాలనీకి చెందిన దుండి నారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి దశదినకర్మల్లో భాగంగా శనివారం అరకింట బియ్యంతో పాటు మూడు వేల రూపాయల నగదును బాధిత కుటుంబానికి అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. దుండి నారాయణ చిత్రపటానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎండి కలియుల్లాఖాన్,పేర్ని వెంకటేశ్వర్లు,తురక రవి, దుండి సీతరాములు,దుండి కోటయ్య,దుండి నాగేశ్వరావు,తెలంగాణ ఉద్యమకారుడు సోమందుల నాగరాజు,హమాలి సంఘం నాయకులు



తురక రాంబాబు,జూపల్లి వెంకన్న,గోపి,రామారావు,విజయ్, కొడుదల కృష్ణ,సద్దాం హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు..

## పది రోజులలో ప్రతి రోడ్డులో ప్రత్యేక ప్రణాళికతో చెత్తను సేకరించాలి

**మల్కాజిగిరి, జూన్ 22(నినాదం న్యూస్):**
గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని చెత్త సేకరణ, నిర్వహణ లో ఆదర్శనంగా తీర్చి దిద్దాలన్న లక్ష్యం తో మల్కాజిగిరి డివిజన్ ను నమూనా గా తీసుకొని పది రోజుల కార్యాచరణను తయారు చెయ్యడం జరిగిందని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. శనివారం మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో డివిజన్ కు సంబందించిన పూర్తి సమాచారంతో, శానిటైజేషన్ అడిషనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి, డి.ఈ మాధవి, సూపెర్వైసోర్స్ శ్రీనివాస్, నాగరాజ్, అధికారులతో సికింద్రాబాద్ జోనల్ ఆఫీస్ లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న పది రోజులలో ప్రతి రోడ్డు లో ప్రత్యేక ప్రణాళిక తో చెత్తను సేకరించాలని, అదనపు సిబ్బంది పెట్టాలని, చెత్త కుప్పలని(జి.వి.పి) లేకుండా చెయ్యడం కోసం ప్రజలతో అవగాహనా కార్యక్రమం, ఉదయం, సాయంత్రం రెండు




పూటలా చెత్త సేకరణ, తదితర ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించడం జరిగిందన్నారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిని కలిసిన గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు

**కాప్రా, జూన్ 22(నినాదం న్యూస్):**
చర్లపల్లి డివిజన్ కి చెందిన గీతా పారిశ్రామికులు సైనిక్ పురి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ని చర్లపల్లి డివిజన్ కి చెందిన గీత పారిశ్రామిక సభ్యులు మర్యాదపూర్వకముగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రంను అందజేశారు. గీతా పారిశ్రామికుల సమస్యలు -సర్వే నెంబర్ 278లో గతం లో 5 ఎకరాల భూమిని వారికి కేటాయించారు. అందులో ఈత చెట్లు పెంచుకున్నామని, కాని ఈ భూమి మధ్యలో వాకింగ్ ట్రాక్, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మించారని,వాటివలన అ చెట్లు మొత్తం పాడైపోయాయని,ఎమ్మెల్యే కి వారి మనవి ఏమనగా గీతా పారిశ్రామికులకు దానికీ బదులుగా వేరేచోట 5 ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లడుతూ సమస్యపై సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి మీ సమస్యను తప్పక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, అధ్యక్షులు కాసుల అనంద్ గౌడ్, ఆర్ రామ చంద్ర



గౌడ్, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు రాగిరు నరసింహ గౌడ్, అనంద్ రాజ్ గౌడ్, అంజయ్య గౌడ్, నాదం గౌడ్, రాములు గౌడ్, అశోక్ గౌడ్, శశికాంత్ గౌడ్, శ్రవణ్ కుమార్ గౌడ్, చెన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాగితాలకే పరిమితమైన గిరిజనాభివృద్ధి

**కారేపల్లి, జూన్ 19 (నినాదం న్యూస్):**
కారేపల్లి: గిరిజన అభివృద్ధి కాగితలపై పరిమితమైంది. తప్ప క్షేత్రస్థాయిలో కనిపించటం లేదని, తెలంగాణ గిరిజన సంఘం కారేపల్లి మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కారేపల్లి మండలం చీమలపాడులో గిరిజన సంఘ సమావేశంలో అజ్మీర రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అజ్మీర శోభన్ నాయక్ మాట్లాడుతూ ఖమ్మంలో ఐటీడీఏ మాటలకే తప్ప అచరణ నోచుకోలేదన్నారు. గిరిజన విద్య ప్రాముఖ్యత ఎంతో ఉన్నా ఏజన్సీలో విద్యాలయాల పరిస్థితి దయానీయంగా ఉందన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏండ్ల తరబడి ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నా పట్టింపు లేకుండా పోయిందన్నారు. ఆశ్రమ పాఠశాలలో వసతుల పట్ల వివక్షత కనిపిస్తుందని దీంతో విద్యార్థులు పాఠశాలలకు దూరం అవుతున్నారన్నారు. పోడులో పంటలను రక్షించుకోవటానికి కావల్సిన బోర్లు, విద్యుత్ సౌకర్యం వంటి ఏర్పాట్లు ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజనులు తమ హక్కులు, చట్టాలు, నేటి రాజకీయ పరిస్థితులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంత్కెనా ఉందన్నారు. దీనిలో భాగంగా గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 20,21వ



తేదిలలో వైరాలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి గిరిజన సంఘం రాష్ట్ర నేతలు రమావత్ శ్రీరాంనాయక్, భూక్యా వీరభద్రం, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ హాజరుకానున్నారన్నారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాలోత్ శ్రీను, అజ్మీర శ్రీను ,చందర్, రమేష్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డు గుర్తింపు కార్డులు మార్పు కోసం.. కొనసాగుతున్న దందా...?

- అధికారిక అనుమతులు లేవు అంటున్న జిల్లా అధికారులు...?
- ఆధార్ కార్డు ఆంధ్ర ప్రదేశ్ నుంచి తెలంగాణ మారిస్తే.. రెండు వందలు పైగా వసూళ్లు

**పాలేరు జూన్ 22(నినాదం న్యూస్):**
పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామంలో అక్రమ దందాకు పాల్పడుతున్న వైనం ఆలస్యంగా వెలుగు చూసింది. ఆంధ్రప్రదేశ్ అని ఉన్న ఆధార్ కార్డులు తెలంగాణఅని మారుస్తామని కోదాడకు చెందిన ఓ సంస్థ నిర్వాహకులు బహిరంగంగా కౌంటర్ ఏర్పాటు చేసి బాధితులైన ప్రజల నుండి కార్డులు మార్పిడి కోసం అక్షరాల 200 పైగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వనప్పటికీ ఆంధ్రప్రదేశ్ అని ఆధార్ కార్డులు నమోదయి ఉన్నాయని ఆర్టీసీ ప్రయాణం కూడా ఇబ్బంది అవుతుందని ప్రచారం నిర్వహిస్తూ ఆన్లైన్లో బ్యాంకు లింకేజీల తో పాటు కార్డు మార్పిడికి డబ్బులు వసూలు చేస్తున్నట్లు బాధితులు అంటున్నారు. ఈ విషయంపై జిల్లా అధికారిని వివరణ కోరగా సర్వ శిక్ష అభియాన్ కింద పేరు ఉంటే మాత్రం 100 రూపాయలు వసూలు చేస్తున్నట్లు అది విద్యార్థుల నుండి అని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆధార్ కార్డు మార్పిడి గురించి ప్రశ్నించగా అటువంటిదేమీ లేదని ఏమైనా ఏజెన్సీలు అలా చేస్తున్నాయేమో అని అనుమానం వ్యక్తం చేశారు. పైగా సంబంధితజిల్లా అధికారులను వివరణ తీసుకోవాలనిఆయన సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలలో ఆధార్ తప్పనిసరి చేయటం వలన వివిధ ఆన్లైన్ సంస్థలు అక్రమ సంపాదనకు బాటలుగా ఎంచుకున్నాయనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామంలో ఆధార్ కార్డులు మార్పిడి చేస్తామంటూ బాధితుల నుండి డబ్బులు వసూలు చేసిన తాత్కాలికంగా బ్రేక్ పడినప్పటికీ మళ్లీ కోదాడకు చెందిన ఓ ఏజెన్సీ కార్డులు మార్పిడి కోసం డబ్బులు వసూలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

## ఆమనగల్లు సర్కిల్‌లో ఎక్సైజ్ దాడులు

**-నలుగురిపై కేసులు,ముగ్గురి అరెస్ట్**



**మహేశ్వరం, జూన్ 22 (నినాదం న్యూస్):**
ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో శనివారం అధికారులు, సిబ్బంది నాలుగు టీంలుగా ఏర్పడి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా తలకొండపల్లి మండల పరిధిలోని తుమ్మలకుంట తండా హర్యానాయక్ తాండ లక్ష్మీ తండా చీకునుంతల చుక్కాపూర్, కడ్తాల్ మండలంలోని సాలర్ పూర్ గ్రామాలలో నాటు సారా కేంద్రాలపై దాడులు నిర్వహించి ధ్వంసం చేసి నాలుగు కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఆమనగలు ఎక్సైజ్ సీఐ భద్యా చౌహాన్ .చెప్పారు. ఎవరైనా నాటుసార, బెల్లం పటిక అమ్మిన అక్రమంగా తరలించిన కఠిన చర్యలు తీసుకుంటామని, తరలించినట్లు గుర్తిస్తే 8712658742, 9000571671,నెంబర్లను సంప్రదించగలరని, సమాచారం అందజేసిన వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. దాడులలో సిఐలు సత్యనారాయణ, ఎస్సై స్వప్న, హెడ్ కానిస్టేబుల్ శంకర్, దశరథ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మ అమరేందర్‌ను పరామర్శించిన ప్రముఖులు

- మాజీ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ
- ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్
- మాజీ సీఎం కెసిఆర్ పిఆర్ఓ రమేష్ హజారేలు



**అల్వాల్, జూన్ 22 (నినాదం న్యూస్) :**
మేడ్చల్ జిల్లా టీయూడబ్ల్యూజే టి యు డబ్ల్యూ జె హెచ్ 143 అధ్యక్షుడు బొమ్మ అమరేందర్ ను పరామర్శించిన తాజా మాజీ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ వారి తో పాటు మాజీ సీఎం కెసిఆర్ పిఆర్ఓ రమేష్ హజారే తో పాటు పలువురు జర్నలిస్టు యూనియన్ నేతలు శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన కమ్యూనిస్టు ఉద్యమ నేత కీర్తి శేషులు బొమ్మ నారాయణ సతీమణి బొమ్మ లక్ష్మి గారు ఈనెల 15న అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో బొమ్మ లక్ష్మి కుమారుడు మేడ్చల్ జిల్లా టీయూడబ్ల్యూజే %ు% 143 అధ్యక్షులు బొమ్మ అమరేందర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా బొమ్మ లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ లో కీలక నేతగా వ్యవహరించిన కీర్తిశేషులు బొమ్మ నారాయణ సతీమణి లక్ష్మి మరణం కమ్యూనిస్టు లోకానికి తీరని లోటు అని వారు వ్యాఖ్యానించారు. గతంలో బడుగు బహుజన వర్గాల కోసం పాటుపడిన బొమ్మ నారాయణ ఆశయసాధనలో ఆయన కుమారుడు బొమ్మ అమరేందర్ మూడు దశాబ్దాల సీనియర్ జర్నలిస్టు గా సమమాజానికి పత్రిక ముఖంగా మీడియా ఛానల్ పరంగా సమాజానికి ఎనలేని సేవలు చేస్తున్నాడని తెలిపారు. ఇలాంటి కమ్యూనిస్టు ఉద్యమ కుటుంబానికి పెద్దల ఆశీర్వాదం ఎల్లపుడూ ఉంటుందని తెలిపారు కమ్యూనిస్టు నేతగా వారి కుటుంబం యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు . కమ్యూనిస్టు నేతగా గత ఉద్యమ మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు. బొమ్మ అమరేందర్ ఐదుగురు అన్నదమ్ములను వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసీ వారికి మనో ధైర్యాన్ని అందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సాక్షి రిపోర్టర్ వేణుగోపాల్ గౌడ్, ఈటీవీ రిపోర్టర్ అమరేందర్ గౌడ్, మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సోమన్న,జనరల్ సెక్రటరీ నాగ భూషణ చారి,బండ నరసింహ,ఆర్ నవీన్, డి ఏం కిషోర్, సీనియర్ జర్నలిస్టు బొమ్మ రవీందర్ బొమ్మ నరేందర్ బొమ్మ భాస్కర్ బొమ్మ ధర్మేందర్ బొమ్మ సత్యనారాయణ బొమ్మ మురళి బొమ్మ రాములు బొమ్మ ప్రవీణ్, గిర్ని వెంకటేష్ మచ్చ సంపత్ కుమార్, ఏవి న్యూస్ సీఈఓ బొమ్మ ప్రవల్లిక, బొమ్మ లలిత బొమ్మ మమత , బొమ్మ నవీన వారి కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి

**-అత్తరు హుస్సేన్ ని బేగం డిమాండ్**

**-విద్యాశాఖ అధికారికి రాతపూర్వకంగా ఫిర్యాదు**



**పినపాక జూన్ 22( నినాదం న్యూస్) :**
మణుగూరు మండలంలో ఎటువంటి పర్మిషన్ లేకుండా అనుమతులు లేకుండా అడ్డగోలుగా నడుపుతున్న విద్యాసంస్థ శ్రీ విజన్ కిడ్స్ కేర్ ప్లే స్కూల్ పేరుతో నడుపుతున్న స్కూల్లో వాళ్ళ అక్రమాలకు పాల్పడుతున్నట్లు మహిళా కాంగ్రెస్ సభ్యురాలు అత్తరు హుస్సేన్ ని బేగం శనివారం ఉదయం స్థానిక విద్యాశాఖ అధికారి వీరస్వామికి రాతపూర్వకంగా మెమొరండా అందించారు. ఇంగ్లీష్ మీడియం పేరుతో అనేక అక్రమాలకు పాల్పడుతూ విద్యార్థులను తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. విద్యా హక్కు చట్ట ప్రకారం అనుమతులు లేని స్కూల్లో పై చర్యలు తీసుకునే అవకాశం ఉన్న సంబంధిత శాఖ అధికారులు నిద్ర వ్యవస్థలో ఉన్నట్లు ఆమె ఒక పత్రికా ప్రకటనలో విడుదల చేశారు. అధికార పార్టీని అడ్డంపెట్టుకుని ప్రైవేట్ స్కూల్లో పేరుతో దందాలు నిర్వహించడం నేరమని ఆమె సందర్భంగా ఆరోపించారు. ఇదేమిటి అని ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం చేస్తూ మీ దిక్కున చోట చెప్పుకోండి అంటూ ఇది మా భోగినేని వరలక్ష్మి గారి విద్యాసంస్థని స్కూలు యాజమాన్యం బహిరంగంగానే ప్రకటిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఎటువంటి పదవులు లేకపోయినా కేవలం అధికార పార్టీని అడ్డం పెట్టుకొని ఇటువంటి దోపిడీకి పాల్పడటం సహించే ప్రసక్తే లేదని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆ స్కూల్ పై చర్యలు తీసుకోకపోతే విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ఆమరణ దీక్ష చేస్తున్నాడు ఆమె వెల్లడించారు.

## పది రూపాయల బిల్ల చెల్లుబాటు

- **మార్పు మన నుండే మొదలవ్వాలి**
- **సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి**





**కారేపల్లి, జూన్ 22 (నినాదం న్యూస్):**
పది రూపాయల బిళ్ళకు రెక్కలొచ్చాయి.పది రూపాయల బిళ్ళకు చలామణి చేసుకునే విధానాన్ని కారేపల్లి మండల సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ..
మార్కెట్లో పది రూపాయల నోట్లు దొరకడం లేదన్న సంగతి మన అందరికీ తెలిసిందేనన్ని, పది రూపాయల కాయిన్స్ మార్కెట్లో చెల్లుతాయని సంగతి కూడా మనకు తెలుసని అన్నారు.అందుకే మనకు ఎవరైనా పది రూపాయల కాయిన్స్ ఇస్తే మనం తీసుకోవాలని తెలిపారు.పది రూపాయల కాయిన్స్ మార్కెట్లో చలామణి అయ్యేలా ప్రజలకు అవగాహన కల్పిస్తూ మన వంతు సామాజిక బాధ్యతగా కృషి చేద్దామని కోరారు..

## 28 నుంచి ఖమ్మంలో సిపిఐ రాష్ట్ర స్థాయి సమావేశాలు

**- జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**

**ఖమ్మం జూన్ 22, ( నినాదం న్యూస్):**
భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశాలు ఈనెల 28 నుంచి 30 వరకు ఖమ్మంలో జరగనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ -సమావేశం జరుగుతుందని 29, 30 తేదీలలో కౌన్సిల్ సమావేశాలు జరుగుతాయన్నారు. ఈ సమావేశాలకు సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు అజీజ్ పాషా, చాడా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరవుతారని ప్రసాద్ తెలిపారు. గత కార్యక్రమాలను సమీక్షించుకుని ఈ -సమావేశాల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోనున్నట్లు ఆయన తెలిపారు.

## ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

**- రైతు రుణమాఫీకి క్యాబినెట్ ఆమోదంపై హర్షం**



**ఇల్లందు,జూన్22(నినాదం న్యూస్):**
రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని,గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని యంపిపి చీమల నాగరత్నమ్మ,వైస్ యంపిపి మండల రామ్ మహేష్,పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్,అన్నారు.శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..మాయమాటలు చెప్పి ప్రజలను బిఆర్ఎస్ మాదిరిగా కాంగ్రెస్ పార్టీ మోసం చేయదని తెలిపారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఎంతో నమ్మకంగా ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయరని పేర్కొన్నారు.రాష్ట్ర క్యాబినెట్ సమావేశమై రైతులకు రుణమాఫీ చేసేందుకు అంగీకారం తెలపడం సంతోషకరమన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నెరవేర్చడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న స్పందనను చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నట్టు ఆరోపించారు.కాంగ్రెస్ నాయకులు సువర్ణపాక సత్యనారాయణ, జాఫర్, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పూనెం సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణకు ఆందోళనలు

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**

**ఖమ్మం జూన్ 22, ( నినాదం న్యూస్ ):**
సింగరేణి పరిధిలోని బొగ్గు బ్లాకుల వేలాన్ని ప్రభుత్వం తక్షణం ఉప సంహరించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బొగ్గు వేలం పాటలను అడ్డుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కోరారు. ఇప్పటికే సింగరేణి సంస్థ రోజు రోజుకు కుచించుకుపోతున్నదని ఈ నేపథ్యంలో సింగరేణి పరిధిలోని బొగ్గు బ్లాకులను వేలం వేస్తే మనుగడే ప్రమాదంలో పడుతుందన్నారు. కేంద్రం ప్రైవేటు వ్యక్తులకు జాతి సంపదను కట్ట బెడుతుదని ప్రసాద్ ఆరోపించారు. గతంలో లక్షకు పైబడిన కార్మికులు కోట్లాది రూపాయల టర్నోవర్తో సిరుల తల్లిగా పేరొందిన సింగరేణి ఇప్పుడు బొగ్గు నిక్షేపాలు కరువై యాంత్రీకరణ పెరిగి కార్మికుల సంఖ్య గణనీయంగా -తగ్గిందని ఆయన తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి విషయంలో అటు బిజెపికి మద్దతునిస్తూ ఇటు -వేలం పాటలకు పోకుండా అడ్డుకుని భవితవ్యాన్ని దెబ్బతీసిందని ఆయన తెలిపారు. ఇప్పటికే కోయగూడెం ఉపరితల గనిని అరబిందో కంపెనీకి అప్పగించిందని సత్తుపల్లి ఓసిని మరో ప్రైవేటు సంస్థకు కట్టబెట్టిన బిజెపి ఇప్పుడు మరో మూడు బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని సిపిఐ తీవ్రంగా నిరసిస్తుందన్నారు. సింగరేణి పరిరక్షణ కోసం సిపిఐ నేతృత్వంలో కమ్యూనిస్టులు అనేక త్యాగాలు చేశారని, సింగరేణి పరిరక్షణకు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని సిపిఐ పిలుపు నిస్తుందన్నారు. సిపిఐ నేతృత్వంలో వేలం పాటలను ప్రైవేటు సంస్థలు బొగ్గు తీయడాన్ని -అడ్డుకుంటామని ప్రసాద్ స్పష్టం చేశారు. కార్మికులు, పార్టీ కార్యకర్తలు

# ఎంపీ వద్దిరాజుకు రాయచూరులో అపూర్వ స్వాగతం

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్ 22 ( నినాదం న్యూస్ ):**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఆయనతో పాటు కర్ణాటకలోని రాయచూరుకు విచ్చేసిన మున్నూరుకాపు ప్రముఖులకు స్థానికులు అపూర్వ స్వాగతం పలికారు.ఏరువాక పున్నమి సందర్భంగా రాయచూరు మాజీ ఎమ్మెల్యే,మున్నూరుకాపు ప్రముఖులు పాపారెడ్డి ఆధ్వర్యాన వేడుకలు జరిగాయి.ఈ ఉత్సవాలు గత 24ఏండ్లుగా ప్రతి ఏటా మూడు రోజులు ఘనంగా జరుగుతాయి.ఈ వేడుకల రెండవ రోజు శనివారం ఎంపీ రవిచంద్ర,మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్,మున్నూరుకాపు ప్రముఖులు గాలి అనిల్ కుమార్,రౌతు కనకయ్య,ఆకుల రజిత్,మరికల్ పోత సుధీర్ కుమార్,ఊసా రఘు, ప్రముఖ వాస్తుశిల్పి ముద్దు వినోద్ తదితరులు పాపారెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ ఉత్సవాలకు హాజరయ్యేందుకు తెలంగాణ నుంచి సుమారు 100 కార్లలో విచ్చేసిన మున్నూరుకాపు,పటేల్ ఎంటర్ ప్రెన్యూర్స్ నెట్ వర్క్ (పెన్,)ప్రముఖులకు రాయచూరు పట్టణ శివార్లలో అపూర్వ స్వాగతం లభించింది.ఆ తర్వాత ర్యాలీగా పట్టణంలోని రాజేంద్ర మార్కెట్ ప్రాంతానికి చేరుకున్న అతిథులకు మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డి, రాయచూరు మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు నర్సిరెడ్డిల నాయకత్వాన వందల మంది మున్నూరుకాపు సోదరులు కండువాలు కప్పి ఘన స్వాగతం పలికారు,ఆ తర్వాత ఏర్పాటు చేసిన సభలో పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు,జ్ఞాపికలు అందజేశారు.ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన



ఎడ్ల పందేల్లను ఎంపీ రవిచంద్ర,పూల రవీందర్, వీ.ప్రకాష్,గాలి అనిల్ కుమార్,రౌతు కనకయ్యలు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ.ఏరువాక పున్నమి సందర్భంగా గత 24ఏండ్లుగా ప్రతి ఏటా ఉత్సవాలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డి, రాయచూరు మున్నూరుకాపులకు హృదయపూర్వక అభినందనలు.ఈ ఉత్సవాలకు హాజరయ్యేందుకు తనతో పాటుగా తెలంగాణ మున్నూరుకాపు,పటేల్ ఎంటర్ ప్రెన్యూర్స్ నెట్ వర్క్ ప్రముఖులు 100కార్లలో రాయచూరు రావడం జరిగింది .ఈ వేడుకల్లో వేలాది మంది మున్నూరుకాపులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు .ఈ సంద ర్భంగా నిర్వహించిన ఎడ్ల పందేలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి, అందరిని ఆకట్టు కున్నాయి. మన మున్నూరు కాపులు, కాపులు, బలి జలు ప్రాంతాలు,రాష్ట్రాలకు అతీ తంగా మరింత ఐకమ త్యం తో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది .ఇదే ఉత్సాహంతో, పరస్పరం సహకరించు కుంటూ మరింత సంఘటిత మై రాజ్యాధికారాన్ని సాధిం చుకుందాం .ఈ వేడుకల్లో తెలంగాణకు చెందిన ఏఏస్పీ సురేందర్ రెడ్డి,రాయచూరు లోకసభ సభ్యులు కుమార్ నాయక్, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు రవి తదితరులు ప్రసంగిం చారు.ఎడ్ల పందేల్లకు తెలంగాణకు చెందిన ఎడ్ల జతలే ఎక్కువగా పాల్గొన్నాయి .
ఏఏస్పీ సురేందర్ రెడ్డికి చెందిన ఎడ్లు ద్వితీయ బహుమతి గెల్చుకున్నాయి.విజేతలకు ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్, మున్నూరుకాపు ప్రముఖులు రౌతు కనకయ్యలు బహుమతులు ప్రదానం చేశారు. ఉత్సాహభరిత వాతా వరణంలో ఘనంగా జరిగిన ఈ ఉత్సవాలకు వేలాది మంది మున్నూరుకాపులు, స్థానికులు హాజరయ్యారు.జై మున్నూరుకాపు జైజై మున్నూరుకాపు వర్ధిల్లాలి వర్ధిల్లాలి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి" అనే నినాదాలు సభా ప్రాంగణం,ఆ పరిసరాలలో మిన్నంటాయి.తెలంగాణ ప్రముఖులకు పాపారెడ్డి ఆతిథ్యంఏరువాక పున్నమి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖులకు మాజీ ఎమ్మెల్యే,గత 24ఏండ్లుగా ఈ వేడుకలు నిర్వహిస్తున్న మున్నూరుకాపు ముద్దు బిడ్డ పాపారెడ్డి ఆతిథ్యమిచ్చారు.ఎంపీ రవిచంద్ర,మున్నూరుకాపు ప్రముఖులు పూల రవీందర్,వీ.ప్రకాష్,గాలి అనిల్ కుమార్,రౌతు కనకయ్య, మరికల్ పోత సుధీర్ కుమార్,ఆకుల రజిత్,ఊసా రఘు, ప్రముఖ వాస్తుశిల్పి ముద్దు వినోద్ తదితరులను పాపారెడ్డి తన ఇంటికి సాదరంగా ఆహ్వానించి విందు ఏర్పాటు చేశారు.అతిథులతో కలిసి పాపారెడ్డి,ఆయన కుటుంబ సభ్యులు ఫోటోలు దిగారు.

**పెన్ ప్రముఖులతో రాయచూరులో సమావేశం...**
పటేల్ ఎంటర్ ప్రెన్యూర్స్ నెట్ వర్క్ (పెన్)రాయచూరులో నిర్వహించిన సమావేశానికి రాజ్యసభ సభ్యులు, తెలంగాణ మున్నూరుకాపు సంఘం గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర, సంఘం ప్రముఖులు పూల రవీందర్,వీ.ప్రకాష్,గాలి అనిల్ కుమార్, రౌతు కనకయ్య,ఆకుల రజిత్,మరికల్ పోత సుధీర్ కుమార్, ఊసా రఘులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాయచూరులోని వీరాంజనేయ మున్నూరుకాపు కళ్యాణ మండపంలో జరిగిన ఈ సమావేశంలో నెట్ వర్క్ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాల సమస్యలను పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్‌కు పిడియుఎస్‌యు వినతి**

**ఖమ్మం జూన్ 22, ( నినాదం న్యూస్):**
ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి వసతి గృహాలు సమస్యను పరిష్కరించి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని శిథిలావస్థలో ఉన్నటువంటి భవనాలను మరమ్మతులు చేసి పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన భవనాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా మారుమూల గ్రామాలు మండల కేంద్రాలు పట్టణాలు నుంచి వస్తున్న విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని మెనూ ప్రకారంగా భోజనాలు ఏర్పాటు చేసి నాణ్యమైన భోజనం అందించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మరియు మెస్ చార్జీలు పెంచాలని పిడిఎస్యు ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ గారికి వినతి పత్రం అందజేయడంజరిగింది..ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆరు క్రాంతి జి మస్తాన్ మాట్లాడుతూ స్థానిక ఎన్ఎస్పి క్యాంపులో ఉన్న ఎస్సీ బాలురు హాస్టల్లో చుట్టు ప్రహరీ గోడ లేక విద్యార్థులు గురవుతున్నారు అనేకమార్లు చెప్పినప్పటికిని నిర్లక్ష్యం వ్యవహరిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు చెప్పినా కూడా పట్టించుకోకుండా సరైన ఫండ్స్ విడుదల చేయకుండా పక్షపాతంగా వ్యవహరిస్తున్నారు వాన వస్తే వలవల వరద వస్తే బలబల గా దయానియా పరిస్థితి ఉన్నది కావున తక్షణమే జిల్లా అధికార యంత్రాంగం స్పందించి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని నూతన బిల్డింగ్లను ఏర్పాటు చేసి



నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ ముగ్గురు మంత్రులు ఉన్న విద్యార్థులు బతుకులు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే స్థానిక మంత్రిగారు స్పందించి జిల్లా కలెక్టర్ అన్నారు విద్య రంగా సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని యెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో %భాణాఖ% జిల్లా నాయకులు భాను మణికంఠ రామకృష్ణ సందీప్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**ఖమ్మం జూన్ 22, ( నినాదం న్యూస్ ):**
నిరుపేద మహిళా కుటుంబానికి ఖమ్మం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ సభ్యుల ఆర్థిక సహకారం అందించారు. శనివారం ఖమ్మం నగర పరిధిలోని ఖమాన్ బజార్లో నివాసం ఉంటు, వికలాంగులైన రాసి అనే మహిళ టి అనుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. ఆ నిరుపేద మహిళ వివాహానికి కావలసిన పెళ్లి ఖర్చులు నిమిత్తం రు 10000/- లు లైన్స్ క్లబ్ సభ్యులు అంద చేయడం జరిగినది.ఈ సందర్భంగా ప్రెసిడెంటు క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వికలాంగురాలైన అమ్మాయి పెళ్ళికి ఆర్థిక సహాయం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఇంకా రాబోవు రోజులలో ఇటువంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపినారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు తల్లపురెడ్డి క్రిష్ణారెడ్డి, కార్యదర్శి వేముల హనుమంతరావు, జోన్ ఛైర్మన్ డాక్టరు డి.సి.సి. రావు, పాయల నాగేశ్వరరావు మరియు లయన్ సభ్యులు కమర్తపు కిరణ్,దుర్గా నాగేశ్వరరావు, అత్తులూరి గోవర్ధన్, అబ్దుల్



అలీం మరియు కొండా, రాశి తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి ఫొటోకి పాలాభిషేకం

- **ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సందడి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**మణుగూరు జూన్ 22( నినాదం న్యూస్) :** ఎన్నికలు ఇచ్చిన హామీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతు రెండు లక్షల రుణాలు మాఫీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలు అర్పించారు శనివారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు టపాసులు స్వీట్లు పంచుకొని సందడి చేశారు. మరికొద్ది రోజుల్లో వృద్ధాప్య పెన్షన్ తెల్ల రేషన్ కార్డులు ఇచ్చేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పేర్కొన్నారు. ఆర్ గ్యారంటీలో ఏ ఒక్కటి కూడా వదలకుండా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఇందులో ఎవరు చింతించాల్సిన అవసరం ఉండదని పార్టీ కార్యకర్తలు పేర్కొన్నారు. ఆర్గారంటీలలో ఇప్పటికే కళ్యాణం లక్ష్మీ పథకం కింద ఆర్టీసీ బస్సులు ఫ్రీ సర్వీసు ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుంచి పది లక్షల పెంచడం ఇందిరమ్మ ఇల్లులు అర్హులైన వాళ్ళందరికీ పంపిణీ చేయడం జరిగిందని వారు




పేర్కొన్నారు. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వస్తున్న రేవంత్ రెడ్డికి ఈ రాష్ట్ర ప్రజలు రుణపడి ఉంటారని ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ టపాసులు బెలుస్తూ కేరింతలు కొట్టారు.

**రక్తస్రావం, తీవ్ర గాయాలతో బాధపడుతున్న**

## క్షతగాత్రుడిని తన వాహనంలో ఆసుపత్రికి తరలింపు

- **అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న బాధితుడు, నిలకడగా అతని ఆరోగ్యం**

**ముదిగొండ 22 (నినాదం న్యూస్) :**
రోడ్డు ప్రమాద బాధితుడికి నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ ఆపద్బాంధవుడిగా నిలిచారు. తన సొంత వాహనంలో ఆసుపత్రికి తీసుకెళ్లి. సకాలంలో అత్యవసర వైద్యం అందే లాగా చేశారు. ప్రస్తుతం ఆ బాధితుడి ఆరోగ్యం నిలకడగా ఉంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా వెంకటగిరి క్రాస్ రోడ్ ఇందిరమ్మ కాలనీకి చెందిన విజయ్(35) వ్యక్తిగత పనిమీద ఖమ్మం నగరానికి వెళ్లి వస్తున్నాడు. ఈ క్రమంలో అతడు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని మరో వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో విజయ్ తీవ్రంగా గాయపడ్డాడు. రక్త స్రావం కూడా తీవ్రంగా అయింది. ఆచేతనంగా రోడ్డు మీద పడి ఉన్న అతడిని. డాక్టర్ రాజశేఖర్ గౌడ్ చూసి చలించి పోయారు. అదే మార్గం మీదుగా తన వాహనంలో వస్తున్న డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మరో మాట ఆలోచించకుండా విజయ్ ని తన వాహనంలో ఎక్కించుకున్నారు.



అక్కడికక్కడ ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి అత్యవసర వైద్య విభాగంలో విజయ్ చికిత్స పొందుతున్నారు. విజయ్ తండ్రి వెంకటేశ్వర్లు భవన నిర్మాణ మేస్త్రి గా పని చేస్తున్నారు. సకాలంలో స్పందించి విజయ్ ప్రాణాన్ని కాపాడిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ను పలువురు నగరవాసులు అభినందించారు.

## సమాజ గమనాన్ని మార్చేది మార్క్సిజం : మన్నేపల్లి సుబ్బారావు



**ముదిగొండ 22 (నినాదం న్యూస్) :**
అసమానతలు లేని సమ సమాజ కోసం కుల మత రహిత సమాజం సాధన కొరకు మార్క్సిజమే ప్రత్యామ్నాయం అని సీపీఎం రాష్ట్ర నాయకులు మన్నేపల్లి సుబ్బారావు తెలిపారు. ముదిగొండలోని మచ్చా వీరయ్య భవనంలో రెండు రోజుల పాటు నిర్వహించే మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా మొదటి రోజు నిర్వహించిన వర్తమాన రాజకీయాలు అనే తరగతిని ఆయన పాల్గొని బోధిస్తూ ఫ్యూడల్ వ్యవస్థ నుండి నేటి స్వాతంత్ర పాలన వరకు ప్రజల మధ్య కుల మత వర్గాలుగా విభజించబడుతు ప్రజల మధ్య విద్వేషాలుసృష్టించబడింది నేటి పాలకులు ప్రజల ఆస్తులను ప్రైవేట్ గుత్తా పెట్టుబడి దారుల కు దారాదత్తం చేస్తుందని దేశ సంపదలో 40శాతం దేశ సంపద అదాని వద్ద పోగుచేయబడినది అన్నారు.ప్రశ్నించడమే నేరమైన ఈ సమాజంలో ప్రజలపై దాడులు పెరిగాయని దళితులు మైనార్టీల పై రాజకీయ దాడులకుసంఘ పరివార శక్తులు ప్రేరేపిస్తున్నాయని కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తలు నిబద్ధత గల కార్యకర్తలుగా తయారయి సమాజ మార్పునకు కృషి చేయలని కోరారు. సాయంత్రం ఆర్థిక విధానాలు అనే క్లాస్ ను పిట్టల రవి బోధించారు ఆ క్లాస్ లకు ప్రిన్సిపాల్ గా టీయస్ కళ్యాణ్ వ్యవహరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, ఎంపీటీసీ కోలేటి అరుణ, సీపీఎం మండల నాయకులు వేల్పుల భద్రయ్య, ఇరుకు నాగేశ్వరరావు, మందారపు వెంకయ్య, పద్మావతి, కందుల భాస్కర్ రావు, కోలేటి ఉపేందర్, మేడ నారాయణ సామినేని రామయ్య, పెంద్రకోల రాంబాబు, సీపీఎం నాయకులు బట్టు రాజు, మెట్టెల సతీష్, వేల్పుల లక్ష్మణ్, రేఖా వీరబాబు వివిధ గ్రామ శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్‌లో నూతన జాతీయ విద్యా విధానం

- **చిన్నారుల మనోభావాల కనుగుణంగా బోధించాలి**
- **సిడిపివో దయామని**



**కారేపల్లి, జూన్ 22 (నినాదం న్యూస్):**
చిన్నారులకు ప్రాథమికంగా అక్షరాలు వారి ఆలోచనలు భావాల కనుగుణంగా అంగన్వాడి టీచర్లు బోధించాలని కారేపల్లి,కామేపల్లి మండలాల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ దయామణి అన్నారు. సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల రైతు వేదికలో శనివారం అంగన్వాడీ టీచర్లకు మొదటి బ్యాచ్ మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణా తరగతులు శనివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా సిడిపిఓ దయామని మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలలో నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా సవరించిన ప్రీస్కూల్ పాఠ్యాంశాలపై అంగన్వాడీ టీచర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లల మెదడు అభివృద్ధి ప్రక్రియపై అవగాహన, పూర్వ బాల్య దశ ప్రాముఖ్యత, పిల్లల సమగ్ర అభివృద్ధిలో పూర్వ ప్రాథమిక విద్య యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రమాదేవి, సుభద్ర, పుష్ప, రోహిణి, రాధ తోపాటు వలువురు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు..

# చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్‌గా చెన్నగోని అంజయ్య గౌడ్





**చౌటుప్పల్ జూన్ 22(నినాదం న్యూస్ )** చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ గా చెన్నగోని అంజయ్య గౌడ్ ను శనివారం నియమించారు. సభ్యులుగా బోరేం నర్సిరెడ్డి, బాతరాజు సాయిలు, దూర్క కృష్ణ, సప్పిడి వెంకట్ రెడ్డి, బొడ్డు పద్మను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సింగిల్ విండో చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్ మాట్లాడుతూ.. ఒక సంవత్సరానికి రెండుసార్లు సర్వసభ్య సమావేశాలు జరగాలని దీనికి విరుద్ధంగా గత చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి నాలుగు సంవత్సరాలుగా జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించకుండా కోరం లేకుండా అధికారు లకు నిర్వహించానని తప్పుడు సంకేతాలు పంపారని అన్నారు. అనేకమార్లు వైస్ చైర్మన్ గా ఉన్న నేను డిసిఓ కు ఫిర్యాదు చేశానని రైతు లతో పాటు ప్రజాప్రతినిధులు కూడా ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన డిసిఓ ఒక ఫీల్డ్ ఆడిటర్ ను నియమించి సంపూర్ణంగా సొసైటీలో ఎంక్వైరీ చేసి మునుపు ఉన్న కమిటీని పూర్తిగా రద్దు చేయడం జరిగిందని తెలియజేశారు. రైతులు అవస్థలు పడుద్దనే ఉద్దేశంతో సొసైటీని దృష్టిలో ఉంచుకొని అధికారులు పర్సన్ ఇన్చార్జి చైర్మన్ గా నన్ను నియమించారని అన్నారు. నాతోపాటు సొసైటీకి ఐదు మంది సభ్యులను నియమించారని తెలియజేశారు. నాపై నమ్మకంతో నన్ను సొసైటీకి పర్సన్ చైర్మన్ గా నియమించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజే శారు. సొసైటీని అభివృద్ధి పరచడంతో పాటు రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తారని అన్నారు.

చెన్నగోని అంజయ్య గౌడ్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన చెన్నగోని అంజయ్య గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. నువ్వు ముందు చెన్నగొని అంజయ్య గౌడ్ ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, కౌన్సిలర్లు కొయ్యడ సైదులు, వరమ్మ వెంకటయ్య, అంతటి విజయ బాలరాజ్, సందగళ్ళ విజయ సతీష్, నాయకులు సంజీవరెడ్డి తోర్పునూరి రవి గౌడ్, కూర్నాల వెంకటేష్, విక్రమ్ గౌడ్, చేవెళ్లి శివకృష్ణ, రాచకొండ భార్గవ్, మాధగోని శేఖర్ గౌడ్, ఖలీల్, నరహరి, ఊడుగు వెంకటేశం,ఎండి ఎజాజ్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి

**చిత్రపటానికి కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం**



**మిర్యాలగూడ,జూన్ 22(నినాదం న్యూస్) :** ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నందు సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా చిత్రపటానికి కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకకా లంలో 2 లక్షల రూపాయలు రుణమాఫీని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరికీ 31 వేల కోట్ల రూపాయలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించడం అర్హించదగ్గ విషయం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా మాట తప్పకుండా అమలు చేస్తా ఉంది.రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాలకు రైతులకు మేలు చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల ప్రభుత్వానికి రైతు శ్రేయస్సు కోరే పార్టీ కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో రైతులందరూ బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని తెలిపారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు , మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సలీం ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఆరిఫ్ ,మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, సీనియర్ నాయకులు ఆవుల బక్కారెడ్డి, పోలగానే వెంకటేష్ గౌడ్, జేట్టి వెంకటేశ్వర్లు,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇమ్రాన్, ఐఎన్టీయూసీ అధ్యక్షులు చాంద్ పాషా, పోలిశెట్టి అజయ్, పానుగోతు మల్సూర్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని కలిసిన
# బిజెపి నాయకులు

**బిజెపి పార్టీ జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్**



**కేసముద్రం జూన్ 22 (నినాదం న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని శనివారం,బిజెపి పార్టీ జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్ కేసముద్రం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి కరీంనగర్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బచ్చు లక్ష్మీనారాయణ బోడ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖను కలిసిన అధ్యక్షులు బొమ్మినేని



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 22 (నినాదం న్యూస్):** వరంగల్ జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాదులోని వారి కార్యాలయంలో కలిసి వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో పేరుకుపోయిన పలు సమస్యలపై వివరించి విజ్ఞాపన పత్రాలను అందజేసినారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి మార్కెటింగ్ శాఖ అధికారులకు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మాజీ అధ్యక్షులు కటకం పెంటయ్య, చాంబర్ జాయింట్ సెక్రెటరీ సాగర్ల శ్రీనివాస్, అడ్తి సెక్షన్ అధ్యక్షులు ఎన్ రెడ్డి లింగారెడ్డి, కాటన్ సెక్షన్ అధ్యక్షులు చింతలపల్లి వీరా రావు, కోల్డ్ స్టోరేజీ సెక్షన్ అధ్యక్షులు కంభంపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**చింతపల్లి, జూన్ 22 (నినాదం న్యూస్):** రైతుల సంక్షేమం కోసం, రైతులను రుణ విముక్తి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండు లక్షల రూపాయల పంట రుణాలను మాఫీ చేయడం పట్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి ఆధ్వర్యంలో స్థానిక ఎక్స్ రోడ్డు వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి శనివారం ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ముచ్చర్ల యాదగిరి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేయడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రైతే రాజు అనే నినాదాన్ని నిజం చేయడానికి రైతులను పంట రుణాల నుంచివిముక్తి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్రవ్యాప్తంగా రైతులు అభినందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి జహంగీర్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శత్రుఘ్న రాజు, మాజీ ఉపసర్పంచ్ సలీం పాషా, కాసారపు శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి ఎలిమినేట్ నరసింహ, గోవిందు యాదగిరి, ఎల్లంకి రాధాకిషన్, గ్రామ శాఖ అధ్యక్షుడు గోవిందు రవి, ఎండి. సిద్దిక్ బాబా, నాగయ్య, రమాకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులేని పలు ఆస్పత్రులు సీజ్



**చౌటుప్పల్ జూన్ 22(నినాదం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పాపారావు ఆదేశానుసారం ఉప జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్.యశోద, డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్ పిఓఎన్ సిడి,డాక్టర్ కాటమరాజు యం.ఓ.చౌటుప్పల్ మండలాల్లోని పలు ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారము ఏవైతే అనుమతి తీసుకోలేని హాస్పిటల్స్ ఉన్నయో వాటిని గుర్తించి సీజ్ చేయడం జరిగినది. అందులో సాయిరాం ఎముకల ఆసుపత్రి, ప్రియాంకా ఎముకల ఆసుపత్రి, సంజీవిని ఫిజియోథెరపీ ఆసుపత్రి,అర్షమోలల ఆసుపత్రి లను సీజ్ చేయడం జరిగినది.అర్హత గల డాక్టర్ల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అర్హత లేని డాక్టర్లు ప్రజల జీవితాలతో చెలగాటం ఆడవద్దని తెలియజేశారు. అర్హత లేని డాక్టర్లు అనుమతి లేని వైద్యశాలలతో ప్రజలకు వైద్యం చేయరాదని తెలియజేశారు. అలా వైద్యము చేసిన చో వారిపైన కఠినమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు.

# సీఎంకు మరిపెడ కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం



**డోర్నకల్ జూన్ 22(నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నందున మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం జాతీయ రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి కు మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ,వ్యవసాయం అంటే దండగ కాదు పండగల రైతులు భావించుకోవాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,కాంగ్రెస్ మండల నాయకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని గుట్టపై గిరిజనులు ప్రత్యేక పూజలు



**నూతనకల్ జూన్ 22నినాదం న్యూస్):** వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని గిరిజనులు సోమ్లతండా,బక్కహేమ్ల తండా గ్రామవాసులు శనివారం గుట్టపై ఉన్న లక్ష్మీనరసిం హస్వామి, ఆంజనేయస్వామి, గండి మైసమ్మ దేవతలకు బెల్లం నెయ్యితో చేసిన పాయసం సమర్పించారు. గిరిజన నాయకులు మాట్లాడుతూ దేవుళ్ళ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రైతులు వేసిన పంటలు బాగా పండి ధాన్య సిరులతో తులతూగాలని వారు దేవుని ప్రార్థించారు. పూజల అనంతరం వర్షం కురవడంతో ఆనంద వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు శంకర్ నాయక్, రంగమ్మ మాన్యనాయక్, మదారు నాయక్, భీమానాయక్ ,లిమా, రామచంద్రు, రాజు, విజయ్, నాగులు, లింగ,మల్సూర్, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- **ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీకి రంగం సిద్ధం**
- **ఆగస్టు15లోగా 2లక్షల రుణమాఫీకి కేబినెట్ ఆమోదం**
- **ప్రతిపక్షాల గుండెల్లో మొదలైన అలజడి: యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్**



**కేసముద్రం జూన్ 22 (నినాదం న్యూస్) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీకి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కేబినెట్ ఆమోదం తెలిపిందని, రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీ యువజన నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందేనని పార్టీ అధికారం లోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను పేదలకు అందించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని ఆయన అన్నారు. ముఖ్యంగా రైతులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రుణమాఫీ కి సంబంధించి కేబినెట్ ఆమోదం తెలిపిందని త్వరలోనే రైతులకు శుభవార్త ముఖ్యమంత్రి అందించనున్నారని అల్లం గణేష్ తెలిపారు.శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రుణ మాఫీ పై సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారని 2023 డిసెంబర్ 9కిముందు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని మంత్రివర్గం తీర్మానించడం సంతోషకరమైన విషయమన్నారు. రైతు రుణ మాఫీ కొరకు సుమారు 40,000 కోట్లు అవసరమవుతాయని అం చనా వేస్తున్నారని ఆయన తెలిపారు. వీటితోపాటు గతంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కూడా అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు. రైతు కంట నీరు పెట్టకుండా వారి వ్యవసాయానికి కావలసిన రుణాలను మళ్ళీ బ్యాంకులో నుండి తీసుకొని తమ పంటలను సంతోషంగా రైతులు వేసుకోవచ్చు అని ఆయన తెలిపారు. రుణమాఫీ విషయంలో నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి మహబూబాబాద్ నియోజకవర్గం,కేసముద్రం మండలంప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నానని అల్లం గణేష్ అన్నారు.

# స్పోర్ట్స్‌స్కూల్‌లో 4వ తరగతి ప్రవేశానికి పరీక్ష

**4 న ఇనుగుర్తి, కేసముద్రం మండల స్థాయి పరీక్ష: ఏం ఈ ఓ శ్రీదేవి**



**కేసముద్రం, జూన్ 22, (నినాదం న్యూస్):** తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశానుసరం హైదరాబాద్ హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్‌లో 2024-2025కిగాను 1-9-2015 నుండి 31-8-2016 మధ్య జన్మించిన బాల బాలికలకు నాలుగవ తరగతిలో ప్రవేశం కోసం కేసముద్రం,ఇనుగుర్తి మండలాల స్థాయిలో ఈనెల 24న మండల స్థాయి ఎంపికలు కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించబడతాయని మండల విద్యా శాఖాధికారి దబ్బగట్ల శ్రీదేవి తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన బాల బాలికలకు మాత్రమే జిల్లా స్థాయిలో జూన్ 29న మహబూబాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ ఎంపికలలో పాల్గొనే బాల బాలికలకు... ఎత్తు,బరువు, 800 మీ పరుగు, 6X 10మీ షటిల్ రన్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 30 మీ ఫ్లయింగ్ స్పార్ట్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబులిటి పై పరీక్షలు నిర్వహించబడునని ఇందులో అర్హత సాధించిన బాల బాలికలు జిల్లా స్థాయి ఎంపికలకు హాజరవుతారని తెలిపారు.మండల స్థాయిలో పాల్గొనే బాలబాలికలు తమవెంట జనన ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, స్టడీ సర్టిఫికేట్, 3వ తరగతి ప్రోగ్రేస్ రిపోర్ట్. ఆధార్ కార్డ్, మరియు 5 పాస్పోర్ట్ సైజ్ పోటోలు మరియు రెండు జతల జిరాక్స్ (సెట్స్) కాపీలు తప్పక తీసుకొని రాగలరని పేర్కొన్నారు.

# పట్టణ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

**మున్సిపల్ కమిషనర్ ఎం డి యూసఫ్**



**మిర్యాలగూడ, జూన్ 22:( నినాదం న్యూస్)** ఈ నెల 24 సోమవారం నుండి మొదలయ్యే ప్రజావాణి కార్యక్ర మంలో పట్టణ సమస్యలు పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ తెలిపారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ పట్టణంలో రక్షిత మంచినీరు సరఫరా, మురుగు కాల్వలు, పారిశుధ్యం, వీధి లైట్లు తదితర సమస్యలపై ఫిర్యాదు చేస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా మని ఆయన చెప్పారు. ప్రజావాణి ఉదయం 10: 30గంటలకు ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. ఆయన వెంట రెవిన్యూ ఆఫీసర్ టీ.కళ్యాణి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జెఏఓ ధనుంజయ, ఎస్ఏ డి. కళ్యాణి ఉన్నారు.

# రోడ్డుపై వర్షం నీరు..

**వాహనదారుల అవస్థలు**



**నూతనకల్, జూన్ 22 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని యడవెల్లి గ్రామం చుట్టుపక్కల గ్రామాల్లో ఉండే ప్రజలు తాళ్ల సింగారం,సోమ్లతండా,బక్కహేమ్ల తండా,టీక్యా తండా, లోయపల్లి, గ్రామ ప్రజలు వాహనాలు ఈరోడ్డు మార్గాన్నే వెళ్తారు. అలాగే ఈ రోడ్డుకు ఇరువైపులా అటు పక్కన మట్టి కుప్పలు,ఇటు ప్రక్కన గుంత తీయడంతో చిన్న వర్షాలకు డ్రైనేజీ సదుపాయం సరిగా లేకపోవడంతో ఇక్కడ నీరు నిలుస్తుందని ప్రజలు వాపోయారు. రోడ్డు మీదకి నీరు వచ్చి చేరడంతో రోడ్డు అంతా వచ్చిపోయే వాహనదారులకు తీవ్ర ఇబ్బందికర సమస్య ఎదురవుతుందని ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని తక్షణమే అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# జర్నలిస్ట్ ఉపేందర్ మాతృమూర్తి మృతి బాధాకరం

- **ఉపేందర్ కుటుంబానికి అండగా ఎలక్ట్రానిక్ మీడియా**
- **రూ.11వేల ఆర్థిక సహాయం అందజేత**



**కోదాడ,జూన్ 22(నినాదం న్యూస్):** జర్నలిస్ట్ ఉపేందర్ మాతృమూర్తి మృతి బాధాకరమని, కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన టీవీ రిపోర్టర్ ఉపేందర్ గౌడ్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే 143 యూనియన్ జిల్లా అధ్యక్షులు కారంగుల అంజన్ గౌడ్ ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వారి స్వగ్రామంలో కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఉపేందర్ ను పరామర్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని అధైర్య పడవద్దని, 11వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఉపేందర్ కి అందించారు. ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లకు ఎవరికైనా ఆపద వస్తే సంఘం తరఫున ఎప్పుడు ముందుంటామని భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తామని తెలిపారులి. ఈ కార్యక్రమంలో మరికంటి లక్ష్మణ్. గంధం వెంకటనారాయణ. తోటపల్లి నాగరాజు. నజీర్. చీమ శేఖర్. పవన్ కుమార్. సైదులు. శ్రీహరి. రామారావు. నజీర్. శ్రీనివాస్ అంజి వీరబాబు పాల్గొన్నారు.

# నిబంధనలకు లోబడి ప్రైవేట్ విద్యాసంస్థలు నిర్వహిస్తున్నాం

- **5 వేలమంది ఉపాధ్యాయులు.. బోధనేతర సిబ్బందికి జీవనోపాధి కల్పిస్తున్నాం**
- **తల్లిదండ్రుల ఇష్టానుసారం అనుకూలంగా ఫీజులు**
- **కుల, కొన్ని విద్యార్థి సంఘాలు అనుమతి లేకుండా యాజమాన్యాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు**



**మిర్యాలగూడ జూన్ 22 (నినాదం న్యూస్):** ప్రభుత్వ గుర్తింపుతో ప్రభుత్వ నిబంధన లోబడి మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేటు విద్యాసంస్థలను నిర్వహిస్తున్నామని తెలంగాణ రికగ్నైజ్ డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీరామ కవచం నాగరాజు,శ్రీనివాస్‌చారి, అహ్మద్, ఓరుగంటి శ్యాంసుందర్, నర్సిరెడ్డి, మహమ్మద్ ఖాన్, సాయి శ్రీనివాస్, వరప్రసాద్, జయరాజ్‌లు పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు శనివారం పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు లపై మిర్యాలగూడ ఆర్డీఓ జి శ్రీనివాసరావుకు, డిఎస్పి శేఖర్ రాజు మండల విద్యాధికారి మాలోతు బాలాజీ నాయక్‌లకు వినతి పత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్ట ణంలో సుమారు 80 పాఠశాలలు 20వేల మంది విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ ఐదువేల మంది ఉపాధ్యాయులకు బోధనేతర సిబ్బందికి జీవనోపాధి కల్పిస్తున్నామన్నారు. యాజమాన్యాలకు ఉద్యోగాలు లేక మేము బ్రతుకుతూ మరో కొంతమందిని జీవనోపాధి కల్పిస్తున్నామని తెలిపారు. కుల సంఘాలు కొన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన కొన్ని విద్యార్థి సంఘాలు మావిద్యాసంస్థలకు నేరుగా వచ్చి మా అనుమతి లేకుండా మా యాజమాన్యాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను అనుకూలంగా ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 1/1994 ప్రకారం 10 సంవత్సరాల వరకు రెన్యువల్ గుర్తింపు పొంది ఉన్నామని అనుమతి సమయంలో మా పాఠశాలకు సంబంధించిన అన్ని నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు ప్రభుత్వానికి సమర్పించామని వారు పేర్కొన్నారు. గుర్తింపు పొందిన పాఠశాలలుగా ఆర్టిఐ చట్టం ప్రకారం మా పాఠశాలల సమాచారాన్ని ఎవరికి ఇవ్వరాదని కోటి నుండి ఆర్డర్ ఉన్నదని, ప్రభుత్వం నుండి మాకు ఎటువంటి ఆర్థిక సహాయం పొందడం లేనందున మాకు సమాచార హక్కు చట్టం వర్తించదని వారు పేర్కొన్నారు. ఫీజులు మా గవర్నింగ్ బాడీ తీర్మానం ప్రకారం తల్లిదండ్రుల ఇష్టానుసారం వారికి అనుకూ లంగా ఫీజులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుండి ఒకటి నుంచి ఐదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలు సక్రమంగా సరఫరా చేయలేకపోవడం వల్ల సొంతంగా ముద్రించినవి కాకుండా మార్కెట్లో అందుబాటులో ఉన్న వాటిలో ప్రాఫిట్ మీద బుక్స్ ఉన్న రేటుకు తల్లిదండ్రుల కోరిక మేరకు పాఠ్య పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫైర్ సేఫ్టీ విషయంలో ఫైర్ నిబంధనలకు అనుసరించి ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 56 ప్రకారం బడ్జెట్ పాఠశాలలు నిర్వహిస్తున్నామని ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య ఇవ్వాలని మాకు ఎలాంటి నియమ నిబంధన రాలేదన్నారు. అన్ని నిబంధన ప్రకారమే పాఠశాలలు నడుపుతున్నామని విద్యార్థి సంఘాలు కుల సంఘాలు రాజకీయ పార్టీలకు సంబంధించిన వారి ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమరి వద్ద వచ్చి వినతి పత్రం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సంఘాల వారు పాఠశాలల వద్దకు రాకుండా చూడవలసిందిగా అధికారులకు ఇచ్చిన వినతి పత్రంలో వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చార్లెస్, శ్రీపతి శ్రీనివాస్, అమరేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వెంకట్, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రియాజ్, వివిధ విద్యాసంస్థల యాజమాన్యాలు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి కోసం అధికారులు పూర్తి బాధ్యతతో పని చేయాలి

## రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు

**వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 22 (నినాదం న్యూస్) :** జిల్లాలోని రైతులకు సాగునీరు ఇవ్వడానికి అధికారులు తమకు ఉన్న పూర్తి అధికారాలను ఉపయోగించుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. శనివారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తో కలిసి విద్యా, వైద్య, విద్యుత్, నీటిపారుదల శాఖల అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ విధులకు సమయానికి హాజరు కావాలని, ఉపాధ్యాయుల హాజరుపై జిల్లా విద్యాధికారి, లేదా మండల విద్యాధికారి తప్పనిసరిగా పర్యవేక్షణ ఉంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికి పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు సకాలంలో పంపిణీ చేయాలని, వీటి విష యంలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద ఎంపికైన అన్ని పాఠశాలల్లో పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ఆధికా రులకు, ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సబ్ స్టేషనలపై విద్యుత్ అధికారులతో మంత్రి ఆరా తీశారు. 2017-18 లో శాంక్షన్స్ పూర్తి అయి నేటికీ ప్రారంభనికి నోచుకోకపోవడానికి గల కారణాలపై అధికారులను ప్రశ్నించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ (రైట్‌అఫ్‌ఏ) అభ్యం తరాల కారణంగా పనులు ఆలస్యం అవుతున్నాయని చెప్పారు. మొత్తం జిల్లాలో 13 సబ్ స్టేషన్లు కొత్తవి





మంజూరు కాగా 6సబ్‌స్టేషన్లకు పనినడుస్తోందని,4సబ్ స్టేషన్లకు పనులకు టెండర్లు పిలిచే దశలో ఉన్నాయని, ఇంకా రెండు సైట్స్ హ్యాండ్ ఓవర్ దశలో ఉన్నాయని,మరొకటిన్యాయస్థానంలో కేసులో ఉందన్నారు. గృహజ్యోతి కింద జిల్లాలో కేవలం 63వేలమందికి మాత్రమే లబ్ది జరిగిందని, మిగతా వారి పరిస్థితి ఏంటని మంత్రి ప్రశ్నించారు.దానికి అధికారి స్పందిస్తూ ప్రజాపాలనలో దరఖాస్తుల్లో సమస్యలు కారణంగా ఆలస్యం అవుతోందని చెప్పారు.

**వైద్యాధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలి: మేఘా రెడ్డి**

ఆస్పత్రులకు అత్యవసర సేవల కోసం వచ్చే బాధితులకు రిఫర్ చేసే సంస్కృతికి వైద్యాధికారులు స్వస్తి పలకాలని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. అత్యవసరంగా ఆస్పత్రులకు వచ్చే వారికి వేగంగా చికిత్స అందించాలన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగుల విషయంలో సిబ్బంది ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించడానికి వీల్లేదని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసూతి, శిశు మరణాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. అంతేకాకుండా వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రల్లో ఉన్న విలువైన చికిత్స పరికరాలను సక్రమంగా నిర్వహణ చేసుకోవాలని, నిరూపయోగంగా ఉన్న వాటిని ఉపయోగంలోకి తేవాలని చెప్పారు. జిల్లాలోని రైతులకు సాగునీరు ఇవ్వడానికి అధికారులు తమకు ఉన్న పూర్తి అధికారాలను ఉపయోగించుకోవాలని మంత్రి చెప్పారు. కాలువల్లో జమ్ము ఉండడానికి వీల్లేదని, వెంటనే డీ సెల్టింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. ఇక ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 70 మినీ లిఫ్ట్ లలో మోటార్లు పని చేయడం లేదని దృష్టికి వచ్చిందని వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ అధికారులతో శాఖల వారీగా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్, మునిసిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, ఎంపిపి కిచ్చారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువలో ఆడశిశువు



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 22 (నినాదం న్యూస్) :** మురికి కాలువలో అప్పుడే జన్మించిన ఆడ శిశువు మృతదేహం శనివారం ఉదయం లభ్యమైంది. మూడవ టౌన్ ఎస్సై ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం పాములబస్తీ కాలనీలోని ఓ మురికి కాలువలో శిశువు మృతదేహం కనిపించడంతో స్థానికులు వెంటనే తమకు సమాచారం అందించారని అన్నారు. దీంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని శిశువు మృతదేహాన్ని బయటకు తీశామన్నారు. అనంతరం శిశువును జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మార్చురీకి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## బాలికల హాస్టల్ అల్పాహారంలో బల్లి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 22 (నినాదం న్యూస్) :** తెలంగాణ విశ్వవిద్యాలయంలో బాలికల హాస్టల్లో శుక్రవారం విద్యార్థినిలకు పెట్టిన అల్పాహారంలో బల్లి ప్రత్యక్షమైంది. దీంతో విద్యార్థులు ఒక్కసారిగా అవక్కయ్యారు. ఈ విషయం బయటకు రాకుండా ఎవరికీ చెప్పొద్దంటూ యూనివర్సిటీ అధికారులు విద్యార్థులను బెదిరించిన ఘటన వెలుగు చూసింది. విషయం బయటికి వస్తే యూనివర్సిటీ నుండి పంపించేస్తామని అధికారులు విద్యార్థులపై హుకుం జారీ చేశారు. అయితే ఈ ఘటనలో సంబంధిత వంట మనిషిని అధికారులు సస్పెండ్ చేసి, సరఫరా చేసే కాంట్రాక్టర్ కు సైతం హెచ్చరించినట్లు తెలిసింది.

## స్ఫూర్తి పురస్కారాలకు ఎంపిక



**రామగిరి జూన్ 22 నినాదం న్యూస్:** వసుంధర విజ్ఞాన వికాస మండలి 31వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పలు రంగాల్లో కృషి చేస్తున్న పలువురిని స్ఫూర్తి పురస్కారాలకు ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన గంట పద్మ (తాజా మాజీ సర్పంచ్) చేసిన సామాజిక సేవలు గుర్తించి స్ఫూర్తి పురస్కారాలకు ఎంపిక చేసినట్లు సంస్థ అధ్యక్షుడు వైద్యుడు మధుకర్ రెడ్డి తెలిపారు. వీరికి ఈ నెల 26 తేదీన హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా గంట పద్మ కు పురస్కారాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. స్ఫూర్తి పురస్కారానికి ఎంపి కావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రేషన్ బియ్యం పట్టివేత



**తుంగతుర్తి,జూన్ 22(నినాదం న్యూస్):** మాచిరెడ్డిపల్లి,ఈటూరు చుట్టూ ప్రక్కల గ్రామాలలో ప్రభుత్వ రేషన్ బియ్యం తక్కువ దరకు కొనుగోలు చేసి ఎక్కువ దరకు అమ్ముతూ డబ్బు సంపాదిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట్ మండలం,పుట్టగూడెం గ్రామానికి చెందిన గూగులోతు రాజు,మాలోతు.హనుమంతు,మాలోతు రాజేశ్,సిరిపంగా గణేష్ లు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకొని వారి పై కేసు నమోధు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు నాగారం ఎస్సై పి.వెంకట్ రెడ్డి తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరలో అంతరాయం

**నూతనకల్ జూలై 22నినాదం న్యూస్)** నూతనకల్ విద్యుత్ సబ్ స్టేషన్ లో 132 కెవి టవర్ లైన్ నిర్మాణంలో మరమ్మతులు కారణంగా ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు చిల్పకుంట్ల గ్రామంలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రణయ్ తెలిపారు. మరమ్మతులు నిర్వహణ పూర్తవ్వగానే విద్యుత్ సరఫరా పునరుద్దిస్తామన్నారు.

## శంకర్ భవన్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఈవో



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 22 (నినాదం న్యూస్):** నగరంలోని జిపిఎస్ కోటగల్లి జిహెచ్ఎస్ శంకర్ భవన్ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ వి దుర్గాప్రసాద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కోట గల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అన్ని తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. ఒకటవ తరగతిలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థినిని అక్షరాభ్యాసం చేయించి కొద్దిసేపు ఉపాధ్యాయుని అవతారం ఎత్తారు. బాగా చదువుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఉన్నత పాఠశాలలో 9, 10 వతరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలో గదుల కొరత ఉందని హెచ్ఎం రామ చంద్ర గైక్వాడ్ డీఈవో దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం డిఈఓ ఉపాధ్యాయ రిజిష్టర్‌ను తనిఖీ చేశారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వాసుదేవరావు,టిపి టిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ సురేష్, సమగ్ర శిక్ష సీఎంఓ శ్రీనివాసరావు ఉన్నారు.

## విద్యారంగా అభివృద్ధిలో విజయలక్ష్మి సేవలు ప్రశంసనీయం



**కోదాడ,జూన్ 22(నినాదం న్యూస్):** ఉపాధ్యాయ వృత్తి ని అంకిత భావంతో నిర్వహించి విద్యాభివృద్ధికి కృషి చేసిన రామరాజు విజయలక్ష్మి అభినందనీయు రాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ సీతారామయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు లు అన్నారు.అనంతగిరి మండలం శాంతినగర్ హైస్కూల్ లో ఆంగ్ల ఉపాధ్యాయు రాలిగా పని చేసి ఉద్యోగ విరమణ పొందిన విజయ లక్ష్మి అభినందన సభ లో వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎమ్ పురుషోత్తం, మాజీ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి, సురేష్ ,స్థానిక నాయకులు భద్రారెడ్డి, రాఘవరెడ్డి, పుల్లారెడ్డి వెంకట్ రెడ్డి ,గోపాల్ రెడ్డి, మాజీ ఎంఈఓ గోపయ్య, అప్పయ్య , పాఠశాల ఉపాధ్యాయులు మంగమ్మ,వి సత్య నారాయణ, జయ, స్టాలిన్ శ్రీధర్, శ్రీనివాసరావు, షేక్ బాలేమియా,ఏ వెంకటేశ్వర్లు, నరేష్, మాజీహెచ్ఎం సుజాత, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు విద్యార్థులు విద్యా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూటీలో దూరిన తాచూపాము

**కోదాడ,జూన్ 22(నినాదం న్యూస్):** ఈమధ్యకాలంలో ఇళ్ళల్లోకే కాదు మనం పార్క్ చేసిన వాహనాల్లోకి పాములు దూరుతున్నాయి. నానా ఇబ్బందులు పెడుతున్నాయి. కళాశాల ఆవరణలో పార్కింగ్ చేసిన స్కూటీలో ఓ పాము దూరింది. ఆ పామును బయటకు పంపేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. చివరకు మెకానిక్ ని పిలుసుకొని రావాల్సిన ఘటన కోదాడ పట్టణంలో శనివారం చోటు చేసుకుంది. కోదాడ పట్టణంలోని కేఆర్ కళాశాల పనిచేసే ఉద్యోగి రోజు మాదిరిగానే ఓ తన స్కూటీని కళాశాల అవరణలో పార్కింగ్ చేశారు. స్కూటీలో పాము ఎలా దూరిందో తెలియదు కాని స్కూటీలో పామును చూసిన విద్యార్థులు ఉపాధ్యాయులకు చెప్పారు. వారు స్కూటీ వద్దకు వెళ్లి కర్రతో శబ్దం చేసారు. అయినా, పాము బయటకురాలేదు. ఏంచేయాలో తెలీక స్కూటర్ మెకానిక్‌ను, పాములు పట్టే వ్యక్తిని



పిలిపించారు. స్కూటీలోని పార్టులను ఊడదీసి పరికరాలను ఒక్కొక్కటిగా తొలగించి ఎట్టకేలకు పామును పట్టుకున్నారు. ఈఘటనతో దాదాపు రెండు గంటల పాటు పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురయ్యారు. పాముని పట్టేసుకోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం చిత్ర పటాలకు పాలాభిషేకం



**భీమదేవరపల్లి జూన్ 22 (నినాదం న్యూస్):** ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రూపాయల లోపు రైతు రుణ మాఫీ చేస్తామని శుక్రవారం కేబినెట్ లో తీసుకున్న నిర్ణయం పట్ల కాంగ్రెస్ నేతలు, రైతులు హర్షం వ్యక్తం చేసారు. శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ములుకనూరు అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రుణ మాఫీ చేస్తామని ఎన్నికల హామీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వరంగల్ లో జరిగిన రైతు డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చారు. వారు చెప్పిన హామీ మేరకు దాదాపు 31 వేల కోట్ల రూపాయలతో తెలంగాణ రైతాంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ గుప్తా, ఆదరి రవీందర్, ప్రమోద్ రెడ్డి, మాచర్ల సదానందం, మీసా మహేష్, పచ్చునూరి కరుణాకర్, యువజన నాయకులు గుడికందుల రాజు, పోగుల శ్రీకాంత్, నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు లేని బుద్వేల్ ప్రభుత్వ పాఠశాల

**రాజేంద్రనగర్, జూన్ 22, ( నినాదం ) :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్ లో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మినివాస్, పాఠశాలను సందర్శించడం జరిగింది.లక్ష్మీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పాఠశాలలో వసతులను కల్పించాలని అదే విధంగా మధ్యాహ్నం భోజనంలో నాణ్యమైన ఆహారాన్ని ,480 మంది విద్యార్థులు ఉన్న సరిపడ తరగతి గదులు లేక పాఠశాల ఆవరణలో చెట్ల కింద విద్యాభ్యాసం చేస్తున్నారు అలాగే త్రాగునీరు సమస్య,



మూత్రశాలలకు తలుపులు లేక విద్యార్థిని విద్యార్థులు అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం విద్యార్థుల ఉన్నత చదువులకు పేద విద్యార్థుల భవిష్యత్తు దిశానిర్దేశం చేసే దశలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీసాల వంశీ, రాష్ట్ర నాయకులు సుదర్శన్ రాజేంద్రనగర్ మండల కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## వాడి వేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 22 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ప్రారంభంతోనే రసాభాసగా మారింది. నిర్ణయించిన తేదీ ప్రకారం ఈనెల 21న నిర్వహించాల్సిన మున్సిపల్ సమావేశం వాయిదా వేశారో చెప్పాలంటూ బిజెపి కార్పొరేటర్లు మేయర్ దండునీతు కిరణ్ తో వాగ్వివాదానికి దిగారు. 21న శుక్రవారం కావడం మైనారిటీ కార్పొరేటర్లు సమావేశానికి హాజరు కారని ఉద్దేశంతో ఉద్దేశపూర్వకంగానే సమావేశాన్ని ఎలా రద్దు చేశారంటూ ప్రశ్నించారు. ఇద్దరు ముగ్గురు కార్పొరేటర్ రాకపోతే మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రద్దు చేయాల్సిన అవసరం ఏంటని తీవ్ర స్థాయిలో ఆందోళనకు దిగారు. లిఖిత పూర్వకంగా వివరణ ఇచ్చేవరకు సమావేశం ముందుకు సాగేది లేదనిసభ్యులు పేర్కొన్నారు. దీంతో ఇకపై ఇలాంటి ఘటనలు జరగవని హామీ ఇవ్వడంతో సభ్యులు శాంతించారు.

## ఎంపీ అరవింద్ ఇంటి ముట్టడించిన విద్యార్థి సంఘాలు



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 22 (నినాదం న్యూస్):** నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని, ప్రధాని మోడి స్పందించాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఎంపీ అరవింద్ ఇంటిని ముట్టడించారు. దీంతో పోలీసులు ఆందోళన కారుల ధ్య స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు విద్యార్థి సంఘాలను అరెస్టు చేసి 3వటౌన్‌కి తరలించారు. అరెస్టు అయిన విద్యార్థి సంఘాల నాయకులను ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ,జిల్లా ఇన్చార్జి వెంకటస్వామి పరామర్శించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు గౌతం కుమార్, ఏఐపిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ అనిల్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వేణురాజ్ లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకై ఫలితాల్లో స్కామ్ జరిగిందని, ఒకే పరీక్ష కేంద్రంలో 8 విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని, ఒకే పరీక్ష కేంద్రంలో 67 మందికి ఎలా టాప్ ర్యాంకులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. దీపిపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. మోడీ వెంటనే రాజీనామా చేయాలని, ఎన్‌టీఏను రద్దు చేయాలని , నీట్ పరీక్ష ను మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ,ఏఐపిఎస్‌యూ సాయికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేష్, విఘ్నేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అంజలి, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేందర్, డా.గణేష్ .విద్యార్థి సంఘాల నాయకులు ప్రిన్స్, కార్తీక్, సాయినాథ్, నిఖిల్ రెడ్డి, గణేష్,ఆజాద్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## డిఈవోను సన్మానించిన ఉపాధ్యాయ పండిత్ పరిషత్ ఉపాధ్యాయులు




**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 22 (నినాదం న్యూస్):** రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు జమీలుల్లా ఆధ్వర్యంలో భాషా పండితులు తెలుగు హిందీ ఉర్దూ పదోన్నతులు విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద రావు ఆధ్వర్యం లో సజావుగా జరిపినందుకు కార్యాలయ సిబ్బందికి పండిత పరిషత్ జిల్లా శాఖ తరపు నుంచి ధన్యవాదాలు తెలుపుతు జిల్లా విద్యాశాఖ అధికారిని మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉర్దూ భాష పండితులకు అక్రిడేషన్ పదోన్నతులలో జరిగిన అన్యాయం గురించి పై అధికారులకు తెలిపి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమణ చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంట్యాల ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కార్యదర్శి తొగరి.రాజేశ్వర్, నిరంజన్, నాగభూషణం, జాకీర్ హుస్సేన్, ఖాజామొయిన్, మోనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో విద్యార్థులచే సంతకాల సేకరణ



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 22 (నినాదం న్యూస్):** నీట్ పేపర్ లీకేజీ పై కేంద్ర ప్రభుత్వ వైఖరి వ్యతిరేకిస్తూ ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇంచార్జ్ స్వామి,ఎన్ఎస్‌యుఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్ ఆధ్వర్యంలో నారాయణ జూనియర్ కళాశాల వద్ద విద్యార్థులతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ తో లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారం లోకి నెట్టిన బాధ్యులను తక్షణమే శిక్షించాలని అలాగే పేపర్ లీకేజీ సంబంధించి ప్రధాని మోదీ బాధ్యత వహించాలని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో టీవీల ముందు కూర్చొని పరీక్షా పే చర్చ అంటూ నానా హడావిడి చేసే ప్రధాని మోదీ గారు దేశంలో లక్షలాదిమంది కళ అయినా వైద్య విద్యకు సంబంధించి నిర్వహించిన పరీక్ష పేపర్ లీక్ అవడం కేంద్ర ప్రభుత్వం చేతగాని తనమేనని ఆయన అన్నారు. నీట్ ప్రశ్నాపత్రంతో వెలులోకి వచ్చిన ఈ లీకేజీల వ్యవహారం అంతకుముందు ఎన్ని పరీక్షల్లో జరిగే ఉంటుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పరీక్ష నిర్వహణ సంస్థల అధికారులు నిర్లక్ష్యం కారణంగా లక్షలాది మంది జీవితం నాశనమవుతున్నాయని, పరీక్షలు కూడా సరిగ్గా నిర్వహించని చేతకాని ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అని ఆయన మండిపడ్డారు. తక్షణమే ఎన్ టి ఏ చైర్మన్ ను అరెస్టు చేసి ఈ లీకేజీ వ్యవహారంతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని విచారించి వారందరిపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అలాగే పేపర్ లీకేజీ తో నష్టపోయిన విద్యార్థులకు సత్వర న్యాయం దిశగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలొ శివ, నిఖిల్ రెడ్డి, అక్షయ్ , సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం లాంటిది సీఎం సహాయ నిధి

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్, జూన్ 22 (నినాదం న్యూస్):** ప్రతి పేదవాడికి వరం లాంటిది సీఎం సహాయ ని ధి అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ ర మణారావు స్పష్టంచేశారు.ఈ మేరకు శనివారం సుల్తానాబాద్ మండలం రెబ్బల్ దేవ్పల్లి (చిన్న బొంకూర్) గ్రామానికి చెందిన అన్వేష్ అనారో గ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆసు పత్రి లో చికిత్స నిమిత్తం మంజూరైన సీఎం స హాయ నిధి నుండి ద్వారా 60 ఆర వై వేల రూ పాయలు చెక్కును పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మం డలం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎల్ ఓ సి అన్వేష్ కి అందజేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకుఈ పథకం ఎంతో దోహదపడుతుం దని ఆయన పేర్కొన్నారు.

# బండి సంజయ్‌కు అభినందనల వెల్లువ

## జన సందోహంతో కిక్కిరిసిన ఎంపీ కార్యాలయం

**కరీంనగర్, జూన్ 22(నినాదం న్యూస్):** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న బండి సంజయ్ కుమార్ కు శనివారం కూడా అభినందనలు వెల్లువ కొనసాగింది. గత మూడు రోజులపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించిన బండి సంజయ్ శనివారం కరీంనగర్ కార్యాలయానికే పరిమిత మయ్యారు. దీంతో బండి సంజయ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు వివిధ వర్గాలకు చెందిన వేలాది మంది తరలివచ్చారు. కుల సంఘాల నాయకులు, అడ్వోకేట్లు, డాక్టర్లు, జర్నలిస్టులు, ఉపాధ్యాయులు, పోలీసులు, కార్మికులు, కర్షకులు ఇలా ఒకటేమిటి దాదాపు అన్ని వర్గాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి బండి సంజయ్ ను కలిసి పుష్పగుచ్చాలు అందించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. తమ అభిమాన నాయకుడు ఎంపీ కార్యాలయం ఎదుట ప్రత్యేకంగా టెంట్ వేసి వేదికను ఏర్పాటు చేశారు. సిరిసిల్ల జిల్లాకు చెందిన



తెలంగాణ స్పెషల్ పోలీస్ 17వ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాసరావు, పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్, జిల్లా పౌరసరఫరాల సంస్థ అధికారి డీఎస్వో, డీఆర్డీవో, సెర్ప్ తదితరులున్నారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ నాయకులు, 4వ తరగతి ఉద్యోగుల సంఘం, ఫారెస్ట్ అధికారుల సంఘం, ఎల్ఐసీ యూనియన్, ఆడిట్ యూనియన్ అధికారులు సంజయ్ ను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. మత్స్యకారుల సంఘం నాయకులు బండి సంజయ్ ను కలిసి వల, చేపలను బహుకరించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్, సుదగోని క్రిష్ణ మాధవి బండి సంజయ్ ను శాలువాతో సత్కరించారు. కొందరు కేక్ లు కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ జిల్లా అడ్వోకేట్స్ అసోసియేషన్, ఆర్ఎంపీల అసోసియేషన్, గొల్ల కుర్మ అసోసియేషన్, గౌడ సంఘం నాయకులు, మున్నూరు కాపు జిల్లా నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, రెడ్డి సంఘం నాయకులు, ఆర్యవైశ్య అసోసియేషన్, రైస్ మిల్లర్ల సంఘం నాయకులు.ఇలా అనేక సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు బండి సంజయ్ ను కలిసి అభినందనలు తెలిపారు.

## రైతు రుణమాఫీపై ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

- కాంగ్రెస్ పాలనలో ప్రతి రైతు గౌరవంగా జీవిస్తారు.
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొమ్మాటి వెంకన్న



**జమ్మికుంట, జూన్ 22 (నినాదం న్యూస్) :**రాష్ట్రంలో రైతు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేబినెట్ సమావేశంలో ఆగస్టు 15లోపల రెండు లక్షల రుణ మాఫీ ఏకకాలంలో చేయాలని నిర్ణయించుకోవడం శుభ సూచకమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకన్న తెలిపారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ సమావేశంలో రుణ మాఫీపై చర్చించి రైతులకు శుభవార్త తెలపడంతో తెలంగాణ లోని రైతులందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని వ్యవసాయం దండగా కాదు పండగ అని రాష్ట్ర ప్రభుత్వం మరోసారి రుజువు చేసిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేసినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజలు మెచ్చే విధంగా ప్రజాపాలన అందిస్తున్నారని ఆయన అన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం అది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమైందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయినప్పటికీ ఇచ్చిన 6 గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో సుపరిపా లన కొనసాగుతుందని ఆయన అన్నారు. రైతుల కష్టాన్ని గుర్తిం చిన ప్రభుత్వం రైతుల కోసం నూతన సంస్కరణలు చేయడం ప్రత్యేక కార్యాచరణ కూడా రూపొందిస్తామని ముఖ్యమంత్రి చెప్పడం శుభపరిణామం అని ఒక రైతు బిడ్డగా రైతు కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి దొరకడం తెలంగాణ ప్రజల అదృష్టమని ఆయన అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతి రైతు గౌరవంగా తలెత్తుకొని హుందాగా జీవిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నగరపాలక సంస్థ కమిషనర్‌గా ప్రఫూల్ దేశాయ్

**కరీంనగర్, జూన్ 22(నినాదం న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం రోజు లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్ కమీషనర్ గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. సాయంత్ర కమీషనర్ చాంబర్ లో నగరపాలక సంస్థ లోని వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిపాలన పలు అభివృద్ధి అంశాలపై అధికారులతో చర్చించారు.



## ఇంటిలో నిల్వ ఉన్న రేషన్ బియ్యం పట్టివేత



**తుంగతుర్తి,జూన్ 22 (నినాదం న్యూస్):** తిరుమలగిరి మండలం రాజా నాయక్ తండలో మాలోత్ రంగమ్మ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 11 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని విశ్వసనీయ సమాచారం మేరకు తిరుమలగిరి ఎస్ఐ సత్యనారాయణ గౌడ్ సిబ్బందితో వెళ్లి పట్టుకొని అట్టి పీడీయస్ బియ్యాన్ని అక్రమంగా నిలువ ఉంచిన ధరావత్ బిచ్చ (33) తండ్రి అనుమ అదుపులోకి తీసుకొని విచారించగా తాను చుట్టుపక్కల గ్రామాలలో తిరుగుతూ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన పిడిఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ ఇతర ప్రాంతాలలో అధిక ధరలకు విక్రయిస్తూ ప్రభుత్వాన్ని ప్రజలను మోసం చేస్తూ అక్రమ లాభం పొందుతున్నట్టు తెలుపగా అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తిరుమలగిరి ఎస్సై సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి శుభాకాంక్షలు తెలిపిన బిసి సంఘం

### బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నర్సింగోజు

**కరీంనగర్, జూన్ 22(నినాదం న్యూస్):** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్ కుమార్‌ని శనివారం కరీంనగర్ లో ఎంపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా బీసీ యువజన సంఘం నేతలు.బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ శాలువా కప్పి పూలేబొకే ఇచ్చి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్,బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాటా వేణుగోపాల్,జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు నల్లగోని శ్రీనివాస్, కరీంనగర్ మండల అధ్యక్షులు



బెల్లం నరేందర్ బీసీ సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల డీపీఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మణ్ కుమార్

### మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలిసిన డీఎఓఆర్ఓ



**జగిత్యాల,జూన్22(నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా పిఆర్ఓ గా విధులు నిర్వహించిన భీమ్ కుమార్ ఇటీవల బదిలీ కావడంతో ఆస్థానంలో కరీంనగర్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న జి లక్ష్మణ్ కుమార్ ను అదనపు బాధ్యతలను అప్పగిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ ఉత్తర్వులను జారీ చేయగా శనివారం ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం ఇంచార్జ్ డీపీఆర్ఓ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అధికారిక సమాచారాన్ని ఎప్పటి కప్పుడు మీడియాకు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, అధికా రిక సమాచారాన్ని పాత్రికేయులకు చేరవేయడంలో ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ పనితీరును మరింత మెరుగు పరిచేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## తెలంగాణతల్లిని మరిచారు.. విగ్రహం యదాస్థానంలో పెట్టాలి

- కరీంనగర్ స్మార్ట్ సిటీ హెూదా నిధులు మాజీఎంపీ వినోద్ వల్లే వచ్చాయి
- అవినీతి మయమైందని చెప్పిన నగర పాలక సంస్థపై సిట్ వేసి విచారణ జరిపించాలి
- సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ రవీందర్ సింగ్

**కరీంనగర్, జూన్ 22(నినాదం న్యూస్):** నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ రివ్యూను స్వాగతిస్తున్నాం అని శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ రవీందర్ సింగ్‌అన్నారు.వారు మాట్లాడుతూ నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ రివ్యూను స్వాగతిస్తున్నాంకానీ అందులో ఆయన చాలా విషయాలను మరిచి =పోయారు. స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా వన్ టౌన్ ఎదురుగా ఉన్న తెలంగాణ తల్లిమాజీ ఎంపీ చొక్కారావు విగ్రహాలను తొలగించి నేటికీ ఏర్పాటు చేయలేదు. తెలంగాణ తల్లి, చొక్కారావు విగ్రహాలు లేకుండా అధికారులు జంక్షన్ ల డిజైన్ రూపొందించారు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ తల్లి తన గురువుగా చెప్పుకునే చొక్కారావులపై ప్రేమ ఉంటే ఎక్కడి విగ్రహాలు అక్కడే యధావిధిగా పెట్టించాలి లేకుం టే తెలంగాణ తల్లి విగ్రహాన్ని మేమే ఏర్పాటు చేసుకుంటాం నగరపాలక సంస్థలో చేసిన అభివృద్ధి అవినీతి మయమైందని స్వయంగా మంత్రి



పొన్నం ప్రభాకర్ రివ్యూలో చెప్పారు.కనుక నగర పాలక సంస్థ అవినీతిపై విచారణకు సిట్ ఏర్పాటుతో పాటు,మున్సిపల్ పాలక వర్గాన్ని రద్దు చేయాలని కోరుతూ, ప్రభుత్వానికి మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాయాలి. నిబంధన లకు విరుద్ధంగా బొమ్మకల్ జంక్షన్ అభివృద్ధికి నిర్ణయం తీసు కున్నా మున్సిపల్ అధికారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి స్మార్ట్ సిటీ అభివృద్ధిలో అవినీతి జరిగిందని బండి సంజయ్ ఇదివరకే కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశారు.స్మార్ట్ సిటీ అభివృద్ధిలో ఆయన పాత్ర లేదు కరీంనగర్ కు స్మార్ట్ సిటీ హెూదా, నిధులు తీసుకొచ్చింది మాజీ ఎంపీ వినోద్ కుమార్ అని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో గుంజపడుగు హరిప్రసాద్, కేంసారపు తిరుపతి, దండే రాము, పెండ్యాల మహేష్, తుల భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన జర్నలిస్టుల పిల్లలకు మీడియా అకాడమీ చేయూత

**జగిత్యాల,జూన్ 22(నినాదం న్యూస్):** మరణించిన జర్నలిస్టుల కుటుంబాల పిల్లలకు చేయూతను అందించేందుకు తెలంగాణ మీడియా అకాడమీ ముందుకొచ్చిందని మీడియా అకాడమీ కార్యదర్శి ఎస్ వెంకటేశ్వరరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాల పిల్లలకు ప్రతినెల రూ.1000 చొప్పున ట్యూషన్ ఫీజు చెల్లించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరానికి (2024-25) సంబంధించి బోనఫైడ్ సర్టిఫికెట్ల వివరాలతో ఈ నెల 28వ తేదీ లోపు సెక్రటరీ తెలంగాణ మీడియా అకాడమీ ఇంటి నెంబర్ 5-9-166 చాపల్ రోడ్డు, నాంపల్లి, హైదరాబాద్ 500001 చిరునామాకు రిజిస్టర్ పోస్టు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరణించిన కుటుంబాల జర్నలిస్టుల పిల్లల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పన్నుల వసూళ్లలో జాప్యం చేస్తే కఠిన చర్యలు..

### సకాలంలో బిల్లులు చెల్లించి సిబ్బందికి ప్రజలు సహకరించాలి.. బిల్ కలెక్టర్లు వార్డు ఆఫీసర్ల సమావేశంలో మున్సిపల్ కమిషనర్





**జమ్మికుంట, జూన్ 22 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గల అన్ని రకాల బిల్లులను వంద శాతం బస్సులు చేయాల్సిందే అని వార్డు ఆఫీసర్లు,బిల్ కలెక్టర్ లతో శనివారం మున్సిపల్ కమిషనర్ అయాజ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ఇంటి, నల్ల పన్నుల వసూళ్ళలో జాప్యం చేయరాదని, పన్నుల వసూళ్ళలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకువడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు. ప్రతి రోజు మూడు లక్షల వసూళ్లు తప్పనిసరిగా వసూళ్లు చేయాలని, ప్రజలు మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్,వాణి, వార్డు ఆఫీసర్లు పలువురు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న బుక్‌స్టాల్స్‌పై చర్యలు తీసుకోండి

- విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడి చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలు.
- తహసిల్దార్‌కు వినతి పత్రం ఇచ్చిన విద్యార్థి సంఘ నాయకులు

**జమ్మికుంట, జూన్ 22 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని కొన్ని ప్రైవేటు విద్యా సంస్థలు తమ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఫలానా బుక్ స్టాల్లో మా స్కూల్ బుక్స్ ఉంటాయి అక్కడే తీసుకోండి అంటూ విద్యార్థుల తల్లిదండ్రులను అక్కడికి పంపించి బుక్కులు తీసుకునేలా ప్రేరేపిస్తున్నారని అలాంటి పాఠశాల యజమాన్యాల పై బుక్స్ స్టాల్స్ పై చర్యలు తీసుకోవాలని జమ్మికుంట తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించిన విద్యార్థి సంఘ నాయకులు. వారు మాట్లాడుతూ తమ పిల్లల





భవిష్యత్తు బాగుండాలని తల్లిదండ్రులు తమ కడుపులు మార్చుకొని అహర్నిశలు కష్టపడి పిల్లల భవిష్యత్తు కొరకు ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు ఎక్కువైనా భవిష్యత్తు బాగుం టుంది అనే ఆశతో చదివిస్తుండగా ఇదే అదనుగా భావించిన కొన్ని ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు తమ పాఠశాలలో చదివే విద్యార్థులు ఫలానా బుక్స్ స్టాల్ లో మా స్కూల్ బుక్స్ లభిస్తాయని అక్కడ తీసుకుంటేనే ఇక్కడ పనికి వస్తాయంటూ లేనిపోని అపోహలు కల్పించి అడ్డగోలు దోపిడీ చేస్తున్నారని ఈ విషయంపై విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని అందుకే ఈ విషయంపై జమ్మికుంట తహసిల్దార్ కు వినతి పత్రం అందించినట్లు వారు తెలిపారు. కమిషన్ల కొరకు కక్కుర్తి పడి విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని ప్రైవేటు పాఠశాలల యజమాన్యాల తో పాటు బుక్స్ స్టాల్స్ యజ మాన్యాలు కూడా తాగు తున్నాయని వారు అన్నారు. అధికారులు స్పందించకపోతే ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు కూడా ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము నరేష్ గోపగాని ప్రశాంత్ పర్లపల్లి శ్రీనివాస్ గట్టు సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దంపతులు.

**జమ్మికుంట, జూన్ 22 (నినాదం న్యూస్) :**ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ తల్లి దీవెనలతో గౌడ్ అన్నల కుటుంబాల్లో వెలుగులు నిండాలని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజరాబాద్



మండలంలోని కనుకులగిద్దె గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారి సతీమణి శాలిని రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌడ కులస్తుల కులదైవమైన ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం సంతోషంగా ఉందని ఆ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు బాగా పండి రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఆలయానికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తప్పకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గ్రామస్తులతో తెలిపారు. ఎమ్మెల్యే దంపతులను గౌడ కులస్తులు ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.

## స్పందన అనాథాశ్రమంలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ

### అనాధలకు అండగా న్యూ విజన్ ఫాస్టర్స్ అసోసియేషన్





**జమ్మికుంట, జూన్ 22 (నినాదం న్యూస్):** అనాథ లైన చిన్నారులకు చేయూతను అందించాలనే ఉద్దేశంతో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి స్పందన అనాధ ఆశ్రమంలో న్యూ విజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు పుస్తకాలను, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలకు చేయూతను అందించడం ఆనందంగా ఉందని, ఆశ్రమంలో చదువుకుంటున్న పిల్లలను పెద్ద మనసుతో ఆదరించి మనసున్న పిల్లలుగా గుర్తించాలని వారికి కూడా సమాజంలో సమితిత స్థానం వచ్చేలా ప్రతి ఒక్కరూ చేయితనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ప్రసాద్ ,సంపత్ ,జాన్, అశోక్ జాన్ మార్క్ ,జ్యోతి బాబు, సువార్త రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి జీవితకాలం బస్సు పాసు అందజేత

**కరీంనగర్, జూన్ 22(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ.కరీంనగర్ రీజియన్, జూన్ 16 ఆదివారం కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలో ఇటీవల పుట్టిన చిన్నారికి జీవితకాలపు ఉచిత బస్సుపాస్సును యాజమాన్యం ప్రకటించింది.దీనికి సంబంధించి స్థానిక గవర్నమెంటల్ మాతా శిశువు ఆసుపత్రిలో చిన్నారి



తల్లిదండ్రులు కుటుంబసభ్యులను కరీంనగర్ రీజినల్ మేనేటెర్, శ్రీమతి ఎన్ .సుచరిత డిపుంటి రీజినల్ మేనేజర్లు భూపతి రెడ్డి ఆపరేషన్స్ సత్యనారాయణ మెకానికల్, కరీంనగర్ బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రజనీకృష్ణ హరేందు అధికారులు ఆసుపత్రిలో శనివారం కలిసి ఆ చిన్నారికి జీవితకాల బస్సుపాసుతోపాటు, తల్లిదండ్రులక 14,000 ఆర్థికసాయం వస్త్రాలను అందజేసినారు. ఈసందర్భంగా అధికారులకు వారు అభినందనలు తెలియజేసినారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే గార్డెన్ స్కూల్ లక్ష్యం

- తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గించడమే సాహితీ ఫౌండేషన్ ఉద్దేశం
- సాహితి ఫౌండేషన్ కోఆర్డినేటర్ మహమ్మద్ అంకూస్.



**జమ్మికుంట, జూన్ 22 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల కొత్తపల్లి లో సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గార్డెన్ స్కూల్లో విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సభ్యులు చేసుకోవాలని సాహితీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ మహమ్మద్ అంకుష్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లా డుతూ జమ్మికుంట పరిసర ప్రాంత తల్లిదండ్రులు సాహితి ఫౌండేషన్ కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని ఆర్థిక భారాన్ని తగ్గించుకోని మీ విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాలని సాహితి ఫౌండేషన్ కోఆర్డినేటర్ మహమ్మద్ అంకుస్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే మేము నిర్వహిస్తున్న గార్డియన్ పాఠశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు స్లేట్స్ పంపిణీ చేయడం జరిగిందని వచ్చే సోమవారం నాడు విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కూడా చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మా పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కూడా ఏర్పాటు చేస్తామని తెలుపుచున్నాము. కాబట్టి తల్లిదండ్రులు హంగులు, హార్బాటాలకు వెళ్లి నష్టపోవద్దని మా ఫౌండేషన్ కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరుతున్నట్లు తల్లిదండ్రులకు తెలిపారు.

## కేంద్ర మంత్రికి జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి శుభాకాంక్షలు



**కరీంనగర్, జూన్ 22(నినాదం న్యూస్):** కేంద్ర హెూంశాఖ సహా మంత్రి గా బాధ్యతలు చేపట్టి మొదటి సారి కరీంనగర్ కు వచ్చిన బండి సంజయ్ ని శనివారం రోజున ఏంపి కార్యాలయంలో మంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బండి మల్లయ్య యాదవ్,ఈ సందర్భంగా మంత్రిని శాలువతో సత్కారించి, పూల బొకే అందించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా కొమురయ్య యాదవ్, ఉపాధ్యక్షులు పాశం తిరుపతి యాదవ్,కరీంనగర్ రూరల్ మండల నాయకులు కాల్వ శ్రీనివాస్ యాదవ్, కూకట్ల రమేష్ యాదవ్, సదానందం యాదవ్ తదితరులు సత్కరించారు.

అవని



## అరటిపువ్వు వడ

**కావలసిన పదార్థాలు...** అరటి పువ్వు: ఒక కప్పు, శనగపప్పు: ఒక కప్పు, పచ్చిమిర్చి: నాలుగు, ఉల్లిగడ్డ: ఒకటి(పెద్దది), వెల్లుల్లి రెబ్బలు: నాలుగు, అల్లం: అంగుళం ముక్క, జీలకర్ర, సోంపు: ఒక టీస్పూన్ చొప్పున, కరివేపాకు: రెండు రెబ్బలు, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం...** శనగపప్పును కడిగి నాలుగు గంటలపాటు నానబెట్టాలి. అరటిపువ్వును ఒలిచి అరగంటపాటు ఉప్పునీళ్లలో నానబెట్టి చిన్నగా తరిగి పెట్టుకోవాలి. మిక్సీ జార్‌లో శనగపప్పు, పచ్చిమిర్చి, వెల్లుల్లి రెబ్బలు, అల్లం, జీలకర్ర, సోంపు, ఉప్పు వేసి కాస్త బరకగా గ్రైండ్ చేయాలి. పప్పు మిశ్రమాన్ని గిన్నెలో వేసి చిన్నగా తరిగిన ఉల్లిగడ్డ, అరటిపువ్వు, కరివేపాకు వేసి బాగా కలపాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడయ్యాక పప్పు మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని అరచేతిలో వడల్లా ఒత్తుకుని దోరగా కాల్చుకుంటే అరటిపువ్వు వడలు సిద్ధం.

# సుగుణాల త్రిఫలా చూర్ణం



**మూడు రకాల పండ్లతో చేసే త్రిఫలా చూర్ణం గొప్ప ఆయుర్వేద ఔషధం. ఇది పొట్టకు సంబంధించిన సమస్యల నివారణలో దోహదపడుతుంది. మలబద్ధకం, పొట్టలో ఆమ్లం వంటివాటికి త్రిఫలను దివ్యౌషధంగా పరిగణిస్తారు. ఆయుర్వేద వైద్యుడి సలహా మేరకు ఈ చూర్ణాన్ని తీసుకుంటే పొట్టకు సంబంధించిన ఎన్నో వ్యాధులకు పరిష్కారం లభిస్తుంది.**

ఇక త్రిఫల పొట్టకు మాత్రమే కాదు కండ్లు, వెంట్రుకలు, చర్మ ఆరోగ్యానికీ మంచిదే. ఈ పొడిలో ఎక్కువ వరకు ఉసిరికాయ పొడి ఉంటుంది. కేశాలు, చర్మకణాల మరమ్మతుకు ఉసిరిలో ఉండే విటమిన్ సి ఉపకరిస్తుంది. త్రిఫల తీసుకోవడం వల్ల కురులు బలంగా అవుతాయి. చర్మం కాంతిమంతంగా మారుతుంది. ఆయుర్వేద వైద్యుల ప్రకారం ఇది కండ్లకూ మేలుచేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ లాంటి తీవ్రమైన రోగాలను కూడా నివారించగలవు. త్రిఫలను రోజూ తీసుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.



**ఎలా చేస్తారు?...** ఆయుర్వేద విలువలు కలిగిన మూడు రకాల పండ్ల నుంచి తయారుచేస్తారు కాబట్టి, దీనికి త్రిఫలా చూర్ణం అనే పేరువచ్చింది. ఉసిరికాయ, తానికాయ, కరక్కాయలే ఆ మూడు రకాలైన పండ్లు. త్రిఫలా చూర్ణంలో ఒక వంతు కరక్కాయ, రెండు వంతుల తానికాయ, మూడు వంతుల ఉసిరికాయ గింజల మిశ్రమం ఉంటుంది. కరక్కాయలో పిత్తాశయాన్ని బ్యాలెన్స్ చేసే లక్షణాలు ఉంటాయి. తానికాయలో యాంటీ మైక్రోబియల్, యాంటీ అలర్జిక్ గుణాలు పుష్కలం. ఆయుర్వేదం ప్రకారం తానికాయ దగ్గు, జలుబులను తగ్గిస్తుంది. కాగా ఉసిరికాయ విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ గుణాలకు భాండాగారం. ఉసిరి మన కండ్లు, జుట్టు, చర్మం ఆరోగ్యానికి గొప్ప వరం. త్రిఫలా చూర్ణం పొడిరూపంలో, మాత్రలుగా దొరుకుతుంది. కానీ, ఆయుర్వేద వైద్యుడి సలహా మేరకే దీన్ని తీసుకోవాలి.



### తలలో ఫంగస్, పుల్లు, ఇన్ఫెక్షన్

**త్రిఫల చూర్ణం** లో సరిపడా నీటిని చేర్చి పేస్ట్ ల తయారుచేసి జుట్టు కుదుళ్ళకి, జుట్టుకి బాగా అప్లై చేసి, ఆరిన తరువాత **హెర్బల్ షాంపూ** తో తలస్నానం చేయడం వల్ల ఈ సమస్య తగ్గిపోతుంది. అంతేకాకుండా **జుట్టు అందంగా, ఆరోగ్యంగా తయారవుతుంది**



## బీట్‌రూట్ కుర్మా

**కావలసిన పదార్థాలు...** బీట్‌రూట్ ముక్కలు: ఒక కప్పు, ఉల్లిగడ్డ: ఒకటి (పెద్దది), పచ్చిమిర్చి: రెండు, కరివేపాకు: ఒక రెబ్బ, అల్లం వెల్లుల్లి పేస్ట్: అర టీస్పూన్, పసుపు: అర టీస్పూన్, కారం: రెండు టీస్పూన్లు, గరం మసాలా: పావు టీస్పూన్, ఉప్పు: తగినంత, జీలకర్ర, ఆవాలు: అర టీస్పూన్ చొప్పున, పెరుగు: ఒక కప్పు, నూనె: రెండు టేబుల్ స్పూన్లు

**తయారీ విధానం...**బీట్‌రూట్ ముక్కల్ని ఒక కప్పు నీళ్లుపోసి సన్నని మంటపై పది నిమిషాలపాటు ఉడికించి పెట్టుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి నూనెవేసి వేడయ్యాక ఆవాలు, జీలకర్ర, కరివేపాకు సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసి బాగా వేయించాలి. అన్నీ బాగా వేగాక అల్లం వెల్లుల్లి పేస్ట్, పసుపు, కారం, ఉప్పు, గరం మసాలా వేయాలి. మరో రెండు నిమిషాలు వేయించాక అందులో ఉడకబెట్టి పెట్టుకున్న బీట్‌రూట్ ముక్కల్ని నీటితోపాటు వేయాలి. ఐదు నిమిషాలపాటు సన్నని మంటపై ఉడికించి దించేయాలి. చివరగా గడ్డలు లేకుండా చిలికిన పెరుగు వేసి బాగా కలిపితే నోరూరించే బీట్‌రూట్ కుర్మా సిద్ధం.

## ఇంట్లో పెద్దలది చాదస్తం కాదు.. డిమెన్షియా!

కాస్త పెద్ద వయసు వచ్చిన తర్వాత డిమెన్షియా (మతి మరుపు) అనేది సర్వసా ధారణంగా కనిపిస్తుంది. పిల్లలకు అప్పుడే ఫోన్ చేసినా, చేయలేదనుకుని మళ్లీ మళ్లీ చేయడం, మధ్యాహ్నం ఏం తిన్నారో సాయంత్రానికి గుర్తు లేకపోవడం, మనుషులను కూడా గుర్తుపట్టకపోవడం లాంటివి ఉంటాయి. వీటిని చాలామంది పిల్లలు చాదస్తం అని భావిస్తూ, పెద్దలను విసుక్కుంటారు. కానీ, నిజానికి అది డిమెన్షియా అని గుర్తించడం ముఖ్యం. అలా గుర్తించి, చికిత్స చేయిస్తే వారికి పూర్తిగా నయం అయ్యే అవకాశం కూడా ఉంటుంది. కొన్ని రకాల డిమెన్షియాలలో సరికొత్త సమస్యలు వస్తాయి. వారికి మూత్రంపై నియంత్రణ ఉండదు. సాధారణం కంటే చాలా వేగంగా నడుస్తుంటారు. ఎదురుగా ఉన్నవారు తప్ప ఎక్కడో ఉన్నవారి పేర్లు కూడా గుర్తుండవు. ఇలాంటి సమస్యలు ఉన్నవారి విషయంలో పిల్లలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. అది వైద్యపరమైన



సమస్య అన్న విషయం తెలుసుకుని, సరైన వైద్యులకు చూపించి నయం చేయించుకోవచ్చు. సరిగ్గా ఇలాంటి సమస్యే ఉన్న 73 ఏళ్ల వృద్ధుడికి ఎల్బీనగర్‌లోని కామినేని ఆస్పత్రి వైద్యులు చిన్నపాటి చికిత్స చేసి, మొత్తం నయం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ రమేష్ వివరించారు. "విశాఖపట్నానికి చెందిన 73 ఏళ్ల శంకర్రావు గత ఆరేడు నెలలుగా ఇబ్బంది పడుతున్నారు. ఆయనకు మూత్ర విసర్జనపై నియంత్రణ లేదు. మామూలుగా నడిచేదాని కంటే చాలా నెమ్మదిగా నడుస్తున్నారు. దాంతోపాటు, మధ్యాహ్నం ఏం తిన్నారో సాయంత్రానికి గుర్తు ఉండేది కాదు. ఇలా పలు రకాల సమ స్యలు ఉండేవి. కుటుంబ సభ్యులు మొదట్లో కాస్త ఇబ్బంది పడేవారు. పిల్లల కు ఫోన్ చేసినా, చేయలేదనుకుని మళ్లీ మళ్లీ చేసేవారు. దీంతో పిల్లలకు కూడా బాగా ఇబ్బందిగా ఉండేది. దీంతో వేర్వేరు ఆస్పత్రులలో చూపించి, చివరకు ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడ ఆయనను పరీక్షిస్తే మెదడులో నీరు చేరినట్లు తెలిసింది. సాధారణంగా చిన్నవయసులో వారికి ఇలా నీరు చేరితే ఆ భారాన్ని మోయలేక కోమాలోకి వెళ్లిపోతారు. కానీ పెద్ద వయసు వచ్చే కొద్దీ మెదడు క్రమంగా కుచించుకుపోతుంది. ఇలా నీరు చేరడం వల్ల అది మెదడుపై ఒత్తిడి కలిగించి, అందువల్ల డిమెన్షియా వస్తుంది. ఈ తరహా డిమెన్షియాను మాత్రం చిన్నపాటి శస్త్రచికిత్స పద్ధతులతో నయం చేయవచ్చు. ఈ కేసులో శంకర్రావుకు వరుసగా మూడు రోజుల పాటు వెన్నె ముక నుంచి నీరు తొలగించాం. దానివల్ల మెదడులో ఉన్న నీరు క్రమంగా తగ్గింది. ఆ తర్వాత మెదడులో ఒక స్టెంట్ వేశాం. దాన్నుంచి మెదడులో ఉండే నీరు క్రమంగా పొట్టలోకి వచ్చి, విసర్జన మార్గాల ద్వారా బయటకు వెళ్లిపోతుంది. ఇలా నీరు తీసిన మరు నిమిషం నుంచే శంకర్రావు పరిస్థితి పూర్తిగా మారింది. ఆయన మళ్లీ తన సాధారణ జీవితాన్ని గడుపుతున్నారు, అందరినీ గుర్తుపడుతున్నారు. నడక కూడా సాధారణ స్థితికి చేరుకుంది. ఎలాంటి సమస్యా లేదు. ఎప్పటికప్పుడు వైద్యులకు చూపించు కుంటూ, అవసరమైన మందులు వాడితే సరిపోతుంది" అని డాక్టర్ రమేష్ వివ రించారు. అయితే, అన్ని రకాల డిమెన్షియాలకూ ఈ చికిత్స పనికిరాదని, కేవలం మెదడులో నీరు చేరడం వల్ల కలిగే డిమెన్షియాను మాత్రమే ఇలా తగ్గించగలమని ఆయన తెలిపారు.

నినాదం మార్కెట్

## న్యూ జెన్ బీఎండబ్ల్యూ 5 సిరీస్ ఎల్‌డబ్ల్యూబీ కార్ల బుకింగ్స్ షురూ..

### వచ్చేనెలలో మార్కెట్లో ఆవిష్కరణ..!



ప్రముఖ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ తన న్యూ జనరేషన్ బీఎండబ్ల్యూ 5 సిరీస్ లాంగ్ వీల్ బేస్ (ఎల్‌డబ్ల్యూబీ) కార్ల ప్రీ బుకింగ్స్ ప్రారంభించింది. వచ్చేనెలలో ఆల్ న్యూ బీఎండబ్ల్యూ 5 సిరీస్ ఎల్‌డబ్ల్యూబీ కారును ఆవిష్కరించనున్నది. చెన్నై కేంద్రంగా దేశీయంగా తొలిసారి అసెంబ్లింగ్ చేస్తున్న కారు ఇది. ఇంతకుముందు గ్లోబల్ మార్కెట్లో లాంగ్ వీల్ బేస్ గైస్ 'రైట్ హ్యాండ్ డ్రైవ్ (ఆర్‌హెచ్‌డీ) 5 సిరీస్ కారును ఆవిష్కరించారు. దేశంలోని అన్ని బీఎండబ్ల్యూ డీలర్ల వద్ద, బీఎండబ్ల్యూ ఆన్ లైన్ స్టోర్లలోనూ బుకింగ్స్ ప్రారంభం అయ్యాయి. ఈ ఏడాది చివర్లో మార్కెట్లోకి రానున్న మెర్సిడెజ్ బెంజ్ ఈ క్లాస్ ఎల్‌డబ్ల్యూబీ కారు కంటే న్యూ బీఎండబ్ల్యూ 5 సిరీస్ ఎల్‌డబ్ల్యూబీ కారు పొడవైందిగా ఉంటుంది. ఈ కారు 5175 ఎంఎం పొడవు, 1900 ఎంఎం వెడల్పు, 1520 ఎంఎం ఎత్తు ఉంటుంది. స్టాండర్డ్ బీఎండబ్ల్యూ వీల్ బేస్ వర్షన్ మాదిరిగానే కనిపించే న్యూ జనరేషన్ బీఎండబ్ల్యూ 5 సిరీస్ ఎల్‌డబ్ల్యూబీ కారులో బోల్డ్ కిడ్నీ గ్రిల్లె, షార్ప్‌లీ స్టయిల్డ్ బంపర్ విత్ లార్జర్ ఎయిర్ ఇన్‌టేక్స్, న్యూ అడాప్టివ్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్, స్లిమ్ రాప్ అరౌంట్ ఎల్ఈడీ టెయిల్ లైట్స్‌తో ఈ కారు షార్ప్ అపియరెన్స్ కలిగి ఉంటుంది. 18-అంగుళాల అల్లాయ్ వీల్స్ తోపాటు ప్రీమియర్ లుక్‌తో వస్తోంది. న్యూ జనరేషన్ బీఎండబ్ల్యూ 5 సిరీస్ ఎల్‌డబ్ల్యూబీ కారు ఫ్రంట్ కర్వ్డ్ డిస్ ప్లే, 12.3 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్, లార్జర్ 14.9 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ డిస్ ప్లే ఉంటుంది. ఐడ్రైవ్ 8.5 ఆపరేటింగ్ సిస్టమ్ తో పని చేస్తుంది. డాష్ బోర్డుపై ఇంటిగ్రేటెడ్ ఇంటరాక్షన్ బార్ ఆప్షనల్ గా జత చేస్తారు. ఫ్రంట్ సీట్ వెంటిలేషన్, 18 స్పీకర్ 655 వాట్ బౌవర్స్ అండ్ విల్కిన్స్ సౌండ్ సిస్టమ్, వైర్ లెస్ చార్జింగ్, టూ రేర్ ఇన్ఫోటైన్మెంట్ స్క్రీన్స్ తదితరాలు ఉన్నాయి. సేఫ్టీ కోసం అడాస్ షూట్ ఫీచర్లు జత చేశారు. న్యూ బీఎండబ్ల్యూ 5 సిరీస్ ఎల్‌డబ్ల్యూబీ కారు పెట్రోల్, డీజిల్ ఇంజిన్లతో వస్తుంది. ఇంజిన్ పూర్తి వివరాలు వెల్లడించకున్నా 2.0 లీటర్ల పెట్రోల్ లేదా డీజిల్ ఇంజిన్ ఆఫర్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఇంజిన్ న్యూ 48 వోల్ట్ మైల్డ్ హైబ్రీడ్ టెక్నాలజీకి మద్దతుగా ఉంటుందని చెబుతున్నారు.

## వాల్యూ గోల్డ్ గ్రాండ్ ప్రారంభోత్సవం

### తెలంగాణలో మొట్టమొదటి మొబైల్ గోల్డ్ బైయింగ్ సర్వీస్ ప్రారంభించిన క్యాప్స్ గోల్డ్ సంస్థ



**హైదరాబాద్, జూన్ 22, (నినాదం న్యూస్):** బంగారం మార్పిడి మార్కెట్ రంగంలో పేరెన్నిక గన్న క్యాప్స్ గోల్డ్ సంస్థ, తమ సంస్థకు అనుబంధంగా తెలంగాణలో మొట్టమొదటి మొబైల్ గోల్డ్ బైయింగ్ సర్వీస్ "వాల్యూ గోల్డ్" ను సారథీ స్టూడియోలో ప్రముఖ నటి, టీవీ యాంకర్ అనసూయ భరద్వాజ్ చేతులమీదుగా శనివారం ప్రారంభించింది. రాష్ట్రం లోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల తక్షణ అవసరాలను తీర్చే ప్రయత్నంగా మొబైల్ సర్వీసెస్ తీసుకువచ్చినట్లు సంస్థ తెలిపింది. అత్యవసర పరిస్థితుల్లో లేదా ఆర్థిక అవసరాలకు సులభంగా బంగారం అమ్ముకోవడానికి ఇది ఒక వినూత్న పరిష్కారం అందించనున్నది. అపూర్వమైన రిటర్న్లు, మెరుగైన బంగారం మూల్యాంకనం మరియు తక్షణ నగదుతో సున్నితమైన ప్రక్రియను హామీ ఇవ్వడం వాల్యూ గోల్డ్ ప్రత్యేకత. కస్టమర్‌లు తమ బంగారాన్ని తెచ్చి, మెరుగైన విలువ పొందడం కోసం బంగారాన్ని కరిగించిన తర్వాత దాని స్వచ్ఛతను పరీక్షించుకున్న తర్వాత కొనుగోలు అనంతరం వారి ఖాతాలోకి తక్షణ నగదు బదిలీ జరుగుతుంది. "తెలంగాణలో మొట్టమొదటి మొబైల్ గోల్డ్ బైయింగ్ సర్వీసెస్‌ను గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభించినందుకు మేము ఆనందిస్తున్నాము. ఈ కొత్త సేవ పారదర్శకమైన మరియు సులభమైన గోల్డ్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌ను తెస్తుంది, ఇది మూల్యాంకన మరియు బంగారం మార్పిడిలో పారదర్శక ప్రక్రియకు పూర్తిగా కొత్త అనుకూలమైన వాతావరణం," అని వాల్యూ గోల్డ్ డైరెక్టర్ అభిషేక్ చందా అన్నారు.






### ఇకపై లైవ్‌స్ట్రీమ్ ప్రారంభించాలంటే

## సబ్‌స్క్రిప్షన్ ఉండాల్సిందే..!



ఇంటర్నెట్‌డెస్క్: బిలియనీర్ ఎలాన్ మస్క్‌కు చెందిన సామాజిక మాధ్యమం 'ఎక్స్'.. తన ప్రీమియం సబ్‌స్క్రైబర్లను పెంచుకొనే పనిలో పడింది. అందులోభాగంగా త్వరలో కొత్త మార్పును తీసుకురానున్నట్లు ప్రకటించింది. ఇకపై లైవ్‌స్ట్రీమ్‌ను ప్రారంభించాలంటే కచ్చితంగా ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ఉండాలని పేర్కొంది. ఈవిషయాన్ని లైవ్ ప్రొఫైల్ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్, టిక్‌టాక్.. వంటి సోషల్‌మీడియా వేదికల్లోనూ లైవ్ స్ట్రీమింగ్ సదుపాయం ఉంది. అయితే వీటిలో ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రారంభించాలంటే ఎటువంటి ప్రీమియం సభ్యత్వం అవసరం లేదు. రానున్న రోజుల్లో ప్రీమియం సబ్‌స్క్రైబర్లు మాత్రమే 'ఎక్స్'లో లైవ్ స్ట్రీమ్ చేసే సదుపాయం ఉండనుంది. అయితే ఎప్పటినుంచి ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయనే విషయం తెలియదు. 'ఎక్స్' బేసిక్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ధర నెలకు రూ.215 నుంచి ప్రారంభమవుతుంది. వాణిజ్య ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం సైతం పడిపోతున్నట్లు చాలాకాలంగా నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈనేపథ్యంలో సబ్‌స్క్రైబర్ల ద్వారా వచ్చే ఆదాయంతో నష్టాన్ని పూడ్చుకునేందుకు మస్క్ ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే తాజా మార్పులు చేయనున్నట్లు సమాచారం. మరోవైపు.. మైక్రోబ్లాగింగ్ సైట్‌లో కొత్త యూజర్లు చేసే పోస్ట్‌తో పాటు, లైక్, రిప్లయ్, బుక్‌మార్క్ చేయాలన్నా చిన్న మొత్తంలో ఫీజు చెల్లించాల్సి రావొచ్చని మస్క్ వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటికే ఫిలిప్పీన్స్, న్యూజిలాండ్‌లోని కొత్త యూజర్లకు ఈ రుసుములు వసూలుచేయడం ప్రారంభించింది. అయితే ఫాలో, బ్రౌజింగ్ ఉచితంగానే చేయొచ్చని పేర్కొంది.

## వాట్సాప్ యూజర్లకు గుడ్‌న్యూస్..!

ఇన్‌స్టంట్ మెజేసింగ్ యాప్ వాట్సాప్ ఎప్పటికప్పుడు యూజర్లకు మెరుగైన ఫీచర్స్‌ను పరిచయం చేస్తున్నది. ఇప్పటికే కొత్త కొత్త ఫీచర్స్‌ను తీసుకువచ్చింది. తాజాగా మరో ఫీచర్‌ను తీసుకువచ్చేందుకు పని చేస్తున్నది. యూజర్ల కాలింగ్ అనుభవాన్ని మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా వాట్సాప్ యాప్ సాధారణ కాలింగ్ ఆప్షన్ అందించేందుకు కృషి చేస్తోంది. ఈ మేరకు త్వరలోనే 'ఇన్ యాప్ డయలర్ ఫీచర్'ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నది. ఈ ఫీచర్ అందుబాటులోకి వస్తే యూజర్ వాట్సప్‌లోనే ఉండి, సాధారణ కాల్స్ చేసుకునే వీలుంటుంది. కాలింగ్ కోసం యాప్ నుంచి ఎగ్జిట్ అవసరం ఉండదు. నేరుగా వాట్సాప్ నుంచే కాల్స్ చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ ఫీచర్ ఆండ్రాయిడ్ 2.24.13.17 అప్‌డేటెడ్ బీటా వెర్షన్ ఉన్నది. ఈ విషయాన్ని వాట్సాప్ ట్రాకర్ వాబీటా ఇన్ఫో తెలిపింది. యూజర్లు యాప్ నుంచి బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. కాల్ చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. యూజర్లు కాంటాక్ట్ బుక్‌ను యాడ్ చేసుకోవాల్సిన అవసరం సైతం లేదని చెప్పింది. . దీనికి యాక్సెస్ ఇస్తే కాల్స్ సులభంగా చేసుకోవచ్చునని వాబీటా ఇన్ఫో వివరించింది. కాలింగ్‌తో పాటు మెసేజింగ్ షార్ట్‌కట్ డయలర్ స్క్రీన్ కూడా అందుబాటులోకి వస్తుందని వెల్లడించింది.

# నియోజకవర్గ రైతులందరికి పూర్తిస్థాయిలో సాగునీరందించాం..

- ఆగస్టులో రైతులందరికీ 2లక్షల రుణమాఫీ
- నియోజకవర్గంలో రౌడీయిజం అనే మాటకే తావులేదు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 22 (నినాదం న్యూస్):** నియోజకవర్గంలో వందకు వందశాతం సాగునీరు అందించామని, అదే విధంగా వడ్లు కొనుగోలులో రైతుల నుండి ఎలాంటి తరుగులు తీయాల్సిన అవసరం లేదని ఇటీవల జరిగిన జడ్పీ సమావేశంలో తాను అధికారులకు ఆదేశాలు జారీచేశానని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు అన్నారు.వచ్చే ఆగస్టు నుండి రైతులకు 2లక్షల రుణమాఫీ చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన సందర్భంగా ఆయన నివాసంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.రైతులకు రుణమాఫీ కింద 32వేల కోట్ల నిధులు అవుతున్నాయని,రైతులకు రుణమాఫీలు చేసే విషయంలో ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనచేస్తుందని అందుకుగాను నియమ నిబంధనలు తయారు చేస్తున్నట్లు తెలిపారు.రుణాల మాఫీ విషయంలో పంటలు పండించే రైతులకు మాత్రమే రుణమాఫీ చేయనున్నట్లు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం అభినందనీయమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తానని



నట్టేట ముంచిందని,అదేవిధంగా రైతుల రుణమాఫీలు,రైతుబంధు నిధులను ఎన్నికల సమయంలో బడా కాంట్రాక్టర్లకు మళ్లించి సుమారు 3వేలకోట్ల రూపాయలతో మళ్లీ ఆదికారం చెజిక్కించుకోవాలని పన్నిన కుట్రలను గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు పూర్తిగా విఫలం చేశారని అన్నారు.వేలకోట్ల రూపాయల ప్రజాధనంతో బిఆర్ఎస్ అధికారం చేజిక్కించుకోవడానికి చూసిన పూర్తి వివరాలు తాము సేకరించామని,ఆ వివరాలను సమయం వచ్చినప్పుడు రైతులు,ప్రజల ముందు పెడతామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాసు పుస్తకాలు వారివి వారికి ఇప్పించి వారిని రుణ విముక్తులను చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు.గతంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంతో నిర్వాసితులైన రైతులు ఎంతోమంది నష్టపోయారని,ఆనాడు నష్టపరిహారం పొందిన వారు ఇప్పుడిప్పుడే జీవన విధానం అభివృద్ధి చెందుతున్న దశలో జాతీయ రహదారి 63 అలైన్మెంట్ ను వారి పంట పొలాల నుండి తీసుకువెలుతుండడం ఇక్కడి రియల్ ఎస్టేట్ మాఫియాలకు బిజెపి వత్తాసు పలుకుతుండటమే అవుతుందని అన్నారు.గత పార్లమెంట్ ఎన్నికలలో రాముని పేరుతో ఓట్లు దండుకోవాలని చూసిన వారికి ఆశ్రీరాముడే తగినగుణపాఠం చెప్పాడని అన్నారు. గతంలో నియోజకవర్గంలోని రైతులను తరుగు పేరుతో దోచుకున్న వారిపై సిబిసిఐడి చే విచారణ జరిపి చర్యలు తీసుకునె విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ఇప్పుడు బిజెపి నాయకులు మిడిమిడి జ్ఞానంతో తనను రౌడీయిజం చేస్తున్నాడని ఆరోపిచడం వారి అవివేకానికి నిదర్శనం అని అన్నారు.నియోజకవర్గంలో పేదవారు మహిళల పట్ల ఎవరైనా దౌర్జన్యంగా,అసభ్యకరంగా ప్రవర్తించినట్లయితే వారు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.మంచిర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ రావుల ఉప్పలయ్య,పట్టణ అధ్యక్షులు తూముల నరేష్,జెడ్పిటిసి త్రిమూర్తి పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**బోథ్, నినాదం 22(నినాదం న్యూస్):** బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ శనివారం గుడిహ త్నూర్ మండలకేంద్రంలో గల ఆర్టీసీ ప్రయాణప్రాంగణంలో ప్రయాణికులు, ప్రజలతో మాట్లాడారు. ఆర్టీసీలో ప్రయాణం చేస్తు న్నా ప్రయాణికులు, విద్యార్థులతో మాట్లాడారు ప్రభు త్వం అందిస్తున్న ఉచితగా ప్రయాణం, ప్రజలు ఎదుర్కొం టున్నా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమయంలో బస్సులు వచ్చేలాగా చూడాలని, ఉచితంగా బస్సుప్రయాణంతో విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని, మరిన్ని బస్సులు వేసేలా చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. ఆయన వెంట మాజీ ఏఎంసి చైర్మెన్ తిరుమల గౌడ్, ఎంపీపీ దమ్మారెడ్డి ప్రితం తదితరులు ఉన్నారు.


## దరఖాస్తుల ఆహ్వానం..

**ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్**



**సుల్తానాబాద్, జూన్ 22 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్లో 6,7,8,9,10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకుగాను జూన్ 30లోపు నేరుగా పాఠ శాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవా లని పాఠశాల ప్రిన్సిపాల్ రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే సుల్తానాబాద్ నుండి ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కలదు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

## మంథనిలో లీగల్ మెట్రాలజీ అధికారుల తనిఖీలు



**మంథని జూన్ 22 (నినాదం న్యూస్ ):** మంథని పట్టణంలో లీగల్ మెట్రాలజీ అధికారులు శనివారం తనిఖీలను నిర్వహిం చారు. పట్టణంలోని పాత పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న హార్డ్వేర్ షాపు ప్లైవుడ్ షాపు, కిరాణా షాప్ లో మంథని కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న పండ్ల దుకాణాలలో తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ కాంటాలను పరిశీలించి స్టాంపు లేనివి , తూకాలు సరిగా లేనివి కాంటాలు సిజ్ చేసి ఆరుగురుపై కేసులు నమోదు చేశారు వీరిపై 31500 ఫైన్ వేసినట్లు లీగల్ మెట్రాలజీ జిల్లా అధికారి విశ్వేశ్వర్ తెలిపారు మంథని పట్టణంలో ని వ్యాపారస్తులందరూ తప్పనిసరిగా ఎలక్ట్రికల్ కాంటాలు వాడాలని వాటికి స్టాంపులు తప్పనిసరి వేసుకోవాలని సూచించారు లేనిపక్షంలో తనిఖీలు నిర్వహించి కాంటాలను సీజ్ చేసి వ్యాపారస్తులపై కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## రుణమాఫీ ప్రకటన హర్షనీయం



**మంథని టౌన్ జూన్ 22 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన రైతు రుణమాఫీ ప్రకటన ఎన్నికల ముందు వరంగల్ వేదికగా రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రకటించిన ప్రకటన హర్షణీయమని మంథని రైతు సంఘం నాయకుడు మూల పురుషోత్తం రెడ్డి శనివారం ఆనందం వ్యక్తం చేశారు. జోడో పాదయాత్ర సందర్భంగా రైతులు పడుతున్న కష్టాలను చూసి చలించిన రాహుల్ గాంధీ తెలంగాణ రైతంగానికి రుణమాఫీ ఇచ్చి ఆదుకుంటామని ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన రూ.2 లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని సీఎం నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.దీని ద్వారా 47 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని ఆయన కొనియాడారు.

# మహిళల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం



**కొమురం భీమ్ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీడివి శ్రీనివాసరావు ఆదేశానుసరం జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం షిటీం అవగాహన కార్యక్రమంలో ఏఎస్ఐ పసివుద్దీన్ ,షీ టీం ఇంచార్జ్ సునీత,షీటీం గురించి వివరిస్తూ విద్యార్థులందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి తెలియని లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని,ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టి. సేఫ్ యాప్ ( ట్రావెల్ సేఫ్ )ను ప్రతిఒక్క మహిళ ఉపయోగించుకోవాలని,ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్క రించుకొవాలని తెలపడం జరిగినది. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించా లని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని సోషల్ మీడియాను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడ రాదని,ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్, సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకు కానీ సంప్రదించాలని తెలియపర్చనైనది.ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలోగాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీటీమ్ని సంప్రదించాలని... షీటీంకి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ వివరాలు గొప్యంగా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీటీమ్ వాట్స్ అప్ నంబర్ 8712670564కి తెలియచేసినచో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో స్కూల్ యాజమాన్యం హెచ్.ఎం నలంద, ఇతర ఉపాధ్యాయురాలు, షీ టీం సిబ్బంది ఏ ఎస్ ఐ పసివుద్దీన్,ఎహ్సీ సునీత, పి.సీ స్వప్న, శ్రీలత పాల్గొన్నారు.

# ఘనంగా డిసీఎంఎస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం

**పాల్గొన్న రోడ్లు , భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ బ్యూరో, జూన్ 22(నినాదం న్యూస్):** నల్గొండ డీసీఎంఎస్ చైర్మన్ గా ఎన్నికైన బోళ్ల వెంకటరెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు రోడ్లు మరియు భవనాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ప్రమాణ స్వీకారానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఘన స్వాగతం పలికారు డీసీఎంఎస్ అధికారులు. డీసీఎంఎస్ చైర్మన్గా ఎంపికైన బోళ్ల వెంకట్ రెడ్డికి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చైర్మన్ చాంబర్ వరకు తీసుకెళ్లి చైర్మన్ సీట్ లో కూర్చోబెట్టి ఎంపిక పత్రాన్ని అందజేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.గత కొంతకాలంగా వైస్ చైర్మన్ గా ఉన్న దుర్గంపూడి నారాయణరెడ్డి చైర్మన్గా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. డీసీఎంఎస్ లో ఉన్న డైరెక్టర్లందరూ ప్రస్తుతం కేతపల్లి పిఎసిఎస్ చైర్మన్ గా వ్యవహరిస్తున్న బోళ్ల వెంకట్ రెడ్డిని చైర్మన్గా ఎన్నుకోవడంతో ఆయన నూతన చైర్మన్గా నల్గొండ పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు డైరెక్టర్లు నూతనంగా ఎంపికైన చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డికి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం నల్గొండ డీసీఎంఎస్ పాలక వర్గంలో చైర్మన్గా బోల్ల వెంకట్ రెడ్డి,



వైస్ చైర్మన్గా దుర్గంపూడి నారాయణరెడ్డి, డైరెక్టర్లుగా గుడిపాటి సైదులు, ధనాపత్ జయరాం, దొంగర వెంకటేశ్వర్లు, నెల్లూరు ఉషారాణి, ఎస్ అనురాధ, కొండ సరిత, కర్నాటి లింగయ్య లు ఉన్నారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డి సి ఓ కిరణ్ కుమార్ డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ నాగిళ్ల మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావుకే మంత్రి పదవి ఇవ్వాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 22 (నినాదం న్యూస్)ఫ** మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించి మంత్రి పదవి ఇవ్వాలని ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లను కాంగ్రెస్ యువజన నాయకులు చుంచుల వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.గతంలో ఆయన ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీగా పనిచేసిన అనుభవంతో పాటు ఎంతో రాజకీయ అనుభవం ఉన్న ఆయనకు మంత్రి పదవి ఇచ్చినట్లయితే జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు కూడా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని తెలిపారు.బడుగు



బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న ఆయనకు మంత్రివర్గంలో చోటు కల్పించినట్లయితే అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని అన్నారు.ఎలాంటి లాభాలు ఆశించకుండా నిస్వార్థంగా ప్రజాసేవకే అంకితమై మంచిర్యాల ఎమ్మెల్యేగా ప్రజాసేవ చేస్తు,ఎన్ని కష్ట నష్టాలు ఎదురైనప్పటికీ కాంగ్రెస్ పార్టీని వీడకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతు పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేసి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో ఘననియమైన మెజార్టీ తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని తెలిపారు. ఆయన అకుంటిత దీక్షతో పార్టీ బలోపేతానికి,అభివృద్ధికి కృషి చేస్తు,ప్రజలకు చేస్తున్న సేవలను పరిగణలోకి తీసుకొని,రాష్ట్ర ప్రజలకు కూడా సేవ చేసేందుకు అదిష్టానం ఆయనకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

# అసాంఘిక శక్తుల కట్టడి కోసమే గ్రామాల్లో పోలీస్ నైట్ హాల్ట్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 22 (నినాదం న్యూస్):** గ్రామాల్లో అసాంఘిక శక్తుల కట్టడి,శాంతి భద్రతల పరిరక్షణ కోసమే పోలీసులు నైట్ హాల్ట్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దైవపూర్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ రూపొందించిన కార్యక్రమంలో భాగంగా ఆయన ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్,మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ల పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి దేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాలెగూడా గ్రామంలో పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా మెలగాలన్నారు. ఘర్షణలకు పాల్పడకుండా స్నేహ భావంతో ఉండాలని కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలని కోరారు. యువత గంజాయి,అసాంఘిక కార్యక్రమాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి రవాణా అడ్డుకట్ట వేయడానికి గ్రామస్థులు సహకారం అందించాలని కోరారు.ముఖ్యంగా యవత అసాంఘిక కార్యకలాపాలపైపు పెడదారి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాట్ల ఆవశ్యకతను వివరించారు. గ్రామాల్లోకి ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి బండి సంజయ్‌ని కలిసిన కందుల సంధ్యారాణి



**గోదావరిఖని జూన్ 22 (నినాదం న్యూస్):** ప్రజల ఆశీర్వాదంతో,మోడీ సహకా రంతో రెండవ సారి ఎంపీగా గెలిచి కేంద్ర సహాయ మంత్రి బాధ్యతలు తీసుకొని కరీంన గర్ గడ్డ మీద అడుగు పెట్టిన బీసీ ముద్దు బిడ్డ బండి సంజ య్‌ని కలిసిన రామగుండం బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి,అనంతరం శాలువాతో సత్కరించి నాగలిని బహు కరించారు. మండల అధ్యక్షులు కోడూరి రమేష్, కొమ్ము గట్టయ్య, మిట్టపల్లి సతీష్, నవీన్ గౌడ్, గుండబోయిన భూమయ్య, నాయకులు పిడుగు కృష్ణ ఒక్కక్కరిగా శాలువాతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. కందుల సంధ్యారాణి మాట్లాడుతూ సంజయ్ అంటే ఒక నాయ కుడు అనే భావన కంటే చిన్న పెద్దా అందరికీ మాఅన్న అనే భావననే ఎక్కువగా ఉంటుంది. అలాంటి మన సంజయ్ అన్న కేంద్ర సహాయ మంత్రి స్థాయికి ఎదగడం మన ఉమ్మడి కరీం నగర్ జిల్లాకే కీర్తి కిరీటం. రామగుండం నియోజకవర్గంలో కూడా సంజయ్ అన్న నాయకత్వ ప్రభావితం యువకులలో అధికంగా ప్రభావితం చేసిందని అన్నారు. త్వరలో రామగుండనికి రావాలని ఆహ్వానించడం జరిగింది అని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడూరి రమేష్,జనగామ భూమన్న,కోమ్ము గట్టయ్య,గోపగాని నవీన్ గౌడ్,మిట్టపల్లి సతీష్,పిడుగు క్రిష్ణ,కందుల సత్తయ్య,చిలువేరు కుమార్,బరిగెల ప్రసాద్,పొతరవేణి కుమార్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

## మండల స్థాయి విద్యార్థుల క్రీడా ఎంపికలు



**మంథని టౌన్ జూన్ 22 (నినాదం న్యూస్):** మంథని మండలం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల క్రీడా ఎంపికలు ఈనెల 24న నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి దాసరి లక్ష్మి శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈక్రీడ పాఠశాల ఎంపిక పోటీలలో పాల్గొనే విద్యార్థులు 2024- 25 సంవత్సరాలలో 4వ తరగతి చదువుతూ 1-9-2015 ను 31-08-2016 మధ్యలో జన్మించి ఉండాలని ఎంపికలో పాల్గొనే విద్యార్థులకు మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డు, ఆధార్ కార్డు ,స్టడీ సర్టిఫికెట్ ఉండాలని ఆమె సూచించారు. సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం మంథని లో కోఆర్డినేటర్ కొమురోజు శ్రీనివాస్ కు రిపోర్ట్ చేయాలని ఆమె కోరారు. ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 27 ,28 తేదీలలో జిల్లా స్థాయిలో జరిగే ఎంపికలలో మంథని మండలం నుండి పాల్గొనాలని ఆమె తెలిపారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడిని అరికట్టాలి



**కాగజ్ నగర్ జూన్ 22 (నినాదం న్యూస్):** ప్రైవేట్ విద్యాసంస్థలలో ప్రతీ సంవత్సరం విచ్చల విడిగా ఫీజులు పెంచుతున్నారని, ఫీజులు నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కుమురం భీం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాగజ్నగర్ మండలంలోని ఎంఈఓ కార్యాలయంలో సిసిఓకి వినతి పత్రం ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ కుమురం భీం జిల్లా కార్యదర్శి చాపిలె సాయిక్రిష్ణ మాట్లాడుతూ పుస్తకాలు స్టేషనరీ యూనిఫామ్ అమ్మకూ డదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, ప్రైవేటు విద్యాసంస్థలు అవేవి పట్టించుకోకుండా స్కూళ్ల లోనే నోటు బుక్స్ నుండి పాఠ్యపుస్తకాల వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని అన్నారు. మండలంలో రెన్యువల్ చేసుకోని విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని అన్నారు.కొన్ని పాఠశా లలు కాన్సెప్ట్, ఎక్సలెంట్, టాలెంట్ ల వంటి తోకలు తగిలించుకొని అడ్మిషన్లు చేసుకుంటున్నారు...విద్యాహక్కు చట్టం ప్రకారం ఇది నిషేధం, కావున ఇలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు.విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థలలో పేద విద్యార్థులకు 25% ఉచితంగా విద్యను అందించాలన్నారు..కానీ ఎక్కడా ఇది అమలు జరగడం లేదన్నారు.బస్సుల ఫిట్నెస్ పూర్తికాని పాఠశాలలు కూడా ఉన్నాయి, కొన్ని పాఠశాలలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చాలావరకు ప్రైవేట్ విద్యాసంస్థలు అర్హత లేని టీచర్లతో విద్యా బోధన చేయిస్తున్నారు.ఇంటర్ డిగ్రీ చేసిన వారిని పెట్టుకుని తక్కువ జీతాలు ఇస్తూ, విద్యా ప్రమాణాలు పాటించకుండా విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు.అరకొరవసతులతో ప్రైవేట్ విద్యాసంస్థలు నడుస్తున్నాయి. కనీసం ఆట స్థలం(ప్లే గ్రౌండ్) లేని ప్రైవేట్ విద్యా సంస్థలు 90% పైగా ఉన్నాయన్నారు. చదువు పూర్తయిన విద్యార్థులకు టీసీ కావాలంటే అదనంగా వెయ్యి రూపాయలు వసూలు చేస్తున్నారు.దీనిని అధికారులు కూడా చూసి చూడనట్లు వదిలేస్తున్నారన్నారు.కావున ఈ సమస్యలపై ఎంఈఓ గారు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వసాకె సాయికుమార్, మండల నాయకులు కొట్రంగి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరికి సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**కన్నెపల్లి ఎస్ఐ గంగారాం..**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 22 (నినాదం న్యూస్):** సైబర్ నేరాల డయల్ 1930,డయల్ 100పట్ల ప్రజలు,విద్యార్థులు,యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కన్నెపల్లి ఎస్ఐ గంగారాం అన్నారు.రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు కన్నెపల్లి మండలం జజ్జర వెల్లి గ్రామంలో శనివారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు ప్రజలు తమ వ్యక్తిగత,బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు.అదేవిధంగా ఫోన్‌లలో ఓటిపి,ఓఎల్ఎక్స్,పెటిఎం,గూగుల్ పే,ఫోన్ పే,కెవైసి లను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు కూడా స్పందించకూడదన్నారు.సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు.ఏదైనా సమస్య ఉన్నా,అపరిచిత వ్యక్తులు కనిపించిన,ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన స్థానిక పోలీసు అధికారులకు,డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 22 (నినాదం న్యూస్):** నస్పూర్ మున్సిపాలిటీలోని 68మంది లబ్ధిదారులకు ఎస్సీఓఏ క్లబ్ లో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు శనివారం కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ లబ్దిదారులకు 68లక్షల7వేల888 రూపాయిల విలువ గల చెక్కులు సంబంధిత లబ్ధిదారులకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటీల పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి కృషి చేస్తుందన్నారు.రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు నెలలో 2లక్షల రూపాయల రుణమాఫీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసమే కృషి చేస్తుంది అనడానికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

